PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 43 సంచిక : 296 | విజయవాడ, శుక్రవారం 31 మే 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 31 May 2024 | Rs


సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కాకినాడలోని లక్ష్మీదాస్ భవన్‌లో బిటి రణదివే, పి రామ్మూర్తి, నండూరి ప్రసాద్ రావు, పర్సా సత్యనారాయణ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు ఎవి నాగేశ్వరరావు, బేబిరాణి తదితరులు (వార్త లోపలి పేజీలో)

కేరళను తాకిన రుతుపవనాలు


కొచ్చి తీరంలో గురువారం సాయంత్రం కనిపించిన దృశ్యం

న్యూఢిల్లీ, అమరావతి బ్యూరో : మండే ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి చల్లని కబురు అందింది. అనుకున్నదానికన్నా ఒక రోజు ముందుగానే నైరుతి రుతుపవనాలు గురువారం కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1వ తేదీకి ఒక రోజు అటు ఇటుగా కేరళకు రుతుపవనాలు వస్తాయి. నెమ్మదిగా జులై 15నాటికి దేశమంతా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకకు అవసరమైన వాతావరణ పరిస్థితులన్నీ సానుకూలంగా వున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతూ వచ్చారు. ఈ ఉదయం తొలకరి జల్లులు కేరళను పలకరించాయి. కేరళ, ఈశాన్య భారతంలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఐఎండి ఎక్స్‌లో ట్వీట్ చేసింది.

వరుసగా రెండు రోజుల పాటు కేరళలోని 14 ప్రాంతాల్లో 2.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. రుతుపవనాల బలాన్ని సూచించేలా పశ్చిమ దిశగా బలమైన గాలులు వీస్తున్నాయి. నాలుగు మాసాల పాటు వుండే నైరుతి రుతుపవనాల సీజన్‌లో కేరళ సగటు వర్షపాతం 2018.7 మి.మీగా వుంటుంది. అందులో ప్రారంభ మాసమైన జూన్‌లో కురిసే వర్షం దాదాపు 648.3 మి.మీగా వుంటుంది. 123 సంవత్సరాల కేరళ రుతుపవనాల డేటాను పరిశీలిస్తే జులైలో అధిక వర్షపాతం నమోదవుతుంది. సగటున 653.4 మి.మీ వుంటుంది.

నాలుగు రోజుల్లో రాష్ట్రంలోకి...

మూడు, నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోకి నైరుతి రుతుపవనాలు వస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది. సీజన్‌కు అనుగుణంగా రుతుపవనాలు వస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో రుతుపవనాల రాక కొంత ఉపశమనం కలిగిస్తోంది. వాతావరణ పరిస్థితుల రీత్యా ఈ ఏడాది వర్షాలు బాగాపడే అవకాశం ఉందని, సాధారణం కంటే ఎక్కువ నమోదవుతుందని ఐఎమ్‌డి అంచనా వేసింది. ఎల్‌నినో ప్రభావంతో గతంలో సరైన సమయంలో వర్షాలు కురవలేదని, ఈసారి బాగా కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

ప్రచారానికి తెర!

- బిజెపి విద్వేష రాజకీయాలు
- అసత్యాలు, దూషణలతో సాగిన మోడీ ప్రసంగాలు
- రేపే ఆఖరి విడత పోలింగ్


బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాలు జిల్లాలో సామగ్రిని తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

న్యూఢిల్లీ : రణ గొణ ధ్వనులతో దాదాపు రెండు మాసాల పాటు హోరెత్తిన సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి గురువారంతో తెరపడింది. వారణాసితో సహా 8 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 57 సీట్లకు ఏడవ, ఆఖరి విడత పోలింగ్ శనివారం జరగనున్న తరుణంలో మోడీ కన్యాకుమారిలో 48 గంటల ధ్యానం పేరుతో సరికొత్త ప్రచార జిమ్మిక్కుకు తెరలేపారు. ఏప్రిల్ 19న సాగిన ఎన్నికల ప్రక్రియ జూన్ 4న ఓట్ల లెక్కింపుతో ఒక కొలిక్కివస్తుంది. 2019తో పోలిస్తే ఈసారి పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది. మండుటెండల్లో చెమటలు గక్కుకుంటూ నేతలు ఎన్నికల ప్రచారం సాగించారు. 28 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 486సీట్లకు అంటే 90శాతం సీట్లకు ఇప్పటికే ఓటింగ్ పూర్తయింది. మొదటి ఆరు దశల్లో పోలింగ్ 66.14, 66.71, 65.68, 69.16, 62.2, 63.36శాతంగా నమోదైంది.

ప్రచార తీరు తెన్నులు

ప్రజల జీవితాలను ఛిన్నాభిన్నం చేసిన మోడీ పదేళ్ల పాలనపై ప్రతిపక్షాలు విమర్శనాస్త్రాలు సంధించగా, అధిక ధరలు, నిరుద్యోగం, సామాజిక న్యాయం వంటి కీలకమైన అంశాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బిజెపికి బాగా అలవాటైన 'హిందూత్వ'ను తురుపుముక్కగా ప్రయోగించింది. ప్రధాని నరేంద్ర మోడీ తన హోదాను మరచిపోయి ప్రతిపక్షాలపై అసత్యాలు, మిగతా 7లో



దస్త్రాలు తీసుకెళ్లొద్దు

- 3న ఛాంబర్లు స్వాధీనం చేసుకుంటాం
- సాధారణ పరిపాలనశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తమ అనుమతి లేకుండా సెక్రటేరియట్ నుంచి ఎటువంటి దస్త్రాలు తీసుకెళ్లొద్దని సాధారణ పరిపాలనశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 3న మంత్రుల పేషీలు, ఛాంబర్లు స్వాధీనం చేసుకోనున్నట్లు పేర్కొంది. అప్పటి వరకూ ఎటువంటి రికార్డులు, ఫర్నీచర్ తరలించరాదని నిర్దేశించింది. సచివాలయం నుంచి బయటకు వెళ్లే ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి పంపాలని భద్రతా అధికారులకు సూచించింది. అత్యవసర వస్తువులు ఏమైనా ఉంటే బిల్లులు చూపించి తీసుకెళ్లాలని పేర్కొంది. 3న మంత్రుల పేషీలకు తాళాలు వేయనున్నట్లు తెలిపింది.

సీల్ లేకపోయినా చెల్లుబాటు

- పోస్టల్ బ్యాలెట్లపై ఇసి ఆదేశం
- ఆర్‌ఒ ధ్రువీకరణ ఉంటుందని వివరణ



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోస్టల్ బ్యాలెట్లపై అటెస్టేషన్ చేసే అధికారి సంతకం ఉండి సీల్ లేకపోయినా అది చెల్లుతుందని భారత ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటుపై పెద్దయెత్తున దుమారం రేగిన సంగతి తెలిసిందే. దీనిపై వైసిపి, టిడిపి నాయకులు వేర్వేరుగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. గతంలో టిడిపి నాయకులు చేసిన ఫిర్యాదుపై పరిశీలించిన ఎన్నికల సంఘం సీల్ లేకపోయినా బ్యాలెట్ చెల్లుతుందని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీనిపై వైసిపి అభ్యంతరం వ్యక్తం చేసింది. తమకు తొలిసారి ఇచ్చిన నిబంధనల్లో కచ్చితంగా సీల్ వేయాలని ఉందని, ఎన్నికల సంఘం మాత్రం అలా లేకపోయినా చెల్లుబాటు అవుతుందని చెబుతోందని, నిబంధనలకు, చెబుతున్నదానికి విరుద్ధంగా ఉందని పేర్కొంది. ఈ నిర్ణయాన్ని ఒకసారి పరిశీలించాలని ఎన్నికల సంఘాన్ని కోరింది. దీనిపై పరస్పర విమర్శలు చేసుకున్నారు. ఎన్నికల సంఘం.. కేంద్ర ఆదేశాల మేరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందనీ వైసిపి ఆరోపించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఇదే అంశంపై మరోసారి కేంద్రాన్ని వివరణ కోరారు. దీన్ని పరిశీలించిన ఎన్నికల సంఘం గురువారం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. ఆదేశాలతోపాటు ఒక వివరణ కూడా పంపింది. ప్రతి ఓటరుకూ పోలింగు అధికారి (రిటర్నింగ్ అధికారి) ధ్రువీకరణ ఉంటుందని, అనంతరమే బ్యాలెట్‌పై అటెస్టేషన్ అధికారి సంతకం చేస్తారని దీనిపై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ వివరణ ఇచ్చిన తరువాత వైసిపి నాయకులు ఇసి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి, టిడిపి నాయకులు చెప్పినట్లు ఎన్నికల సంఘం నడుస్తోందని, అయినా న్యాయమే గెలుస్తుందని అన్నారు. ఈలోపు వైసిపి నాయకులు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని కోర్టు విచారణకు అంగీకరించింది. గతంలోనూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేదు. ఎన్నికైన అభ్యర్థి అర్హతల అంశాల్లోనే కోర్టులు జోక్యం చేసుకున్నాయని, కమిషన్ నిర్ణయాలను ఎప్పుడూ వ్యతిరేకించలేదని నిపుణులు చెబుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌పై దాడి


పోలీస్‌స్టేషన్‌పై దాడి (ఫైల్)

- లెఫ్టినెంట్ కల్నల్స్‌తో సహా 16 మంది సైనికులపై కేసు

కుప్వారా : కాశ్మీర్‌లోని పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన ఘటనలో ముగ్గురు లెఫ్టినెంట్ కల్నల్స్‌తో సహా 16 మంది సైనికులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. కుప్వారాలోని పోలీస్‌స్టేషన్‌పై బుధవారం రాత్రి ఈ దాడి జరిగింది. సైనికులు పోలీస్‌స్టేషన్‌పై దాడి చేయడం అక్కడ సిసిటివిలో స్పష్టంగా రికార్డయింది. స్టేషన్‌లోకి సైనికులు బలవంతంగా ప్రవేశించడం, పోలీసులను లాగడం, దాడి చేయడం వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బుధవారం ఒక కేసు విషయంలో స్థానిక టెరిటోరియల్ ఆర్మీ వ్యక్తి నివాసంపై పోలీసులు దాడి చేసినందుకు ప్రతిగా రాత్రి 9:40 గంటలకు సైనికులు ఈ దాడికి పాల్పడ్డారు. 'లెఫ్టినెంట్ కల్నల్ అంకిత్ సూద్, లెఫ్టినెంట్ కల్నల్ రాజీవ్ చౌహాన్, లెఫ్టినెంట్ కల్నల్ నిఖిల్ నేతృత్వంలోని 160 టెరిటోరియల్ ఆర్మీకి చెందిన సైనికులు భారీ సంఖ్యలో ఆయుధాలు, యూనిఫారమ్ ధరించి కుప్వారా పోలీస్ స్టేషన్‌లో దౌర్జన్యం చేశారు' అని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్, కుప్వారా ఇన్‌స్పెక్టర్ మహ్మద్ ఇషాక్‌సహా పోలీసులను కొట్టడంతోపాటు వారి సెల్‌ఫోన్లను లాక్కున్నారని, ఆర్మీ సిబ్బంది వెళ్లిపోతున్నప్పుడు హెడ్ కానిస్టేబుల్ గులాం రసూల్‌ను ఎత్తుకెళ్లారని తెలిపారు. అక్రమంగా ప్రవేశించడం, దాడి, కిడ్నాప్ వంటి అభియోగాలను ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ దాడిలో గాయపడిన నలుగురు పోలీసులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుప్వారా డిఎస్‌పి ఈ కేసు విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై సైన్యం ఇంకా స్పందించలేదు. టెరిటోరియల్ ఆర్మీ అనేది భారత సైన్యానికి సహాయక సేవలను అందించే పార్ట్-టైమ్ వాలంటీర్లతో కూడిన మిలిటరీ రిజర్వ్ ఫోర్స్.

అసైన్డ్ భూముల కబ్జాకు ఎంపి నిధులతో రహదారి


పూసపాటిరేగ మండలం చోడమ్మ అగ్రహారంలో అసైన్డు భూముల్లో వేసిన రహదారి

- ఎపిఐఐసి భూములనూ వదలని పెద్దలు
- ప్రజాశక్తి పరిశీలనలో వెలుగులోకివస్తున్న భూ అక్రమాలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి, భోగాపురం, పూసపాటిరేగ

అసైన్డ్ భూములను కబ్జా చేయడానికి ఏకంగా ఎంపి నిధులతో రహదారి వేయించిన ఉదంతం ఇది. ఉత్తరాంధ్రలో చోటుచేసుకున్న అసైన్డ్ భూముల అక్రమాలపై ప్రజాశక్తి బృందం జరిపిన పరిశీలనలో పూసపాటి రేగు మండలంలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. చోడమ్మ అగ్రహారం నుంచి పొట్ట సోములు కల్లాల వరకు మొత్తం 400 ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జా చేయడమే లక్ష్యంగా ఈ రహదారి నిర్మాణం సాగినట్లు సమాచారం. నిజానికి ఈ ప్రాంతంలో అన్ని గ్రామాలకు జాతీయ రహదారి నుంచి లింకురోడ్లు ఉన్నాయి. కొత్తగా రోడ్డు కావాలని స్థానిక ప్రజలు కూడా కోరడం లేదు. కానీ, భూముల కబ్జాకు దిగిన పెద్దలకు, వారి బినామీలకు మాత్రం ఆ పొలాల దగ్గరకు పోవాలంటే రోడ్డు అవసరమైంది. పైగా రోడ్డు నిర్మానం సాగితే భూముల విలువ మరింత పెరిగే అవకాశం ఉంది. సామాన్య ప్రజలు పదేపదే విజ్ఞప్తులు చేసినా ఈ తరహా పనులకు నిధులకు మంజూరు కావడం ఎంత కష్టమో తెలిసిందే. కానీ ఇక్కడ అడిగింది ప్రభుత్వంలో చక్రం తిప్పే పెద్దలు... 'రాజు తలుచుకుంటే...' అన్నట్టుగా ఏకంగా ఎంపి నిధులు మంజూరయ్యాయి. రహదారి నిర్మాణం పూర్తయింది. దానికి రెండు వైపులా ఉన్న భూముల స్వాహా పర్వమూ పూర్తయింది. ఈ ప్రాంతానికి సమీపంలోనే ఎపిఐఐసి కేటాయించిన భూములు సైతం కబ్జాకు గురయ్యాయి. పూసపాటిరేగ మండలంలో జాతీయ రహదారికి ఆనుకుని 200ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిలో 80 ఎకరాలను కందివలస, కనిమెట్ట, చోడమ్మ అగ్రహారానికి చెందిన దళితులు, ఇతర సామాజిక వర్గాలకు చెందిన పేదలకు అసైన్డ్ భూమిగా పంచారు. 2017-18లో అప్పటి టిడిపి ప్రభుత్వం ఎపిఐఐసి కోసం ఈ మొత్తం భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అధికారులు దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు. ఈలోగా ఆ భూములపై కన్నేసిన అక్రమార్కులు అసైన్డ్, నాన్ అసైన్డ్ భూములకు కూడా స్థానికులను బెదిరించి గ్రామ పురోణీలు రాయించుకున్నారు. రికార్డుల సంగతి తాము చూసుకుంటామంటూ సాగుదారులకు చెప్పారు.

పోలీసులతో బెదిరింపులు

భూములను విక్రయించడానికి, ఒప్పందం చేసుకోవడానికి ఒప్పుకోని వారిని పోలీసులతో బెదిరించించినట్లు స్థానికులు మిగతా 2లో

ఎపి ఈసెట్ ఫలితాలు విడుదల


- 90.41 మంది అర్హత

ప్రజాశక్తి- అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు, ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపి ఈసెట్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. అనంతపురం జెఎన్‌టియు పరిపాలనా భవనంలోని ఆర్యభట్ట ఆడిటోరియంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎపి సెట్స్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి, ఎపి ఈసెట్ చైర్మన్, జెఎన్‌టియు ఉపకులపతి జివిఆర్.శ్రీనివాసరావు, కన్వీనర్ పిఆర్.భానుమూర్తిలు ఈ ఫలితాలను విడుదల చేశారు. ఈ నెల 8న ఆంధ్ర, తెలంగాణ పరిధిలో ఎపి ఈసెట్ పరీక్షలు జరిగాయి. 14 విభాగాల్లో 36,369 మంది పరీక్షలు రాశారు. వీరిలో 32,881 (90.41 శాతం) మంది అర్హత సాధించారు. బాలికలు 9,676 మంది పరీక్షలు రాయగా 9,032 (93.34 శాతం) మంది, బాలురు 26,693 మంది పరీక్షలు రాయగా 23,849 (89.35 మంది) ఉత్తీర్ణత సాధించారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది 1.21 శాతం మంది అదనంగా ఉత్తీర్ణత సాధించారు.

ఎప్పటికి పూర్తయ్యేనో?

- నత్తనడకన హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ పనులు
- నిధుల విడుదలలో కేంద్రం తీవ్ర జాప్యం


నిర్మాణ దశలో ఉన్న హోటల్ మేనేజ్‌మెంట్ భవనం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో చేపట్టిన హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ పనులు కొన్నేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో నిరుద్యోగులకు అవకాశాలు దక్కాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యాన తొలి ఇన్‌స్టిట్యూట్‌ను ఉప్పాడలో నిర్మిస్తున్నారు. ఇంతటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నిధుల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తోంది. యు.కొత్తపల్లి మండలం మూలపేటలో స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌ను అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి చొరవతో 2014లో మంజూరైంది. రూ.12 కోట్ల సెంట్రల్ అసిస్టెంట్స్ ఫండింగ్ (సిఎఎఫ్) నిధులు కేటాయించారు. దీని నిర్మాణం పూర్తయితే మూడేళ్ల హోటల్ మేనేజ్‌మెంట్ (బిఎస్‌సి) కోర్సులో 80 మంది, ఏడాదిన్నర వివిధ డిప్లొమా కోర్సులను మరో 200 మంది చొప్పున అభ్యసించే అవకాశం ఉంది. కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణాన్ని ఉప్పాడ హైస్కూల్ ప్రాంగణానికి మార్చారు. 5.2 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించాలని నిర్ణయించారు. 2015లో టిడిపి ప్రభుత్వంలో అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు ఈ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.1.50 కోట్లతో తొలిత పనులు చేపట్టారు. పిల్లర్లు వద్దే పనులు నిలిచిపోయాయి. హైస్కూల్ స్థలంలో నిర్మాణం సరికాదని స్థానికులు కోర్టును ఆశ్రయించడంతో ఈ పనులకు బ్రేక్ పడింది. అనంతరం 2018లో ఇనిస్టిట్యూట్‌కు మూడు ఎకరాలు కేటాయించేలా న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ తర్వాత నాలుగేళ్లు దాటినా నిర్మాణ పనులు ముందుకు కదలలేదు. చివరకు 2022 అక్టోబరు నుంచి మళ్లీ పనులు ప్రారంభమైనా నత్తనడకన సాగుతున్నాయి. గతేడాది డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉంది. నిధుల విడుదలలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి ఉంది. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి ఇన్‌స్టిట్యూట్‌ని అందుబాటులోకి తీసుకురావాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

ఏడాదిలో పూర్తి చేస్తాం



ఇన్‌స్టిట్యూట్ మొదటి దశ పనులకు ప్రస్తుతం రూ.4 కోట్లు నిధులు మాత్రమే విడుదలయ్యాయి. ఇంకా రూ.8 కోట్లు రావాల్సి ఉంది. మరో ఏడాదిలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

-పసుపులేటి పోశయ్య , జిల్లా పర్యాటక, సాంస్కృతిక శాఖ అధికారి కాకినాడ జిల్లా

అతిసారపై అఖిలపక్షం ఏర్పాటు చేయాలి

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ


కలుషిత నీరు తాగి పలువురు మృతి చెందిన, అస్వస్థతకు గురైన సంఘటనలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. అతిసార ఘటనలపై ఉన్నతస్థాయి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసి విచారించాలని కోరారు. మొగల్‌రాజుపురంలో వారం రోజులుగా 100 మందికిపైగా అస్వస్థతకు గురైనా, నలుగురు మరణించినా సమస్యను గుర్తించలేని స్థితిలో అధికార యంత్రాంగం ఉందని విమర్శించారు. అతిసారతో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం, చికిత్స పొందిన, పొందుతున్న వారికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఏలూరులో దారుణం

- యువతి పీక కోసి చంపిన ఉన్మాది
- ఆపై తాను ఆత్మహత్యాయత్నం 2

జమ్ముకాశ్మీర్‌లో లోయలో పడిన బస్సు

- 21 మంది మృతి
- 47 మందికి పైగా గాయాలు



జమ్ము: యాత్రికులతో వెళుతున్న బస్సు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 47 మంది తీవ్రంగా గాయపడ్డారు. జమ్ము జిల్లా అఖ్నూర్ ప్రాంతం చౌకీ చౌరా సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ దుర్ఘటన జరిగింది. జమ్ము-పూంచ్ జాతీయ రహదారిపై చుంగి మోర్ సమీపంలో లోయలో బోల్తాపడి, దాదాపు 200 మీటర్ల మేర కిందికి జారిపోవడంతో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. ఉత్తరప్రదేశ్‌లో హత్రాస్ నుంచి బయలుదేరిన ఈ బస్సు జమ్ములోని రియాసి జిల్లా శివఖోరి యాత్రకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద వార్తను తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు ప్రారంభించారు. అంతకుముందే స్థానికులు అక్కడకు చేరుకుని ప్రయాణికుల్ని రక్షించడానికి ప్రయత్నించారు. ప్రమాద స్థలంలోనే 21 మంది మరణించారు. మృతుల్లో ఎనిమిదిమంది మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతదేహాలను అఖ్నూర్ సబ్ డిస్ట్రిక్ట్ హాస్పటల్ (ఎస్‌డిహెచ్)కు తరలించారు. గాయపడిన వారిలో ఏడుగురిని ఎస్‌డిహెచ్‌లో చేర్చారు. మిగిలిన 40 మందిని జమ్ములోని ప్రభుత్వ వైద్య కళాశాల (జిఎంసి)కి తరలించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని రాష్ట్రపతి ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాల సహాయాన్ని అందించాలని జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అధికారులను ఆదేశించారు. ఈ ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ 2 లక్షలు, గాయపడిన వారికి రూ 50 వేలు చొప్పున పరిహారం ప్రకటించారు.

సమరశీల పోరాటాల కేంద్రం సిఐటియు



నింగిలోకి అగ్నిబాణ్

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

శ్రీహరికోటలో ప్రయివేట్ రాకెట్ ప్రయోగ వేదికపై నుంచి గురువారం ఉదయం 7.15 గంటలకు అగ్నిబాణ్ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా ప్రయోగించారు. సాంకేతిక లోపాలు తలెత్తడంతో నాలుగుసార్లు ప్రయోగాన్ని నిలిపివేశారు. ఐదవ ప్రయత్నంలో విజయవంతంగా నింగిలోకి ప్రవేశపెట్టారు. అగ్నికుల్ కాస్మోస్ ప్రయివేట్ స్టార్టప్ కంపెనీ రూపొందించిన మొదటి సెమీ క్రయోజనిక్ ఆధారిత రాకెట్ ప్రయోగం విజయవంతమైందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ ప్రయోగం విజయవంతంతో ప్రయివేటు రాకెట్లు ఇక నింగిలోకి దూసుకెళ్లనున్నాయి.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

డీసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన డీసెట్-2024 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. డీసెట్ కన్వీనర్, పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు మేరీ చంద్రిక ఈ ఫలితాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,949 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాగా, 3,191 మంది ఉత్తీర్ణత సాధించారు. మేథమెటిక్స్ విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన బులుసు గ్రీష్మిత, ఫిజికల్ సైన్స్‌లో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కేసన మీనాక్షి, బయలాజికల్ సైన్స్ విభాగంలో కడప జిల్లాకు చెందిన షేక్ రుక్సాన, సాంఘిక శాస్త్ర విభాగంలో చిత్తూరు జిల్లాకు చెందిన గుత్తా సునీల్‌కుమార్ మొదటి ర్యాంకు సాధించారు. జూన్ 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని చంద్రిక తెలిపారు. జూన్ 20 నుంచి కోర్సు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

సిఎం జగన్‌పై దుష్ప్రచారం

- మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నారని, అందువల్లే టిడిపి అబద్ధాలతో దుష్ప్రచారాలకు దిగుతోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. గడిచిన ఐదేళ్ల కాలంలో రికార్డు స్థాయిలో సంక్షేమ పాలనను సిఎం జగన్ అందించారని అన్నారు. టిడిపికి రాజకీయ మనుగడ కష్టంగా ఉండటంతోనే అసైన్డ్ భూముల కుంభకోణం అంటూ అబద్ధాలు చెబుతోందన్నారు. దళితులకు హక్కులు కల్పించడాన్ని జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. అమరావతిలో చంద్రబాబు దళిత భూములను దౌర్జన్యంగా లాక్కున్న విషయాన్ని ప్రజలు మరచిపోలేదన్నారు.

- ఆవిర్భావ దినోత్సవంలో సిహెచ్ నర్సింగ్‌రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో/ కాకినాడ

దేశంలో వర్గపోరాట సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు సమరశీల పోరాటాలకు కేంద్ర బిందువు సిఐటియు అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్‌రావు తెలిపారు. విజయవాడలోని సిఐటియు రాష్ట్ర కార్యాలయం ఎదుట గురువారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. సిఐటియు సీనియర్ నాయకులు ఆర్‌వి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిహెచ్ నరసింగ్‌రావు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావుతో కలిసి మాట్లాడారు. ఐక్యత-పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడిందని తెలిపారు. సిఐటియు కార్మిక హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. కార్మిక ఐక్యతతో దేశవ్యాప్తంగా రైల్వే సమ్మెతో ప్రభుత్వాన్ని దిగివచ్చేలా చేసిందన్నారు. దేశంలో సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా 1991 నుంచి సమరశీల పోరాటాలను నడిపించడంలో సిఐటియు ముందున్నదని తెలిపారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు కార్మికులు సమాయత్తం కావాలని కోరారు. దేశవ్యాప్తంగా స్కీమ్ వర్కర్లను ఐక్యపరచి వారి హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణతోపాటు మతోన్మాద విధానాన్ని అవలంభిస్తున్న బిజెపిని చిత్తుచేయాలన్నారు.

మతోన్మాదం, దోపిడీపై పోరాటమే కార్మికవర్గ లక్ష్యం : ఎవి నాగేశ్వరరావు

మతోన్మాదం, దోపిడీపై పోరాటమే కార్మిక వర్గ లక్ష్యమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరావు తెలిపారు. కాకినాడలోని లక్ష్మీదాస్ భవన్‌లో గురువారం సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవ సభ నిర్వహించారు. బిటి రణదివే, పి రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ వచ్చిందన్నారు. 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకొచ్చిందని విమర్శించారు. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను బలవంతంగా రుద్దాలని ప్రయత్నించిందన్నారు. కార్మికులు, కర్షకుల ఐక్య పోరాటంతో ఈ విషయంలో వెనక్కి తగ్గిందన్నారు. రాష్ట్రంలో 15 ఏళ్లుగా షెడ్యూల్ పరిశ్రమల్లో కనీస వేతనాలు సవరణ నిలిపి వేయడం దారుణమన్నారు. నిత్యావసరాల ధరలు పెరుగుదలతో కార్మికుల నిజవేతనాలు పడిపోయాయని తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, స్కీం వర్కర్లను, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ఉపాధ్యక్షులు జి బేబిరాణి మాట్లాడుతూ సిఐటియు ఆవిర్భావం, ఆవశ్యతకను వివరించారు. 54 ఏళ్లుగా కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు సిఐటియు పలు పోరాటాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యురాలు నర్ల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్యాలయం వద్ద శ్రమజీవుల పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యమ నినాదాలు చేస్తున్న నర్సింగరావు, ఉమామహేశ్వరరావు తదితర నాయకులు



సభలో మాట్లాడుతున్న గఫూర్, పక్కన రాముడు, నరసింహులు, నిర్మల తదితరులు

ఐక్య పోరాటాలతోనే కష్టజీవుల రాజ్యం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఐక్యపోరాటాల ద్వారానే కష్టజీవుల రాజ్యం సాధ్యమని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్ అన్నారు. సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం సిఐటియు కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాటంలో కార్మికులను భాగస్వాములను చేయాలనే తలంపుతో ఆనాడు కార్మిక సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. కష్టజీవుల రాజ్యాన్ని స్థాపించాలనేదే అంతిమ ఆశయమని చెప్పారు. స్వాతంత్ర్య అనంతరం పాలకులు కార్మికుల పక్షాన కాకుండా పెట్టుబడుదారులకు అనుకూలమైన విధానాలు అవలంభిస్తున్నారని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తూ కార్మిక వర్గాన్ని సంఘటితం పరచాలని, అంతిమంగా కార్మిక రాజ్య స్థాపనే లక్ష్యంగా ఉండాలన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను, చట్టాలను మార్పుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు షెడ్యూల్స్‌గా బిజెపి మార్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని, ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. ప్రజల్లో విభజన కోసం మతతత్వం, కులతత్వం, ప్రాంతీయ తత్వాన్ని కేంద్ర ప్రభుత్వం రెచ్చగొడుతోందని విమర్శించారు. కష్టజీవుల రాజ్యస్థాపనలో భాగస్వాములమవుతామని సిఐటియు ఆవిర్భావం సందర్భంగా ప్రతిన పూనాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.



ఫలితాలను విడుదల చేస్తున్న హేమచంద్రారెడ్డి తదితరులు

ఎపి ఐసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఎస్‌కె యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపి ఐసెట్-2024 ఫలితాలు విడుదలయ్యాయి.

ఈ ఫలితాలను గురువారం సాయంత్రం ఎపి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎస్‌కెయు ఉపకులపతి హుసేన్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఐసెట్-2024 పరీక్షకు 44,447 మంది విద్యార్థులు హాజరయ్యారని, 42,984 మంది అర్హత సాధించినట్లు తెలిపారు. ఐసెట్ పరీక్షను విజయవంతగా నిర్వహించిన ఎస్‌కెయు ఉన్నతాధికారులు, కన్వీనర్‌ను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఎపి సెట్స్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఏ.సుధీర్‌రెడ్డి, ఎస్‌కెయు రిజిస్ట్రార్ ఆచార్య లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎపి ఈసెట్ ర్యాంకర్లు వీరే...

ప్రజాశక్తి- అనంతపురం

ఎపి ఈసెట్ ఫలితాల్లో అగ్రికల్చర్ విభాగంలో అనకాపల్లికి చెందిన ఎం.హర్షిత మొదటి ర్యాంకు సాధించారు. బయోటెక్నాలజీ ఇంజనీరింగ్‌లో శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం కోదాడ గ్రామానికి చెందిన మైలపల్లి శిల్ప మొదటి ర్యాంకు తెచ్చుకున్నారు. సిరామిక్ టెక్నాలజీ ఇంజనీరింగ్‌లో తిరుపతి జిల్లా గూడూరు మండలం నర్సయ్యకుంట గ్రామానికి చెందిన అర్వికల్ల యశ్వేంద్ర, కెమికల్ ఇంజనీరింగ్‌లో విశాఖపట్నం జిల్లా కొత్తపేట గోవిందపాలెనికి చెందిన పూడి అశోక్, సివిల్ ఇంజనీరింగ్‌లో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన గౌడోళ్ల సుధాకర్‌రెడ్డి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో కృష్ణా జిల్లా గుండ్లవేలూరుకు చెందిన ఎం.తూహి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో తిరుపతి జిల్లా తడ మండలం ఖర్జత గ్రామానికి చెందిన బిడ్డారెడ్డి హేమానంద్‌రెడ్డి మొదటి ర్యాంకు సాధించారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో తెలంగాణ రాష్ట్రం పగిడేపల్లి మండలం అత్తిపల్లి గ్రామానికి చెందిన ఆవుల గణేష్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్‌లో కృష్ణ జిల్లా గుడ్లవేలూరు మండలం దొక్కిపరూరు గ్రామానికి చెందిన ఆవుల తారక వెంకటసాయి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో విశాఖలోని మురళీనగర్‌కు చెందిన కిల్లి శ్రీరామ్, మెటలాజికల్ ఇంజనీరింగ్‌లో అనకాపల్లికి చెందిన ముద్ర రమేష్, మైనింగ్ ఇంజనీరింగ్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన బి.శ్రీహాస్, బిఎస్‌సి గణిత విభాగంలో గుంటూరుకు చెందిన కె.శ్రీగాయత్రి, ఫార్మసీ విభాగంలో చిత్తూరు జిల్లా పాకాల మండలం వల్లివేడు గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి త్రివేణి మొదటి ర్యాంకు తెచ్చుకున్నారు. ఉత్తీర్ణత శాతం పరంగా చూస్తే తెలంగాణలో హైదరాబాద్ 95.75 సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో 93.56 శాతంతో మొదటి స్థానంలో కృష్ణా జిల్లా నిలవగా, 84.59 శాతంతో చివరి స్థానంలో విజయనగరం జిల్లా ఉంది. అనంతపురం జెఎన్‌టియు ఆధ్వర్యంలో 8వసారి ఎపి ఈసెట్ పరీక్షలను విజయవంతం నిర్వహించడం పట్ల ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ఈసెట్ కమిటీని అభినందించారు.



అగ్రికల్చర్, బయోటెక్నాలజీ, సిరామిక్ టెక్నాలజీ ఇంజనీరింగ్‌లో మొదటి ర్యాంకులు సాధించిన ఎం. హర్షిత, మైలపల్లి శిల్ప, అర్వికల్ల యశ్వేంద్ర

'ఉక్కు' ప్రయివేటీకరణ కుట్రలను తిప్పికొడతాం

- పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ ఆదినారాయణ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించి, వేలాది మందికి ఉపాధి కల్పించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించేందుకు జరుగుతున్న కుట్రలను ఐక్య పోరాటాలతో తిప్పికొడతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1204వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, క్యుఎటిడి, టెలికం, ఆర్ అండ్ డి, డిఎన్‌డబ్ల్యు విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. యూనియన్లకు అతీతంగా కార్మికులంతా ఉక్కు పరిరక్షణ పోరాటంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో ఉంచేలా నూతన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆ దిశగా కార్మికులు ఒత్తిడి పెంచాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, సామర్థ్యానికి తగ్గ ఉత్పత్తితో నడిపేలా పాలకులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్లాంట్‌ను అతి తక్కువ ధరకే కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు.

పోరాట యోధుడు వెంకటపతి

- పల్నాడు, గుంటూరు జిల్లాల్లో వర్ధంతి సభలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి (పల్నాడు జిల్లా)



సత్తెనపల్లిలోని వెంకటపతి స్మారక స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

అలుపెరుగని పోరాట యోధుడు పుతుంబాక వెంకటపతి అని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పుతుంబాక వెంకటపతి 31 వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. వెంకటపతి చిత్రపటానికి రైతు సంఘం సీనియర్ నాయకులు జి.వేమయ్య పూలమాలవేశారు. తొలుత ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న వెంకటపతి స్మారక స్థూపం వద్ద సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో చలమయ్య మాట్లాడుతూ.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సిపిఎం నిర్మాణానికి వెంకటపతి ఎనలేని కృషి చేశారని, చురుకైన కార్యకర్తలను తయారు చేయడానికి ప్రాధాన్యమిచ్చేవారని చెప్పారు. సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్యేగా పని చేశారని, నిజమైన ప్రజాప్రతినిధి ఎలా ఉంటాడో చూపించారని, ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడ్డారని వివరించారు. అనంతరం ప్రస్తుత రాజకీయాలపై మాట్లాడారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ పలుచోట్ల వెంకటపతికి సిపిఎం శ్రేణులు నివాళులర్పించాయి. గుంటూరులోని సిపిఎం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.నేతాజి పూలమాలలు వేశారు. జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. వెంకటపతి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకిచ్చే నివాళి అని అన్నారు

'పిన్నెల్లి' నుంచి ప్రాణహాని

- చంద్రబాబుతో మాణిక్యాలరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, అతని సోదరుల నుంచి తనకు ప్రాణహాని ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వద్ద నోముల మాణిక్యాలరావు ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబును నివాసంలో పిన్నెల్లి బాధితులు నోముల మాణిక్యాలరావు గురువారం కలిశారు. పిన్నెల్లి సోదరుల అరాచకాలపై మీడియాతో మాట్లాడటం, పోలీసులకు ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి మరింత కక్షగట్టారని చంద్రబాబుకు వివరించారు. ఎమ్మెల్యే, అతని సోదరుడు తనతో పాటు తన కుటుంబాన్ని అంతమొందించేందుకు ప్రైవేటు సైన్యాన్ని ఉసిగొల్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణభయంతో ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నానని, డిజిపికి కూడా మొరపెట్టుకున్నానని వివరించారు.

రామకృష్ణారెడ్డి మృతి పట్ల సంతాపం

ప్రొద్దుటూరు టిడిపి నేత కె రామకృష్ణారెడ్డి మృతి పట్ల చంద్రబాబు సంతాపం తెలిపారు. రామకృష్ణారెడ్డి మృతి బాధాకరమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ హయాం నుంచి ప్రతి మహానాడులో టిడిపి జెండాలో భాగమైన నాగలిని ఆయన బహుకరిస్తూ నాగలి రామకృష్ణారెడ్డిగా ప్రసిద్ధి చెందారని చంద్రబాబు పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి క్రియాశీలకంగా సేవలు అందించారని గుర్తు చేశారు.


సజ్జలను అరెస్టు చేయాలి

- మాజీ మంత్రి దేవినేని డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఎన్నికల సంఘం తక్షణమే క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేయాలని టిడిపి నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. నిబంధనలు పాటించే వాళ్ల కౌంటింగ్ ఏజెంట్లుగా తమకు అవసరం లేదని సజ్జల అన్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సిఎం జగన్, సిఎస్ జవహర్‌రెడ్డి డైరెక్షన్‌లో సజ్జల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రూల్స్ ఫాలో అయ్యేవాళ్లు తమకు అవసరం లేదని, టిడిపి-జనసేన ఏజెంట్లకు అడుగడుగునా అడ్డం పడాలని సజ్జల హితబోధ చేయడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వేదికగా వైసిపి నేతలు పలువురు రిటర్నింగ్ అధికారులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. యర్రగొండపాలెం రిటర్నింగ్ అధికారి శ్రీలేఖను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేయి చూపిస్తూ బెదిరించారని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసిపి అర్థం లేని ఆరోపణలు చేస్తోందని టిడిపి ఎమ్మెల్సీ పి అశోక్ బాబు ఒక ప్రకటనలో విమర్శించారు.

ఇసి, డిజిపికి ఫిర్యాదు



సజ్జలపై చర్యలు తీసుకోవాలని దేవినేనితోపాటు పలువురు టిడిపి నేతలు ఎన్నికల సంఘానికి, డిజిపికి ఫిర్యాదు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర పగడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. భవిష్యత్‌లో హింసాత్మక ధోరణిలో సందేశాలు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఎఎస్ రామకృష్ణ, మన్నవ సుబ్బారావు, సురేష్, గూడపాటి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ఎంపిక చేసిన ఆర్‌బికెల్లోనే పంపిణీ !

- సబ్సిడీ వేరుశనగ విత్తనాలపై వింత వైఖరి
- రీసైక్లింగ్‌కు ఆస్కారం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రాయలసీమ జిల్లాల్లో రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ లాంఛనంగానే సాగుతోంది. విత్తనాల సేకరణ అరకొరగానే జరిగింది. లక్ష్యానికనుగుణంగా కాకుండా ఒక్కొక్క మండలంలో కొన్ని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)ను ఎంపిక చేసి వాటి మట్టుకే విత్తనాలను చేరుస్తున్నారు. అన్ని కేంద్రాల్లో కాకుండా వాటిలోనే పంపిణీ చేస్తున్నారు. ఆర్‌బికెలలో ముందస్తుగా నాన్-సబ్సిడీ అమౌంట్‌ను రైతుల నుంచి తీసుకొని రిజిస్ట్రేషన్లు చేసినప్పటికీ, ఎంపిక చేసిన కేంద్రాలకే విత్తనాలను పంపుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దాంతో ఖరీఫ్‌లో పంపిణీ చేయాలనుకున్న విత్తనాల్లో ఇప్పటికి 20 శాతం లోపే సేకరణ జరిగినట్లు సమాచారం. ఇదిలా ఉండగా సబ్సిడీ విత్తనాల రీసైక్లింగ్ జోరుగా జరుగుతున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. ఆర్‌బికెలకు చేర్చిన విత్తనాలను రైతుల పేరిట పంపిణీ చేసినట్లు చూపించి, తిరిగి వాటిని వ్యాపారుల వద్దకు చేరుస్తున్నట్లు చెబుతున్నారు. ఆ రకంగా తమ వద్దకు తిరిగొచ్చిన వాటినే తిరిగి ట్యాగ్‌లు మార్చేసి కొత్తగా పంపిణీ కోసం ఆర్‌బికెలకు పంపుతున్నట్లు విమర్శలొస్తున్నాయి.

టార్గెట్ 3 లక్షల క్వింటాళ్లు

ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు మూడు లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ టార్గెట్ పెట్టుకుంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఇసి పర్మిషన్‌తో విత్తనాలను కాంట్రాక్టర్ల నుంచి సేకరిస్తున్నారు. అనంతపురం జిల్లాలో ఈ నెల 24న పంపిణీ మొదలు పెట్టారు. శ్రీసత్యసాయి జిల్లాలో 29న పంపిణీ మొదలైంది. కడప, అన్నమయ్య, చిత్తూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పంపిణీ ప్రారంభించాల్సి ఉందని చెబుతున్నారు. పంపిణీ మొదలైందంటున్న జిల్లాల్లోని అన్ని ఆర్‌బికెలకూ విత్తనాలు రాలేదు.

ఒక్కొక్క మండలానికి నాలుగైదు ఆర్‌బికెలను ముందుగానే సెలెక్ట్ చేసి వాటికి మాత్రమే... అదీ అరకొరగానే పంపుతున్నారు. తతిమ్మా కేంద్రాల్లో ముందస్తుగా రైతులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నప్పటికీ విత్తనాలు సరఫరా చేయట్లేదని తెలిసింది. ఎంపిక చేయని కేంద్రాల్లో ఒక్కో దగ్గర రిజిస్ట్రేషన్లు సైతం చేయట్లేదు. మరో నాలుగైదు రోజుల్లో రాయలసీమలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని, తొలకరి వానలు పడతాయని వాతావరణ శాఖ నుంచి సంకేతాలొస్తున్న వేళ విత్తనాల పంపిణీ అరకొరగా సాగటంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

అక్రమాలకు మార్గం

ఎంపిక చేసిన ఆర్‌బికెలకే తొలుత విత్తనాలొస్తుండటం వలన అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతుల పేరిట పక్కాగా రికార్డులు తయారు చేసుకున్నాక, పంపిణీ జరిగిందంటున్న సబ్సిడీ విత్తనాలు అక్రమ మార్గాల్లో తిరిగి వ్యాపారులకు చేరుతున్నాయని, అక్కడి నుంచి మళ్లీ ఆర్‌బికెలకు వస్తున్నాయని, ఈ విధంగా గొలుసుకట్టు పంపిణీ సాగుతోందని చెబుతున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో పంపిణీకి అనుమతులివ్వడం, సర్టిఫైడ్‌తో పాటు ట్రూత్‌ఫుల్ లేబుల్ విత్తనాలను సైతం సేకరించడం వలన అక్రమాలకు ఆస్కారం ఏర్పడుతోందని సమాచారం. డిఎ ఒకరు సబ్సిడీ విత్తనాలను గంప గుత్తగా లోడ్ చేసుకొని వెళుతున్న ఒక ప్రైవేటు వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారని, క్లారిఫికేషన్ తీసుకొని వదిలేశారని తెలిసింది. ఈ సంఘటన రాయితీ విత్తనాల్లో అక్రమాలకు పెద్ద ఉదాహరణ అని చెబుతున్నారు.



సత్యసాయి జిల్లా నల్లమాడలో డిఎ తనిఖీల్లో పట్టుబడిన అక్రమ విత్తనాలు

ఏలూరులో దారుణం

- యువతి పీక కోసి చంపిన ఉన్మాది
- ఆపై తాను ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి- ఏలూరు స్పోర్ట్స్



తన ప్రేమను నిరాకరిస్తుందని యువతిని ఆమె ఇంటి సమీపంలోనే హత్య చేసి, ఆపై తానూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉన్మాది వైనమిది. ఈ ఘటన ఏలూరులో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఏలూరులోని ఎంఆర్‌సి కాలనీకి చెందిన జక్కుల రత్నగ్రేస్ (22) సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీగా పని చేస్తోంది. అదే కళాశాలలో ఫ్యాకల్టీగా పని చేస్తున్న మరో వ్యక్తితో ఆమెకు వివాహం కుదిరి ఈ నెల 26న నిశ్చితార్థం కూడా జరిగింది.

మండల కేంద్రమైన ముసునూరుకు చెందిన తొట్టిబోయిన ఏసురత్నం (23) ప్రేమిస్తున్నానంటూ రత్నగ్రేస్ వెంట కొంతకాలంగా పడుతున్నాడు. దీనిపై ఆ యువతి తల్లిదండ్రులు పలుసార్లు యువకుడిని హెచ్చరించారు. ఈ క్రమంలో ఆ యువతి తన ఇంటి నుండి బ్యాంకు పనిపై మధ్యాహ్నం బయటకు వెళ్తున్న సమయంలో హఠాత్తుగా ఏసురత్నం అడ్డుపడ్డాడు. తన వెంట తెచ్చుకున్న కత్తితో పలుమార్లు ఆమె పీక కోశాడు. దీంతో, రత్నగ్రేస్ అక్కడికక్కడే మృతి చెందింది. ఆపై ఏసురత్నం అదే కత్తితో తానూ పీక కోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితి విషమంగా ఉన్న ఆయనను తొలుత ఏలూరు ప్రభుత్వాస్పత్రికి, ఆ తర్వాత అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి పోలీసులు తరలించారు. ఏలూరు త్రీ టౌన్ సిఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. రత్నగ్రేస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అసైన్డ్ భూముల కబ్జాకు ఎంపి నిధులతో రహదారి

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. దీనికోసం ఈ ప్రాంతానికి ఒక అధికారిని ఏరికోరి బదిలీ చేయించినట్లు సమాచారం, ఆయన విధుల్లో చేరినప్పటి నుండి స్వామి భక్తిని ప్రదర్శించుకోవడం కోసం తహతహలాడారని, తన పరిధిలోని పోలీసులందరిని అసైన్డ్ భూ యజమానులను భయపెట్టి లొంగదీసుకోవడానికి వినియోగించారని చెబుతున్నారు.

ఈ భూములే ఎందుకు ?

వైసిపి ప్రభుత్వం పరిపాలన రాజధానిగా విశాఖను చేస్తాం అన్న తరువాత నగరానికి అనుకునివున్న భూముల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. దీనికితోడు భోగాపురం, పూసపాటిరేగ ,భీమిలి, భోగాపురం, పూసపాటిరేగ మండలాలు సముద్ర తీర ప్రాంతంలో ఉన్నాయి. మరోవైపు విశాఖ - కోల్‌కత్తా రహదారికి కనెక్టవిటీ ఉంది. ఈ భూముల చుట్టూనే భోగాపురం ఎయిర్‌పోర్టు ఏర్పాటవుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో పెట్టుబడిదారులు, సినీ ప్రములు వందలాది ఎకరాల భూములు కొనుగోలు చేశారు. విలాసవంతమైన రిసార్ట్స్ ఉన్నాయి. దీంతో ఈ భూములను కబ్జా చేసేందుకు పోటీ పడుతున్నారు.

సూళ్లూరుపేట ఘటన దారుణం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల లక్ష్మి

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

స్నేహితుడిని కట్టేసి, యువతిపై అత్యాచారం చేసిన ఘటనపై మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్‌పికి ఫోన్ చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని, బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు.

జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ యువతికి ప్రభుత్వ వసతి సదుపాయం కల్పించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. వివరాల్లోకి వెళ్తే... నెల్లూరు జిల్లాకు చెందిన యువతీ యువకులు తిరుపతిలోని ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ సహజీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం యువతి పుట్టినరోజు కావడంతో కొరిడి శివాలయానికి వెళ్దామని యువకుని స్నేహితులు ఎడుమలై, బాలాజీ నమ్మబలికారు. పులికాట్ తీరం వైపు బయలుదేరిన స్నేహితులు దామరాయ వద్దకు వెళ్లగానే చొక్కాతో యువకున్ని కట్టేశారు. బాలాజీ కాపలా ఉండగా యువతిని ఏడుమలై బెదిరించి అత్యాచారం చేశాడు.

రూ.1.25 కిలోల బంగారం స్వాధీనం..

- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి-టంగుటూరు (ప్రకాశం జిల్లా)

టంగుటూరులోని టోల్ ప్లాజా వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు.. టోల్ ప్లాజా వద్ద తనిఖీలు చేస్తుండగా ఒక కారులో అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్నట్లు గుర్తించారు. సుమారు రూ. 90 లక్షల విలువైన 1.250 కిలోల బంగారాన్ని రూ. 58 వేల నగదు, కారును స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు చెందిన మేడిశెట్టి మల్లేష్, ఆయన భార్య చంద్రకళ చెన్నై నుండి మిర్యాలగూడకు బిస్కెట్ల రూపంలో ఈ బంగారాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, టంగుటూరు ఎస్ఐ పున్నారావు విచారణ చేస్తున్నారు. 1బంగారం, నగదును ఆదాయపన్ను శాఖ అధికారులకు అప్పగించారు.

డిజిటల్ మోసాలు ఏడింతలు

- రెండేళ్లలో అమాంతం పెరుగుదల
- గతేడాది 36వేల బ్యాంకింగ్ మోసాలు
- క్లెయిం చేయని రూ.78,213 కోట్ల డిపాజిట్లు
- ఆర్‌బిఐ వార్షిక నివేదికలో వెల్లడి



ముంబయి : బ్యాంకింగ్ రంగంలో ప్రతీ ఏడాది ఆర్థిక మోసాలు ఎక్కువ అవుతున్నాయని ఆర్‌బిఐ వెల్లడించిన గణంకాల్లో తేలింది. ముఖ్యంగా సైబర్ మోసాలకు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాంకింగ్ మోసాలు రికార్డ్ స్థాయిలో 36,075కు చేరాయి. 2021-22లో ఈ కేసుల సంఖ్య 9,046, 2022-23లో 13,564గా చోటు చేసుకున్నాయి. వీటితో పోలిస్తే గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన మోసాలు దాదాపు 300 శాతం ఎక్కువగా నమోదయ్యాయి. అయితే.. మోసాలు పెరిగినప్పటికీ.. ప్రజలు పోగొట్టుకున్న సొమ్ము విలువ మాత్రం తగ్గడం కొంత ఊరట కల్పించే అంశం. 2021-22లో ప్రజలు రూ.45,358 కోట్ల సొమ్ము కోల్పోగా.. 2022-23లో రూ.26,127 కోట్లు, 2023-24లో రూ.13,930 కోట్లకు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) గురువారం తన వార్షిక నివేదికను వెల్లడించింది. ఆ వివరాలు..

రూ.1457కోట్ల ఆన్‌లైన్ మోసాలు..

గత రెండేళ్లలో మొత్తం సైబర్ మోసాలు 700 శాతం పెరిగినప్పటికీ.. వీటిలో నష్టపోయిన సొమ్ము 46.7 శాతానికి తగ్గడం విశేషం. "గడిచిన మూడేళ్లలో ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో ఎక్కువ మోసాలు జరగ్గా.. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రజలు ఎక్కువ సొమ్ము నష్టపోయారు. డిజిటల్ పేమెంట్స్ విభాగంలో అధిక సంఖ్యలో మోసాలు జరిగితే, రుణ విభాగంలో అధిక మొత్తంలో మోసగాళ్లు నగదు కాజేశారు. 2021-22లో 3,596 కార్డ్, ఆన్‌లైన్ మోసాలు జరిగితే, 2023-24లో ఆ సంఖ్య 29,082కు పెరిగింది. ఈ తరహా మోసాల వల్ల కోల్పోయిన మొత్తం గడిచిన రెండేళ్లలో రూ.155 కోట్ల నుంచి రూ.1,457 కోట్లకు పెరిగింది. గడిచిన రెండేళ్లలో మోసం జరిగిన తేదీకి, గుర్తించడానికి మధ్య చాలా సమయం పట్టింది." అని ఆర్‌బిఐ విశ్లేషించింది.

ఆర్‌బిఐ వద్ద రూ.70 లక్షల కోట్లు

ఆర్థిక సంవత్సరం 2023-24లో బ్యాలెన్స్ షీట్ 11.08 శాతం పెరిగి రూ.70.47 కోట్ల నిల్వలు ఉన్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. 2023 మార్చి నాటికి కేంద్ర బ్యాంకు వద్ద రూ.63.45 లక్షల కోట్ల బ్యాలెన్స్ షీటు ఉంది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో ఆర్‌బిఐ నికర ఆదాయం రూ.2.11 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం రూ.87,420 కోట్లుగా నమోదయ్యింది. గత ఆర్థిక సంవత్సరంలో విదేశీ పెట్టుబడులు 13.90 శాతం, బంగారం (డిపాజిట్లు, తాకట్టు రూపంలో) 18.26 శాతం, రుణాలు, అడ్వాన్సులు 30.05 శాతం చొప్పున పెరిగాయి. దీనివల్ల బ్యాలెన్స్ షీట్‌లో ఆస్తుల విలువ అమాంతం పెరిగిందని ఆర్‌బిఐ తమ నివేదికలో వెల్లడించింది. అదే విధంగా కరెన్సీ నోట్ల జారీ 3.88 శాతం, డిపాజిట్లు 27శాతం, ఇతర అప్పులు 92.57 శాతం పెరిగాయని తెలిపింది. గతంలో ఎప్పుడూ లేనంతగా 2023-24కు గాను రూ.2.11 లక్షల కోట్ల డివిడెండ్‌ను కేంద్రానికి చెల్లించడానికి ఇటీవల ఆర్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 2022-23లోని రూ.87,416 కోట్లు డివిడెండ్‌తో 140 శాతం అదనం. బ్యాలెన్స్ షీట్ పెరిగిన కారణంగా డివిడెండ్ మొత్తాన్ని పెంచినట్లు ఆర్‌బిఐ తన రిపోర్ట్‌లో వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎవరూ క్లెయిమ్ చేయని డిపాజిట్లు 26 శాతం పెరిగి రూ.78,213 కోట్లకు చేరాయి. పదేళ్ల కంటే ఎక్కువ కాలం క్లెయిమ్ చేయని డిపాజిట్లను బ్యాంకులు ఆర్‌బిఐకి చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (డిఇఎ) నిధికి బదిలీ చేస్తాయి.

పాలస్తీనాలో మానవ హననాన్ని ఆపండి

- రాష్ట్రపతికి జెవివి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలస్తీనాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మానవ హననాన్ని నిలువరించేందుకు భారత ప్రభుత్వం చొరవ తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఇజ్రాయిల్ దమనకాండను ఆపేందుకు అంతర్జాతీయ సమాజంతో కలిసి క్రియాశీలంగా జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు గురువారం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ గేయానంద్, కుర్రా రామారావు.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. పాలస్తీనాలో వేలాదిమంది చిన్నపిల్లలు, మహిళలు, సాధారణ పౌరులు, డాక్టర్లు, నర్సులు, జర్నలిస్టులు, ఎయిడ్ వర్కర్లు, అంతర్జాతీయ సంస్థల సిబ్బంది ఈ యుద్ధంలో మరణించారని, తక్షణం యుద్ధాన్ని ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సహాయక శిబిరాల్లో తల దాచుకుంటున్న నిస్సహాయ పౌరులపై యుద్ధ విమానాలతో, ట్యాంకులతో దాడి చేస్తూ, అన్ని అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘిస్తున్న ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాల్సిన అవసం వుందన్నారు. రాఫాపై దాడిని తక్షణం ఆపాలని అన్నారు. గత వారంలో, అంతర్జాతీయ న్యాయస్థానం, తక్షణం ఈ యుద్ధాన్ని ఆపాలని చెప్పిందని, ఈ ఆదేశాన్ని అమలు చేసేలా సెక్యూరిటీ కౌన్సిల్‌పై ఒత్తిడి తేవడంలో భారతదేశం తగిన పాత్ర వహించాలని లేఖలో రాష్ట్రపతిని కోరారు. అమెరికా మద్దతుతోనే, ఇజ్రాయిల్ మానవ హననానికి పాల్పడుతోందని, ఈ దుశ్చర్యను నిలువరించేందుకు భారత్ చొరవ తీసుకోవాలన్నారు.

ఎన్ఎస్‌యుఐ నేత దారుణహత్య

ప్రజాశక్తి - హిందూపురం



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురానికి చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకులు సంపత్ రాజ్ (25) దారుణహత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హిందూపురం పట్టణానికి చెందిన సంపత్‌రాజ్ న్యాయవాది వృత్తితో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం కేరళ రాష్ట్రం ఎన్ఎస్‌యుఐ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. బుధవారం రాత్రి తన స్నేహితులతో కలిసి హిందూపురం పట్టణంలో సంపత్‌రాజ్ గడిపారు. ఆయన మృతదేహం గురువారం ఉదయం ధర్మవరం చెరువులో లభ్యమైంది. రెండు నెలల క్రితం హిందూపురంలో ఓ న్యాయవాది, సంపత్ రాజ్‌ల మధ్య భూ వివాదం గొడవకు దారితీసినట్లు సమాచారం. అప్పటినుంచి ఈ వివాదం కొనసాగుతూనే ఉంది. ఈ వ్యవహారంలోనే సంపత్‌రాజ్‌ను ఆ న్యాయవాది హత్య చేసి ఉంటారని మృతుని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సిఐ తెలిపారు. ఘటనా స్థలాన్ని ధర్మవరం డిఎస్‌పి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక సమాచారం మేరకు సంపత్ రాజ్‌ను ఎక్కడో హత్య చేసి ధర్మవరంలో మృతదేహాన్ని పడవేసినట్లు తెలుస్తోందన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. సంపత్ రాజ్ హత్యను ఖండిస్తు హిందూపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఎన్ఎస్‌యుతో పాటు పలు విద్యార్థి, దళిత సంఘాల నాయకులు హత్యను ఖండించారు.

చంద్రగిరి డిఎస్‌పిపై బదిలీ వేటు

- డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఇసి ఆదేశం

ప్రజాశక్తి రామచంద్రాపురం (చంద్రగిరి)

తిరుపతి జిల్లా చంద్రగిరి డిఎస్‌పి శరత్ రాజ్‌కుమార్‌పై బదిలీ వేటు పడింది. డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేయాలని గురువారం ఎన్నికల సంఘం ఆదేశించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్ట్రాంగ్ రూమ్ వద్ద బుధవారం డిఎస్‌పి విధులు నిర్వహిస్తున్న సమయంలో అక్కడికి తన స్నేహితుడు రావడంతో అతడిని స్ట్రాంగ్‌రూమ్‌లోకి తీసుకెళ్లారు. ఈ దృశ్యాలు సిసి కెమెరాల్లో రికార్డయ్యాయి. సిసి పుటేజీలను జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఇతరులను స్ట్రాంగ్‌రూంలోనికి తీసుకెళ్లిన సంఘటనపై డిజిపి కార్యాలయానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి జిల్లా ఎన్నికల అధికారి నివేదిక ఇచ్చారు. ఈ నేపథ్యంలో డిఎస్‌పి శరత్ రాజ్ కుమార్‌ను వెంటనే డిజిపి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మీనా కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

గుండెపోటుతో ఉపాధి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - గణపవరం (పశ్చిమగోదావరి)




పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలంలో గుండెపోటుతో ఉపాధి హామీ కార్మికుడు గురువారం మరణించారు. తోటి కార్మికుల కథనం మేరకు.. వెలగపల్లి గ్రామానికి చెందిన మురాల డేవిడ్ రాజు (63) ప్రతి రోజూ ఉపాధి హామీ పనులకు వెళ్లేవారు. రోజులాగే గురువారం కూడా పనులకు వెళ్లారు. పని చేస్తుండగా గుండెల్లో నొప్పిరావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి కార్మికులు గమనించి గ్రామానికి తీసుకువచ్చారు. టెక్నికల్ అసిస్టెంట్ ఆస్పత్రికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా రాజు మరణించారు.

సాగునీటి ప్రాజెక్టులపై పదేళ్ల నిర్లక్ష్యం

- నిలిచిన కీలక ప్రాజెక్టులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



రాష్ట్రాభివృద్ధికి కీలక కొలమానమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గత పదేళ్లలో స్తంభించింది. వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులను పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని పాలించిన రెండు పార్టీల ప్రభుత్వాలు కేటాయించలేదు. దీంతో కీలక ప్రాజెక్టుల నిర్మాణం ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. సమైక్య రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రంలో తొలుత ఏర్పడిన టిడిపి ప్రభుత్వం 2014 నుండి 2019 వరకు సాగునీటి రంగానికి రూ.68,293.92 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రూ.35,267.15 కోట్లను ఖర్చు చేసింది. అయినా పోలవరం ప్రాజెక్టు పునరావాసం అంశం ఇప్పటికీ తేలలేదు. టిడిపితో పాటు వైసిపి ప్రభుత్వం కూడా ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి నిధులు సాధించడంలో విఫలమైనాయి. పునరావాసం మొత్తం రాకపోవడంతో ఇటీవల ఒక నిర్వాసితుడు ఆత్మహత్య యత్నం చేసిన సంగతి తెలిసిందే.

సాగని సీమ ప్రాజెక్టులు

2021 హంద్రీనీవా విస్తరణ పనులకు రూ.682 కోట్లతో టెండర్లను ఖరారు చేసినా పిడికెడు మట్టి కూడా తీయలేదు. శ్రీశైలం నుండి నీటిని రాయలసీమకు మళ్లించే రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులుకు ఎన్‌జిటి అభ్యంతరాలు తెలపడంతో నిలిచిపోయాయి. రాజోలిబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టహాసంగా ప్రారంభించినప్పటికీ ఆ తరువాత నిలిచిపోయాయి. కర్నూలు జిల్లాలో వేదవతి, ఆర్‌డిఎస్ కుడికాల్వ పనులు నిలిపివేశారు

ఉత్తరాంధ్రలో ఇలా...

ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొత్తం 23.24 లక్షల ఎకరాల సాగుభూమి వుంటే అందులో కేవలం ఎనిమిది లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటి వసతి వుంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జీవనాడి వంటి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఆ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులన్నింటికీ నీరు అందే అవకాశం వుంది. 2009లో రూ.7,214 కోట్ల పరిపాలనా అనుమతులు పొందిన ఈ ప్రాజెక్టును ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.19,271 కోట్లకు చేరింది. వంశధార ప్రాజెక్టు రెండోదశ, తోటపల్లి బ్యారేజ్, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్, తారకరామతీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్టుల పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఐదేళ్ల కాలంలో ఈ ప్రాంతంలో ప్రాజెక్టుల కోసం 500 కోట్ల రూపాయలు కేటాయించినట్లు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించింది.

ప్రాజెక్టుల ఖర్చు ఇలా...

టిడిపి హయాంలో 2014-15లో రూ.9,223 కోట్లు, 2015-16లో రూ.12,245.33 కోట్లు, 2016-17లో రూ.13,863.75 కోట్లు, 2017-18లో రూ.14,814.4 కోట్లు, 2018-19లో రూ.18,146 కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి ఏడాది 2019-20లో బడ్జెట్‌లో రూ.13,139 కోట్లు కేటాయించి రూ.6,812 కోట్లు ఖర్చు చేశారు.

2020-21లో రూ.11,805 కోట్లు కేటాయించి రూ.6,057 కోట్లు, 2021-22లో రూ.13,237 కోట్లు కేటాయించి రూ.7,144 కోట్లు, 2022-23లో రూ.11,482 కోట్లు కేటాయించి రూ.7102 కోట్లు ఖర్చు చేశారు. ఎన్నికల ఏడాదిలోనూ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు పెరగలేదు.

పూర్తికి ఎన్ని నిధులు....?

రాష్ట్రంలో పరిపాలనా ఆమోదం పొందిన ప్రాజెక్టులన్నీ పూర్తికావాలంటే దాదాపు రూ.1.89 లక్షల కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కావడానికి రూ. 95 వేల కోట్ల ఖర్చు అవుతాయి. ప్రస్తుతం ఆ మేరకు నిధులు సర్దుబాటు చేసే పరిస్థితి లేదు. కొత్త ప్రభుత్వమైనా ఈ సమస్యను పరిష్కరించి, సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయాల్సి ఉంది.

ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ లాభాల్లో 65% వృద్ధి

హైదరాబాద్ : గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ నికర లాభాలు 65.24 శాతం పెరిగి రూ.14.23 కోట్లుగా నమోదయ్యాయి. సంస్థ రెవెన్యూ 22.61 శాతం పెరిగి రూ.140.15 కోట్లుగా చోటు చేసుకుంది. 2023-24లో కంపెనీ మొత్తం ఆదాయం 20.95 శాతం వృద్ధితో రూ.379 కోట్లకు చేరినట్లు ఆ సంస్థ తెలిపింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్‌పై రూ.2 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. మెరుగైన ఆర్థిక ఫలితాలు సాధించామని.. తాము నిరంతరం విస్తరణపై దృష్టి పెడతామని.. అదే విధంగా 2024-25లో రూ.500 కోట్ల రెవెన్యూ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ సంస్థ సిఎండి చంద్రకాంత్ పటేల్ పేర్కొన్నారు.

రూ.3200 కోట్ల నిధుల సమీకరణలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్

ముంబయి : ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ రూ.3200 కోట్ల నిధులను సమీకరించాలని నిర్దేశించుకుంది. ఇందుకోసం ప్రిఫరెన్షియల్ బేసిస్‌లో రూ.80.63 విలువ గల దాదాపు 39.68 కోట్ల ఈక్విటీ షేర్లను జారీ చేయడానికి ఆ బ్యాంక్ బోర్డు గురువారం ఆమోదం తెలిపింది. ఇందుకోసం ఎల్ఐసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఆదిత్యా బిర్లా సన్ లైఫ్, బజాజ్ అలయంజ్, ఐసిఐసిఐ లంబార్డ్, ఎస్‌బిఐ జనరల్‌కు షేర్లను కేటాయించనుంది. ఆయా సంస్థలకు దాదాపు 39.68 కోట్ల షేర్లను జారీ చేయనుంది. 2024 మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.88 శాతానికి, నికర ఎన్‌పిఎలు 0.60 శాతానికి పరిమితమయ్యాయి.

తిరుమలకు చేరుకున్న అమిత్ షా

ప్రజాశక్తి -తిరుమల

శ్రీవారిని దర్శించుకోవడానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం తిరుమలకు చేరుకున్నారు. వకుళమాత నిలయం అతిథిగృహం గృహం వద్ద అధికారులు ఆయనకు స్వాగతం పలికి బస ఏర్పాట్లను చేశారు. రాత్రికి అక్కడే బస చేసి శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారు. అమిత్ షా పర్యటన సందర్భంగా తిరుమల తిరుపతిలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు.

ట్రూకాలర్‌కు 40 కోట్ల యూజర్స్

బెంగళూరు : ఫోన్ నెంబర్ల ధృవీకరణ, అవాంఛనీయ కమ్యూనికేషన్‌ను బ్లాక్ చేసే సేవలందించే ట్రూకాలర్ నెలకు 40 కోట్ల యూజర్స్ మైలురాయిని చేరుకున్నట్లు ఆ సంస్థ తెలిపింది. వివిధ భౌగోళిక మార్కెట్లలో ట్రూకాలర్ వేగంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొంది. గడిచిన మార్చి 31 నుంచి ఇప్పటి వరకు కొత్తగా 1.10 కోట్ల మంది వినియోగదారులను జోడించుకున్నట్లు ట్రూకాలర్ సిఇఒ, కో-ఫౌండర్ అలన్ మమెడి తెలిపారు. తాము ఈ యాప్‌ను నిరంతరం అభివృద్ధి చేస్తూనే ఉంటామన్నారు.

మార్కెట్లు ఐదో రోజూ పతనమే

- 74వేల దిగువకు సెన్సెక్స్

న్యూఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లలో జోష్ తగ్గింది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు దగ్గర పడుతుండటంతో పలు రిస్కుల భయాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు మదుపర్లలో విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే వరుసగా ఐదో రోజూ గురువారం సూచీలు పతనాన్ని చవి చూశాయి బిఎస్ఇ సెన్సెక్స్ 617 పాయింట్లు కోల్పోయి 73,886కు జారింది. నిఫ్టీ 216.30 పాయింట్ల నష్టంతో 22,489 వద్ద ముగిసింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, టైటాన్, టెక్ మహీంద్రా, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. మరోవైపు ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ, ఎల్‌అండ్‌టి షేర్లు అధికంగా లాభపడ్డాయి.

3000 ఇవిల కోసం ఎంజి, వెర్టెలో ఒప్పందం

న్యూఢిల్లీ : వెర్టెలోకు 3,000 విద్యుత్ వాహనాలను అందించడానికి ఆ సంస్థతో ఎంజి మోటార్స్ ఒప్పందం కుదుర్చుకుంది. అదే విధంగా ఇవి ఛార్జింగ్ మౌళిక సదుపాయాలను ఉమ్మడిగా విస్తరించడానికి అంగీకరించాయి. "ఎలక్ట్రిక్ రవాణ పరిష్కారాలను అందచేయడానికి, ఇవి మౌళికసదుపాయాలను శక్తివంతం చేయడానికి ఎంజి నిరంతరంగా పని చేస్తోందని ఆ సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి ఈ భాగస్వామ్యం మద్దతు చేయనుందని వెర్టెలో సిఇఒ సందీప్ గంబీర్ అన్నారు.

ఏడాదిలో 100 శాఖల ఏర్పాటు లక్ష్యం

- పిరమల్ ఫైనాన్స్ వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో మరో 100 శాఖలను ఏర్పాటు చేయలని లక్ష్యంగా పెట్టుకున్నామని పిరమల్ ఫైనాన్స్ ఎండి జైరామ్ శ్రీధరన్ తెలిపారు. తద్వారా 1,000 ప్రాంతాలలో 600 శాఖలకు చేరనున్నామన్నారు. 2024 మార్చి ముగింపు నాటికి 487 శాఖలు, 194 మైక్రోఫైనాన్స్ శాఖలకు విస్తరించినట్లు పేర్కొంది. ఎపి, తెలంగాణలో 57 శాఖలతో రిటైల్ వృద్ధిపై భారీ అంచనాలను పెట్టుకున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, వరంగల్, గుంటూరు, కర్నూలు మొదలైన నగరాల్లో కార్యకలాపాలు కలిగి ఉన్నామని పేర్కొంది.

సెక్యూర్డ్ రుణాల విభాగంలోకి ఫోన్‌పే

బెంగళూరు : ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే కొత్తగా సెక్యూర్డ్ రుణాల జారీ విభాగంలోకి ప్రవేశించినట్లు ఆ సంస్థ గురువారం ప్రకటించింది. మ్యూచువల్ ఫండ్లు, తనఖా రుణాలతో పాటు బంగారం, ద్విచక్రవాహనం, ఫోర్ వీలర్, గృహ, విద్య తదితర ఆరు రకాల రుణాలను అందించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం ప్రముఖ ఎన్‌బిఎఫ్‌సిలు అయినా టాటా క్యాపిటల్, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్, హీరో ఫిన్‌కార్ప్, ముథూట్ ఫిన్‌కార్ప్, డిఎంఐ హౌసింగ్ ఫైనాన్స్, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్, రూపీ, వోల్ట్ మనీ, గ్రాడ్‌రైట్ వంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. రుణాల కోసం వినియోగదారులు తమ యాప్‌లోని లోన్ విభాగంలోని ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపింది.

సంపాదకీయం


అబద్ధాల పరంపర

అధికారమే పరమావధిగా ప్రధాని నరేంద్ర మోడీ సాగిస్తున్న అబద్ధాల ప్రచారం మేరలు మీరుతోంది. పోలింగు దశ ఒక్కొక్కటి దాటుతున్నకొద్దీ 'సంఘ్' స్వాభావిక విద్వేషతత్వం, వికృత కోణం ఒక్కొక్కటిగా బట్టబయలు కావడం మొదలైంది! ఒక నిర్దిష్టత, నియతి, నిజాయతీతో సంబంధం లేని విధంగా ఉద్వేగాలను రెచ్చగొట్టే ప్రచార పర్వానికి మోడీ తెరలేపారు. తాజాగా ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ఆరోగ్యం మీదనే ఆజ్యం రంగరించి, అందులోంచి లబ్ధి పొందాలని చూడడం ప్రధాని పదవికే తలవొంపు. నిన్నమొన్నటిదాకా పార్లమెంటులో మద్దతు పొందిన బిజెడి మీదా, ఆ పార్టీ అధినేత నవీన్ పట్నాయక్ మీదా మోడీ వరుసగా చేస్తున్న అసత్య ప్రచారం చౌకబారుగా ఉంది. ఒడిశాలో ఒక తమిళ అధికారి పెత్తనమే కొనసాగుతుందని, నవీన్‌పై కుట్ర జరుగుతుందని, తాము అధికారంలోకొచ్చాక దానిపై కమిటీ వేసి విచారిస్తామని ప్రధాని వ్యాఖ్యానించటం అత్యంత దిగజారుడుతనం. మోడీ తన ఆరోగ్యం గురించి అంత ఆందోళన చెందుతుంటే– తనను పరామర్శించాల్సింది పోయి, ఊరంతా చాటటం దేనికని నవీన్ పట్నాయక్ గట్టిగానే తిప్పికొట్టారు. తన ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. మోడీ సాగిస్తున్న ఈ విష ప్రచారపు విన్యాసం ఇంతకు ముందెన్నడూ ఏ భారత ప్రధానీ చేయనిది. ఈ ధోరణి ప్రపంచ దేశాల ముందు మన దేశం పరువును గంగలో కలుపుతోంది.

ఈ విడత సార్వత్రిక ఎన్నికల్లో రామమందిరం, పౌరసత్వ సవరణ చట్టం, ఏకీకృత పౌరస్మృతి వంటి అంశాలను ప్రసంగాల్లో పురెక్కించి, ఓట్ల లబ్ధి పొందాలని కాషాయ పరివారం గట్టిగా భావించింది. కానీ, దేశ ప్రజల ఆశలూ, ఆకాంక్షలూ, ప్రాధాన్యాంశాలూ వేరుగా ఉన్నాయి. పెరిగిన నిరుద్యోగం, ఉపాధి లేమి, హెచ్చిన నిత్యావసర వస్తువుల ధరలూ ప్రజల దైనందిన జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఉద్వేగాల్లో ఊగిపోవటం కన్నా కళ్ల ముందున్న బతుకు వెతలు తీరటమే ముఖ్యమన్న మెలకువ ప్రాధాన్యాన్ని సంతరించుకొంది. తొలి, మలి విడతల పోలింగ్‌లో ఓటర్ల మనోగతం వ్యక్తమైన తీరు మోడీ బృందానికి కలవరం కలిగించింది. సొంతంగా 370 స్థానాలు సాధిస్తామంటూ బీరాలు పలికిన బిజెపి శిబిరానికి– అడుగు జారిపోతున్న వాస్తవ దృశ్యం అర్థమైంది. దీంతో, మోడీ షా ద్వయం అబద్ధాలు చెప్పయినా ఓట్లు రాల్చుకోవాలని బరితెగించింది. విపక్షాలు అధికారంలోకొస్తే అయోధ్య మందిరానికి తాళాలు వేస్తారని, కూల్చివేస్తారని అడ్డూఅదుపూ లేకుండా స్వయంగా మోడీనే విష ప్రచారానికి ఒడిగట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశ సంపదను ముస్లిములకు దోచి పెడుతుందని విద్వేషం కక్కారు. ఒకపక్క గాలి జనార్దన రెడ్డి లాంటి అవినీతిపరులను పార్టీలోకి చేర్చుకొని, మరోపక్క విపక్ష నాయకులు అవినీతికి పాల్పడి జైళ్లలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాల మీదికి ఇడి, సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి, కేసులు బనాయించి, ఆ కేసుల ఆధారంగానే ఇప్పుడు నిందాప్రచారం లంఘించారు. పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిన మేలేంటో చెప్పటం మానేసి, గత ఎన్నికల మాదిరిగానే ఉద్వేగాలతో దేశాన్ని ఊపేయాలని దిగజారుడు వ్యూహాన్ని రక్తి కట్టించటానికి మోడీ తెగ తాపత్రయపడుతున్నారు.

స్వాతంత్ర్యోద్యమ చరిత్రని, స్ఫూర్తిని చరిత్ర పుటల్లోంచి చించేసి, కాషాయ కహానీలకు పట్టం కట్టాలని సంఘ్ పరివారం మొదటినుంచీ ప్రయత్నం చేస్తూనే ఉంది. సందర్భం వచ్చిన ప్రతిసారీ గాంధీ, నెహ్రూ తదితరుల పాత్రను తగ్గించే పారాయణాన్ని వల్లిస్తూనే ఉంటుంది. గాంధీని తక్కువ చేయటానికి ఈసారి మోడీ చేసిన విఫల విన్యాసం మరీ హాస్యాస్పదం! గాంధీపై సినిమా వచ్చాకే ఆయన ప్రసిద్ధి పొందాడట! మోడీ ఇలా వ్యాఖ్యానించటం చరిత్రపై మరక పూయడమే! తాను గద్దె నెక్కటానికి కాషాయ పరివారం ఎంతటి నీచానికైనా ఒడిగడుతుందని చెప్పటానికి ఈ ఎన్నికల కాలంలో మోడీ వల్లిస్తున్న అబద్ధాల పరంపరే పెద్ద ఉదాహరణ. అబద్ధాలు, అసత్యాలూ అప్పుడప్పుడు చెల్లుబాటు కావటం నిజమే కానీ, ఎల్లకాలం అదే ఆట సాగుతుందనుకోవడం భ్రమ. మోడీ అండ్ కో అబద్ధాల ఆటకు దేశ ప్రజలు తప్పక చెక్ పెడతారు!

మహనీయుల మాట



కార్మిక వర్గ పోరాటం కేవలం వారి విముక్తి కోసమే కాదు. అణచివేత నుండి, దోపిడీ నుంచి మొత్తంగా మానవాళి విముక్తి కోసం అది పోరాడుతుంది.

- హోచిమిన్

Hochiminh

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం - ఒక పరిశీలన

విశ్లేషణ



సుమంత్రా బోస్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి భారతదేశ రాజకీయాల్లో ఏ పార్టీ గానీ లేదా ఎన్నికల ముందస్తు సంకీర్ణం గానీ దేశవ్యాప్తంగా జరిగిన పోలింగ్‌లో మెజారిటీ సాధించలేదన్నది వాస్తవం. 1951–52 నుండి 2019 వరకు జరిగిన 17 సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి చోటు చేసుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ 50 శాతం ఓట్ల సరిహద్దు దిగువనే నిలిచిపోయింది. స్వాతంత్ర్య పోరాటం నుండి సంక్రమించిన శక్తివంతమైన వారసత్వం, ప్రత్యర్థులందరికన్నా వ్యవస్థాగతమైన అవకాశాలు మెండుగా వున్నప్పటికీ కాంగ్రెస్ ఆ స్థాయిని అధిగమించలేకపోయింది. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థాపక ఎన్నికల్లో మెజారిటీ భారతీయులు (55 శాతం మంది) ప్రతిపక్ష పార్టీల కూటములను బలపరిచారు. ఓట్ల ఆధిక్యత (మెజారిటీ) సూత్రంపై ఆధారపడిన భారతీయ ఎన్నికల చట్రం కారణంగానే కాంగ్రెస్ ముప్పాతిక భాగం సీట్లు తెచ్చుకోగలిగింది. అదే దామాషా ప్రాతినిధ్య వ్యవస్థ కింద చూసినట్లైతే కాంగ్రెస్ కేవలం 220 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగేది. పైగా పని చేసేందుకు అవసరమైన మెజారిటీ కోసం సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఎన్నికల అనంతరం మిత్రపక్షాల కోసం ఎదురుచూడాల్సి వచ్చేది.

భారతదేశ రాజకీయ వ్యవస్థ ప్రధానంగా తన వలస పాలక దేశమైన బ్రిటన్ నమూనాను పోలి వుంటుంది. చట్టసభలో మెజారిటీ గల పార్టీ లేదా సంకీర్ణం నుండి ఎన్నుకున్న ప్రధాని నేతృత్వంలోని కేబినెట్ ప్రభుత్వంతో ఏర్పడిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇది. ఇందులో ప్రధాని పార్లమెంట్‌కు జవాబుదారీగా వుంటారు. భారత పార్లమెంట్ ఎన్నికయ్యే తీరు కూడా బ్రిటీష్ పద్ధతి నుండి కాపీ కొట్టిందే. దేశవ్యాప్తంగా గల 543 లోక్‌సభా నియోజకవర్గాల నుండి ఎన్నికైన సభ్యులతో లోక్‌సభ ఏర్పడుతుంది. ప్రతి నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు తెచ్చుకున్న అభ్యర్థి గెలుపొందుతాడు. భారతదేశ రాజకీయాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం 1980 దశకం చివరి వరకు అంటే నాలుగు దశాబ్దాల పాటు కొనసాగింది. అప్పటివరకు జరిగిన 9 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఓటింగ్ వాటా 1984 డిసెంబరులో 48 శాతంగా వుంది. ఇది, కాంగ్రెస్‌కు పార్లమెంట్‌లో అఖండ మెజారిటీని (అంటే లోక్‌సభలో ఐదింట దాదాపు నాలుగువంతుల మెజారిటీని) ఇచ్చింది. ఈ వ్యవస్థ కింద పోలైన ఓట్లలో ఏ పార్టీకైతే ఏకమొత్తంలో అధిక వాటా ఓట్లు వస్తాయో ఆ పార్టీ అగ్రభాగంలో వుంటుంది. చట్టసభల్లో నిర్ణయాత్మకమైన మెజారిటీలు లభిస్తాయి. ఆ పార్టీకి వచ్చిన ఓటు వాటా సాపేక్షంగా చాలా తక్కువ మెజారిటీనే వచ్చినా దానితో సంబంధం లేదు.

2014 మే లో జరిగిన 16వ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చారు. లోక్‌సభలో మెజారిటీ రావడమంటే 543 స్థానాలకు గాను 272 సీట్లు రావాల్సి వుంటుంది. కానీ బిజెపి 282 నియోజకవర్గాల్లో గెలుపొందింది. ఈ సీట్లు ఎక్కువగా ఉత్తర, పశ్చిమ భారతంలో వున్నాయి. భారత పార్లమెంట్‌లో ప్రత్యక్షంగా సభ్యులు ఎన్నికయ్యే దిగువ సభలో బిజెపి స్పష్టమైన మెజారిటీ సాధించింది. కాంగ్రెస్ ఈ స్థాయిలో మెజారిటీని 1984లో



(ప్రజా ఓటులో అధిక వాటాను పొందిన సంవత్సరం) సాధించిన తర్వాత మరో పార్టీ ఈ తరహాలో మెజారిటీని సాధించడం ఇదే మొదటిసారి.

బిజెపి దేశవ్యాప్త ఓటింగ్ 31.3 శాతంగా వుండగా, దీనివల్ల లోక్‌సభలో 52 శాతం సీట్లను సాధించింది. 2019లో, పోటీ చేసిన 437 నియోజకవర్గాల్లో బిజెపి ఓటు వాటా 37.4 శాతానికి పెరిగింది. ఒక మోస్తరుగా పెరిగిన మెజారిటీ 303తో మోడీ తిరిగి అధికారంలోకి వచ్చారు. మరోపక్క బిజెపి మిత్రపక్షాలైన చిన్నాచితకా పార్టీలు మరో 8శాతం ప్రజా ఓటును సాధించాయి. 2014 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత మోడీ పార్లమెంట్ భవనానికి వచ్చినపుడు తన తలను నేలకు తాకించి పార్లమెంట్‌ను 'ప్రజాస్వామ్య ఆలయం'గా అభివర్ణించారు. బ్రిటీష్ కాలంలో నిర్మించిన 1920ల నాటి పార్లమెంట్ భవనంలోనే 2023 వరకు స్వతంత్ర భారతదేశ పార్లమెంట్ వుండేది.

గత పదేళ్ల చరిత్రను పరిశీలిస్తే మోడీకి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అవసరార్థపు మొక్కుబడి సంబంధం తప్ప మరేంలేదని స్పష్టమవుతోంది. 2019 మే లో తిరిగి మంచి మెజారిటీతో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ...ప్రజాస్వామ్యానికి ఆలయం లాంటి పార్లమెంట్‌లో ...వినయపూర్వకంగా నమస్కారం చేసిన ఆ వ్యక్తి నిజ స్వరూపం పూర్తిగా బట్టబయలైంది. ఆ తర్వాత ఆరు మాసాల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం పార్లమెంట్‌లో తనకున్న అధిక మెజారిటీతో రెండు ప్రధానమైన, అత్యంత వివాదాస్పదమైన చట్టాలను తీసుకువచ్చింది. అవి ఒకటి జమ్మూ కాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం (ఆగస్టు 2019), పౌరసత్వ సవరణ చట్టం (డిసెంబరు 2019). మోడీ ప్రధానిగా ఎన్నిక కావడానికి ముందుగానే భారతదేశ రాజకీయ వ్యవస్థలో పార్లమెంట్ ప్రాముఖ్యత తగ్గుతూ వచ్చింది. మోడీ ప్రధానిగా ఎన్నికైన తర్వాత అంటే 2014 నుండి మరీ ముఖ్యంగా రెండోసారి మోడీ ప్రభుత్వం (2019–2024) వచ్చిన తర్వాత పార్లమెంటరీ ప్రజాస్వామ్యంగా భారతదేశ సుదీర్ఘ ప్రయాణంలో పార్లమెంట్ వ్యవస్థాగతంగా అనూహ్యమైన రీతిలో క్షీణిస్తూ వచ్చింది. మెజారిటీ సీట్లను ఉపయోగించుకుంటూ, మోడీ దార్శనిక నేతృత్వాన్ని శ్లాఘిస్తూ, వివాదాస్పదమైన చట్టాలను తీసుకురావడం ద్వారా పార్లమెంట్ పాత్ర కుదించబడింది. పార్లమెంట్ ఉభయ సభల సమావేశాలను దారుణమైన రీతిలో కనీస స్థాయికి కుదించివేయడం, ప్రజా సమస్యలను లేవనెత్తడానికి కూడా తమను అనుమతించడం లేదంటూ, ప్రభుత్వాన్ని సక్రమంగా విచారించాలంటూ ప్రతిపక్షాల సభ్యులు ఫిర్యాదులు చేయడం, ఇవన్నీ కలిసి 2023 డిసెంబరులో ఏకంగా 146 మంది ప్రతిపక్ష సభ్యులను మూకుమ్మడిగా సస్పెండ్ చేయడానికి దారి తీసింది.

భారతదేశంలో గతంలో అధికారంలో వున్న నాయకుల్లో నిరంకుశంగా వ్యవహరించిన వారున్నారు. అందులో ఇందిరా గాంధీ ఒకరు. తన చేతుల్లోనే మొత్తంగా అధికారాలన్నీ కేంద్రీకృతమవాలని, వారసత్వ పాలనకు బాట వేయాలనే కాంక్షతో ఆమె వ్యవహరించారు. అయితే మోడీ ఇక్కడ తన వ్యక్తిగత స్థాయిని, హోదాను పెంచుకోవాలనే ఆకాంక్షతో వ్యవహరించడమే కాకుండా, భారతదేశాన్ని హిందూ రిపబ్లిక్‌గా మార్చాలన్న హిందూ జాతీయవాద సంఘాల 'కుటుంబ' సైద్ధాంతిక ప్రాజెక్టుతో కూడా ముందుకు సాగుతున్నారు. తాను జీవితకాల సభ్యుడిగా వున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేతృత్వంలో ఈ ప్రాజెక్టు అమలు కావాలన్నది ఆయన ఆకాంక్షగా వుంది. మోడీ నేతృత్వంలో నాయకుడే కేంద్రీకృతంగా వుండే రూపంలోకి ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారు. కార్యనిర్వాహక వర్గం తీసుకునే నిర్ణయాలకు, చొరవలకు రబ్బర్ స్టాంప్‌లా ఆమోద ముద్రలు వేసే, బల్లలు చరుస్తూ హర్షం తెలియచేసే వేదికలా పార్లమెంట్ మారిపోయింది. ఆ కార్యనిర్వాహక వర్గంలో ముఖ్యంగా ప్రభుత్వాన్ని నడిపే ఇద్దరు నేతలు మోడీ, అమిత్ షాలు మాత్రమే వున్నారు.

భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఇక కాపాడలేమనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఫెడరల్ వ్యవస్థల్లో, పార్లమెంట్‌లో శక్తివంతమైన ఎగువ సభ... మెజారిటీవాదాన్ని, కార్యనిర్వాహక వర్గం దుర్వినియోగాన్ని అడ్డుకునే ఒక హద్దులా వ్యవహరించగలగాలి. కానీ భారతదేశంలో బ్రిటన్‌లో మాదిరిగా ఉభయ సభల పార్లమెంట్ చాలా బలహీనంగా వుంటుంది. ఎగువ సభ లేదా రాజ్యసభ పరోక్షంగా ఎన్నికవుతుంది. 250 స్థానాలు గల రాజ్యసభలో స్పష్టమైన మెజారిటీ కన్నా కొద్దిగా తక్కువగా బిజెపి ఇప్పుడు ఏకైక పెద్ద పార్టీగా వుంది.

భారతదేశంలో అత్యున్నత న్యాయ వ్యవస్థ అయిన సుప్రీం కోర్టు మధ్యలో జోక్యం చేసుకుంటుందని ఊహించలేం. ఎందుకంటే మోడీ రెండో విడత ప్రభుత్వంలో సుప్రీం కోర్టు ఇచ్చిన రెండు చారిత్రక తీర్పులను చూస్తే ఈ విషయం తేటతెల్లమవుతుంది. మూడు దశాబ్దాల క్రితం, హిందూజాతీయవాదులు ఉత్తర భారతంలో దారుణంగా కూల్చివేసిన మసీదు ప్రాంతాన్ని అదే హిందూ జాతీయవాదులకు కట్టబెడుతూ 2019 నవంబరులో ఇచ్చిన తీర్పు ఆ స్థలంలో పెద్ద ఎత్తున హిందూ దేవాలయాన్ని నిర్మించి ప్రారంభించడానికి మార్గం సుగమం చేసింది. 2019 ఆగస్టులో తీసుకువచ్చిన నిరంకుశ కాశ్మీర్ చట్టాన్ని చట్టబద్ధమైనదిగా, రాజ్యాంగబద్ధమైనదిగా పేర్కొంటూ 2023 డిసెంబరులో సుప్రీం కోర్టు సమర్థించింది.

1920ల్లో నిర్మితమైన పాత భవనం నుండి ఆ పక్కనే కొత్తగా అట్టహాసంగా నిర్మించిన భవనానికి భారత పార్లమెంట్‌ను గతేడాది మోడీ ప్రభుత్వం తరలించింది. భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గుల్లగా, డొల్లగా మారుస్తున్న ఈ పరిణామాలను అడ్డుకోవడం, వెనక్కు కొట్టడం జరగాలంటే మోడీ వ్యక్తి పూజను ఎన్నికలలో ఆధిక్యతతో సవాలు చేస్తేనే సాధ్యమవుతుంది. హిందూత్వ రిపబ్లిక్ వ్యవస్థాపన పథకాల నుండి నిరోధించాలన్నా అది ఎంతో అవసరం.

/ 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్' సౌజన్యంతో/

మోడీ ఇక్కడ తన వ్యక్తిగత స్థాయిని, హోదాను పెంచుకోవాలనే కాంక్షతో వ్యవహరించడమే కాకుండా, భారతదేశాన్ని హిందూ రిపబ్లిక్‌గా మార్చాలన్న హిందూ జాతీయవాద సంఘాల 'కుటుంబ' సైద్ధాంతిక ప్రాజెక్టుతో కూడా ముందుకు సాగుతున్నారు. తాను జీవితకాల సభ్యుడిగా వున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నేతృత్వంలో ఈ ప్రాజెక్టు అమలు కావాలన్నది ఆయన ఆకాంక్షగా వుంది. మోడీ నేతృత్వంలో నాయకుడే కేంద్రీకృతంగా వుండే రూపంలోకి ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారు. కార్యనిర్వాహక వర్గం తీసుకునే నిర్ణయాలకు, చొరవలకు రబ్బర్ స్టాంప్‌లా ఆమోద ముద్రలు వేసే, బల్లలు చరుస్తూ హర్షం తెలియచేసే వేదికలా పార్లమెంట్ మారిపోయింది. ఆ కార్యనిర్వాహక వర్గంలో ముఖ్యంగా ప్రభుత్వాన్ని నడిపే ఇద్దరు నేతలు మోడీ, అమిత్ షా మాత్రమే వున్నారు.

1920ల్లో నిర్మితమైన పాత భవనం నుండి ఆ పక్కనే కొత్తగా అట్టహాసంగా నిర్మించిన భవనానికి భారత పార్లమెంట్‌ను గతేడాది మోడీ ప్రభుత్వం తరలించింది. భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గుల్లగా, డొల్లగా మారుస్తున్న ఈ పరిణామాలను అడ్డుకోవడం, వెనక్కు కొట్టడం జరగాలంటే మోడీ వ్యక్తి పూజను ఎన్నికలలో ఆధిక్యతతో సవాలు చేస్తేనే సాధ్యమవుతుంది. హిందూత్వ రిపబ్లిక్ వ్యవస్థాపన పథకాల నుండి నిరోధించాలన్నా అది ఎంతో అవసరం.

జనవాక్యం

మహాత్ముడికి మార్కెటింగ్?

ప్రధాని మోడీ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'గాంధీ గురించి కాంగ్రెస్ పార్టీ గట్టిగా ప్రపంచానికి చాటి చెప్పలేదు. ఆయనపై సినిమా వచ్చేవరకూ ప్రపంచానికి తెలియలేదు' అన్నారని వార్త. ఆ వ్యాఖ్య సత్యదూరం. అయినా ప్రభుత్వాలు ప్రచారం చేస్తే తప్ప, ప్రపంచానికి తెలియని పేరా ఆయనది? నోబెల్ శాంతి పురస్కారం విషయమై ఆయన పేరు పలుమార్లు పరిశీలనకు వచ్చిందన్నది చరిత్ర. స్వాతంత్ర్య పోరాట చరిత్రలో కీలక భూమిక ఆయనదే అన్న విషయమే కాకుండా, అంతదాకా ఎవరూ ఊహించని రీతిలో సత్యాగ్రహ దీక్ష, అహింస ద్వారా పోరాటం అన్నది ప్రపంచాన్ని అప్పుడే ఆకర్షించిన విషయం. ఆయన రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తే ఆ 'అర్ధనగ్న ఫకీరు'ని చూడడానికి, మాట్లాడడానికి అక్కడి సామాన్య ప్రజలు, మీడియా తండోపతండాలుగా చేరారంటారు. ఆయన సమకాలికులైన ప్రపంచ స్థాయి మేధావులు టాల్‌స్టాయ్, ఐన్‌స్టీన్, చార్లీ చాప్లిన్ లతో మంచి సంబంధాలు. ఆయన విధానాల పట్ల ప్రపంచానికి అప్పుడే ఆసక్తి. 'అక్షరాస్యత, సాంకేతికత తక్కువగా ఉన్న రోజుల్లో ఆయన పిలుపుకి దేశమంతా స్పందన ఎలా సాధ్యమయ్యేది' అని. మార్టిన్ లూథర్ కింగ్, మండేలా లాంటి ప్రపంచ దేశాల ముందు తరం నేతలకు ఆయన అహింసా విధానమే స్ఫూర్తి. ఆ విషయాన్ని వారే చెప్పారు. కాబట్టి ఏరకంగా చూసినా ప్రధాని చెప్పిన విషయం – అదే, సినిమా వచ్చాక తెలిసింది – అన్నది అతిశయోక్తి. మహాత్ముడికి మార్కెటింగ్ అవసరం పడలేదు. ఆయన జీవించి వుండగానే ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. గాంధీ సినిమా, మున్నా భాయ్ సినిమా లాంటివి ఆయన్ని మరోసారి గుర్తు చేస్తాయి. అంతే.

– డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, విజయనగరం.

కవిత్వం

ఆడ్నలా వొదిలీకండ్రా

అలగ వొదిలీకండ్రా
ఎవలకైనా సూపించండ్రా.
సిత్రయిసిత్రమైనేసాలేత్తన్నాడాడు,
పెద్దపెద్దటోపీలెట్టుకోని పిట్టల్దొరనాగ ఒకరోజొత్తాడు,
ఒళ్లంత రుద్రాక్షమాలలు దిగేసుకోని ఒకసారొత్తాడు,
సాదు సన్నాసుల్తోటి సికార్లు సేత్తుంతాడు.
ఆడి సిన్నమెదడు సితికిపోయిందిగావాల,
పెద్దమెదడు పిగిలిపోయిందిగావాల.!
అలగ వొదిలీకండ్రా..ఎవలకైనా సూపించండ్రా..!
ఎవుడైనా కాళకి సెప్పులడుగుతాడు,
ఈడేటి తలకి సెప్పులడుగుతండు,
ఆడేటి మాట్లాతండో ఆడికేనా తెలుస్తందా?
అలగ వొదిలీకండ్రా,
ఎవలకైనా సూపించండ్రా !!
ఆడికి పుట్టుగునేదట,
అందర్నాగ ఆడు అమ్మ కడుపుల పుట్టనేదట,
ఆడికాడే ఆకాశంకాసి వూడిపడ్డాడట,
ఆడికి 'మొదులు' 'కొసా' నేవట,
అదేదో గొప్ప కార్యం సెయ్యమని
ఆ బగమంతుడే ఆడినీ భూమ్మీదకి తెచ్చేడట,
'ఇద్దారం గుడ్డెడితే అయివోరమ్మ అట్టుబోసిందని'
అలగుందీడి తిత్తవ,
అలగొదిలీకండ్రా
ఎవలకైనా సూపించండ్రా!!
ఈ దేశింకి సొతంత్రం వొచ్చిందెలాగో,
తిండీతిప్పలు మానీసి
ఎవులు ఎవల్తో దెబ్బలాడి ఈ దేశంని ఇడిపించెండ్రో
ఆడెవుడో సినేమా తీసి వొదిలిందాకా
ఈ ప్రెపంచకానికి తెలీదట,
ఎవుడైనా నోటికాసి మాట్లాడతాడు,
ఈడేటి ...కిందకాసి మాట్లాడతాడు,
అలగ వొదిలీకండ్రా
ఎవలకైనా సూపించండ్రా !!
ఆకాశంబొక్కబడిపోతే
సీమ సెరమ్ముతోటి కప్పినానని సెప్తే మనం నమ్మాల,
సముద్రం పొంగిపోయి కల్లంగొట్టిత్తే మట్టిపెళ్ల
అడ్డంగ పెట్టి ఆపేనని ఆడు ఊదరగొడితే మనం
సప్పట్లు కొట్టాల,
ఆడికేటో అయ్యింది,
సందిపేలాపనలాగుంది
అలగ వొదిలీకండ్రా
ఎవలకైనా సూపించండ్రా !!
ఎవుడో సెప్తేగాని మన తాత ఎవులో మనకి తెలీదని
నడీదిలోన నిలబడి నిస్సిగ్గుగా అరుస్తండంతే
నిజింగా..ఆడికేటో అయ్యింది
బాబ్బాబు...అలగ వొదిలీకండ్రా
జబ్బు ముదిరిపోకమునుపే
ఎవలకైనా సూపించండ్రా ..!!

– లాంగుల్య

నిప్పుతో చెలగాటమాడుతున్న పశ్చిమ దేశాలు!

వ్యాఖ్య



ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు   అమెరికా అధ్యక్షుడు బైడెన్   పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్

దక్షిణ చైనా సముద్రం, తైవాన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు... తామిచ్చిన ఆయుధాలతో రష్యాపై దాడులకు దిగాలని పశ్చిమదేశాలు ఉక్రెయిన్‌ను ఉసిగొల్పుతున్న తీరు... అంతర్జాతీయ కోర్టు, ఐక్యరాజ్యసమితి, ప్రపంచ దేశాలు ఎన్ని ఖండనలు చేసినా గాజా ప్రాంతంలో కొనసాగుతున్న ఇజ్రాయిల్ ఊచకోత. ఇలా వర్తమాన ప్రపంచ పరిణామాల అన్నింటి వెనుక సామ్రాజ్యవాద దేశాలు, వాటి ఆశ్రిత రాజ్యాలు ప్రత్యేకించి అమెరికా హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. తైవాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తున్న లాక్‌హీడ్ మార్టిన్, రేతియాన్, జనరల్ డైనమిక్స్ వంటి పన్నెండు అమెరికా కంపెనీలు, వాటిలో పని చేస్తున్న పది మంది సీనియర్ అధికారుల మీద బుధవారం నాడు చైనా ఆంక్షలు విధించింది. అంతకు ముందు రష్యాతో లావాదేవీలు జరుపుతున్న పన్నెండుకు పైగా చైనా కంపెనీలపై అమెరికా విధించిన ఆంక్షలకు ఇది చెంపదెబ్బ అని కూడా చెబుతున్నారు. తైవాన్ తమ అంతర్భాగమని, దానికి నిరంతరం ఆయుధాలు అందచేయటాన్ని తాము సహించేది లేదని పదే పదే చేస్తున్న ప్రకటనలను తమ ప్రభుత్వ దన్ను చూసుకొని అమెరికా ఆయుధ కంపెనీలు ఖాతరు చేయటం లేదు. ఒక వైపు ఒకే చైనా అంటూ కబుర్లు చెబుతూనే బలవంతంగా కూడదంటూ మరోవైపు తైవాన్‌లో అధికారంలో ఉన్న విలీన వ్యతిరేక శక్తులకు పశ్చిమదేశాలు మద్దతు ఇవ్వటమేగాక ఆధునిక ఆయుధాలను అందిస్తూ తిరుగుబాటును రెచ్చగొడుతున్నాయి.

ప్రపంచ దేశాల ఆగ్రహం, స్వదేశంలో విద్యార్థుల వ్యతిరేకతను గమనించిన బైడెన్ సర్కార్ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ అవసరమైన ఆయుధాలను తరలిస్తున్నది. మరోవైపు గాజాలో జరుపుతున్న మారణకాండను సమర్థిస్తున్నది. ప్రపంచ కోర్టు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు, తదితరుల అరెస్టును కోరగానే అమెరికా పార్లమెంటు సభ్యులు దాన్ని అనుమతిస్తే తదుపరి అరెస్టులు తమ నేతలవే ఉంటాయంటూ కోర్టు న్యాయమూర్తులను ప్రభావితం చేసేందుకు బెదిరించేందుకు పూనుకున్నారు. నిజానికి నెతన్యాహుతో పాటు అతనికి మద్దతు ఇస్తున్న దేశాల నేతల మీద విచారణ జరిపి వేలాది మంది ప్రాణాలు తీసినందుకు, గాజాను సర్వనాశనం చేసినందుకు శిక్షలు విధించాల్సిందే. గతేడాది అక్టోబరు ఏడు నుంచి జరుపుతున్న దాడులకు తోడ్పడేందుకు సముద్ర మార్గంలో పంపితే ఆలశ్యం కావచ్చు గనుక భారీ రవాణా విమానాల ద్వారా ఇజ్రాయిల్‌కు ఆయుధాలను తరలించటం గురించి పెంటగన్ ఆలోచించిన సంగతి తెలిసిందే. నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా చంపివేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు.

2023లో వివిధ దేశాలకు అమెరికా విక్రయించిన ఆయుధాల విలువ రికార్డు స్థాయిలో 238 బిలియన్ డాలర్లకు చేరింది. రెండవ స్థానంలో పదకొండు శాతం చొప్పున రష్యా, ఫ్రాన్సు రెండవ స్థానంలో ఉన్నాయి. ఉక్రెయిన్‌ను తొత్తు దేశంగా మార్చుకొని తమ గుమ్మం ముందు ఆయుధ కుంపటి పెట్టాలన్న నాటో కూటమి ఎత్తుగడలను గ్రహించిన రష్యా సైనిక చర్య జరుపుతున్నది. రెండు సంవత్సరాలు గడిచినా ఫలితం లేకపోవటంతో తాము అందచేసిన దీర్ఘ శ్రేణి క్షిపణులతో రష్యాపై దాడులకు దిగాలని తాజాగా ఫ్రాన్స్ నేత మక్రాన్, నాటో ప్రధాన కార్యదర్శి స్టోల్టెన్‌బర్గ్ బహిరంగంగా ప్రకటించి అక్కడి సంక్షోభాన్ని మరో మలుపు తిప్పేందుకు పూనుకున్నారు. ఎప్పటి నుంచో తమను అనుమతించాలని జెలెన్‌స్కీ కోరుతున్నాడు. తామిచ్చిన ఆయుధాలను ఎలా ప్రయోగించాలో అమెరికా, ఇతర దేశాల మిలిటరీ నిపుణులు ఉక్రెయిన్‌కు శిక్షణ ఇస్తున్నది బహిరంగ రహస్యమే. ఇది నిప్పుతో చెలగాటమని వ్లదిమిర్ పుతిన్ స్పందించాడు. పశ్చిమ దేశాలు ఇచ్చిన ఆయుధాలను ఉక్రెయిన్ మిలిటరీ ప్రయోగించినప్పటికీ నాటో దేశాలు తమ మీద జరిపిన ప్రత్యక్షదాడిగా పరిగణించి ప్రతి చర్యలు తీసుకుంటామని గతంలోనే ప్రకటించాడు. అదే జరిగితే ప్రపంచంలో అనూహ్య పరిణామాలు, పర్యవసానాలకు తెరలేస్తుంది.

– ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

నిజానికి గాజాలో జనాన్ని పూర్తిగా అంతం చేసేందుకు, ఆ ప్రాంతాన్ని నివాసరహితంగా మార్చేందుకు ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు గుట్టలు పడి ఉన్నాయి. కొత్తగా ఇస్తామని అమెరికా చెప్పటం ఆ మారణకాండను వ్యతిరేకించే దేశాలను బెదిరించేందుకు తప్ప మరొకటి కాదు. 1960 దశకం నుంచి ఇప్పటి వరకు అమెరికా ఇచ్చిన ఆయుధాల విలువే 123 బిలియన్ డాలర్లని, ఇజ్రాయిల్ ఆయుధ దిగుమతుల్లో అమెరికా నుంచి 69 శాతం ఉన్నట్లు తేలింది. వాటన్నింటినీ గాజాలో హమాస్ సాయుధులను ఏరివేసే పేరుతో సామాన్య జనం మీద ప్రయోగిస్తున్నారు.

జంతువుల అక్రమ రవాణా నివారణకు చర్యలు: డిజిపి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో: జంతువుల అక్రమ రవాణా, జంతు వధ నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా ఆదేశించారు. ఈ మేరకు అక్రమ రవాణా నియంత్రణకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో నోడల్ అధికారుల ఏర్పాట్లపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే వివిధ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని కబేళాలపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

3న చంద్రబాబు, పవన్ భేటీ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ జూన్ 3న సమావేశం కానున్నట్లు సమాచారం. ఈ నెల 13న పోలింగ్ ముగిసిన తరువాత ఇరువురూ మొదటిసారి సమావేశం కానున్నారు. ఎన్నికల ప్రక్రియ, కౌంటింగ్‌పై ఇరువురి మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది. విదేశీ పర్యటన ముగించుకున్న చంద్రబాబు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. జూన్ ఒకటిన చంద్రబాబు ఉండవల్లికి రానున్నట్లు తెలిసింది. పవన్‌కళ్యాణ్ కూడా 2న మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి రానున్నారు. అనంతరం మూడో తేదీన ఇరువురి భేటీ సాగనుంది. జూన్ 4న జరిగే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై ఇద్దరూ చర్చించుకునే అవకాశం ఉంది.

నేడు చీఫ్ ఏజెంట్లకు శిక్షణ

టిడిపి, జనసేన-బిజెపి చీఫ్ ఏజెంట్లకు శుక్రవారం టిడిపి కార్యాలయంలో శిక్షణ ఇవ్వనున్నారు. కౌంటింగ్ ప్రక్రియపై మూడు పార్టీల నేతలు పలు సూచనలు ఏజెంట్లకు ఇవ్వనున్నారు. 175 శాసనసభ, 25 లోక్‌సభ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన చీఫ్ ఏజెంట్లు పాల్గొనున్నారు. పోలింగ్ ఏజెంట్లకు 2న జోనల్ వారీ శిక్షణ ఇవ్వనున్నారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పలు సూచనలు చేయనున్నారు.

జిఓ 596ను రద్దు చేయాలి

- వ్యకాస డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 596ను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాస) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులు, పేదల నుంచి పెత్తందార్లు అక్రమంగా స్వాధీనం చేసుకునేందుకే అసైన్డ్ భూములను రెగ్యులర్ చేయడానికి ఈ జిఓ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేయరాదన్న 9/77 చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1954 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 58 లక్షల ఎకరాలు అసైన్డ్ భూములను పేదలకు ఇస్తే సుమారు 25 లక్షల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని కోనేరు రంగారావు భూ కమిటీ నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. చట్ట సవరణల వల్ల దళితులకు తీవ్రమైన నష్టం అని సిపిఎం మాత్రమే చెప్పిందని, మిగిలిన ప్రధాన పార్టీలు సమర్ధించాయని అన్నారు. నేడు అమల్లోకి వచ్చేసరికి జరిగే నష్టం చూసి ఆందోళన వెలిబుచ్చుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల ముందే పెద్దమొత్తంలో భూములను క్రమబద్ధీకరించుకోవడాన్ని అన్ని పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జిఓ 596ను రద్దు చేయాలని, తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.238 of 2023 in OA No.124 of 2018
Canara Bank, Main Branch, Hindu College High School Campus, Guntur District
Versus
M/s. AR Traders & Others

To
(CD-1) M/s. AR Traders, Rep. by its Managing Partner, Smt Alla Lalitha Kumari, W/o Ratna Reddy, 4th Floor, Santh, Navabarath Nagar, Guntur-522006
(CD-2) Smt Alla Lalitha Kumari, W/o Ratna Reddy, D.No.4-20-33/1/1, 5th Line, Navabarath Nagar, Guntur-522006.
(CD-3) Smt Gajula Sridevi, W/o Chaitanya Kumar, Flat No.101, SP Towers, 7th Lane, Vijayapuri, JKC College Road, Guntur-522007.
(CD-4) Sri Lella Srinivasa Reddy, S/o Siva Rama Krishna Reddy, D.No.26-44-65/3/4, Venkata Ramana Colony, Guntur-522006.
(CD-5) Sri Lella Vema Reddy, S/o Siva Rama Krishna Reddy, D.No.8-96, Perecharla, Guntur District.
(CD-6) Sri Lella Venkateswara Reddy, S/o Siva Rama Krishna Reddy, D.No.8-96, Perecharla, Guntur District.
(CD-7) Lella Siva Rama Krishna Reddy, S/o Sambi Reddy, D.No.26-44-65/3/4, Venkata Ramana Colony, Guntur-522006.
(CD-8) Lella Govindamma, W/o Lella Siva Rama Krishna Reddy, D.No.26-44-65/3/4, Venkata Ramana Colony, Guntur-522006.

Whereas in execution of Recovery Certificate dated 10.05.2023 in O.A.No.124 of 2018 for **Rs.2,57,75,596/-** with future interest @ 13% p.a. with monthly rests from 12.01.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY

SCHEDULE-A: Property belongs to D4,6,7,8 :
All that part and parcel of **land measuring to an extent of 7163.2 sq.yds., consisting of RCC Building bearing D.No.612/1,** situated at Guntur Rural Mandal, within the limits of Guntur Municipal Corporation, SRO Nallapadu, Guntur District and boundaries mentioned herein: East: Site belongs to Satyanarayana Raju, West: Site belongs to Godavarthi Satyanarayana, South: Guntur to Narasaraopet Road, North: Site belongs to D.No.615.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 29th May, 2024)

(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.380 of 2023 in OA No.557 of 2018
Canara Bank, Main Branch, Guntur
Versus
M/s. Krishna Sai Traders & Others

To
(CD-1) M/s. Krishna Sai Traders, rep by its Partners Alla Ratna Reddy & Gajula Chaithanya, C/o Devarasetty Cotton Corporation, D.No.8-210-5, Unit-III, Etkuru Bypass Road, Guntur-522003.
(CD-2) Sri Alla Ratna Reddy, S/o Venkateswara Reddy, D.No.4-5-29/25C, 3/5 Vidya Nagar, Beside little Flower School, Guntur-522007.
(CD-3) Sri Gajual Chaitanya Kumar, S/o G Surya Prakasa Rao, Flat No.101, Prakasa Towers, JKC College Road, Damarapalli Road, Guntur-522007
(CD-4) Smt Alla Lalitha Kumari, W/o Alla Ratna Reddy, D.No.4-5-29/25C, 3/5, Vidya Nagar, Beside Little Flower School, Guntur-522007.

Whereas in execution of Recovery Certificate dated 13.06.2023 in O.A.No.557 of 2018 for Rs.2,62,21,090.88 Ps. with future interest @15.30% p.a. with monthly rests minus Rs.2,63,019/- recovered by the bank (i.e.Rs.453/- paid on 31.12.2018; Rs.2,492/- paid on 31.12.2018 and Rs.2,60,074/- paid on 05.04.2019) from 10.04.2018 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-A: All that part and parcel of land admeasuring Ac 1-00 cents covered by D.no.48, situated at Pothur Village and grampanchayat, Guntur New Municipal corporation limits, Pothur Grampanchayat, Nallapadu Sub District, Guntur District, bounded by: East : Land belongs to Chimata Koteswara Rao, South: Land belongs to Ponnaganti Venkayamma, West: Govt. Road, North: Land belongs to Kaneeganti Sambaiah.

SCHEDULE-B: As per the Partition Deed Defendant no.2 has got D schedule properties: Item No. 1: All that part and parcel land measuring to an extent of 3485 sq.yds., covered by D.No.564, situated at Perecharla Village and grampanchayat, Nallapadu Sub-Division, Guntur District, bounded by: East: Donka Boundary, South Land belongs to Purakond S.No.581, West: Land belongs to Gajula Vasantha, North Partitioned to Alla Bapireddy. **Item No. 2:** All that part and parcel land measuring to an extent of 151 1/2 sq.yds., covered by D.No.365/B situated at Pedapalakaluru Village and grampanchayat, New Guntur Municipal Corporation, Pedapalakaluri grampanchayat area, Nallapadu SRO, Guntur District and bounded by: East: 30 feet wide road, South: Land belongs to Manne Nageswara Rao, West: Land belongs to Vanga Subbareddy, North: Others land.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 29th May, 2024)

(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.338 of 2020 in OA No.729 of 2019
Canara Bank, SME Branch, Patamata, Vijayawada
Versus
M/s. Anu and Abhi Mini Theatres & others

To
(CD-1) M/s. Anu and Abhi Mini Theatres, represented by Y.Krishna Kumari, W/o. Late Ramakrishna, #31-16A, Petrol Bunk Road, Nandigama Village, Krishna District.
(CD-2) Smt.Y.Krishna Kumara, W/o. Late Ramakrishna, #21-66, Nandigama Village, Krishna District.
(CD-3) Miss Y. Anusha, D/o. Late Ramakrishna, Residing at 31-16A, Petrol Bunk Road, Nandigama Village, Krishna District.
(CD-4) Mr.Y. Avinash Yadav, S/o. Late Ramakrishna, Residing at 31-16A, Petrol Bunk Road, Nandigama Village, Krishna District.
(CD-5) Smt.Y.Govardhanamma, W/o. Late Saidulu, Residing at 31-16A, Petrol Bunk Road, Nandigama Village, Krishna District.

Whereas in execution of Recovery Certificate dated 01.08.2022 in O.A. No.729/2019 for **Rs.2,55,65,963.47 ps.** [Rs.1,26,95,520.47 ps in Term Loan-1 @11.40% p.a with monthly rests and Rs.1,28,70,443/- in Term Loan-2 @ 13.65% p.a with monthly rests] along with 2% penal interest p.a with monthly rests from 18.07.2019 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-B: Item No.1: All that part and parcel of the property consisting of site admeasuring 968 square yards there in RCC roof stilt floor parking area along with ground and first floor cinema theatres in plot No.31-16A at R.S.No.514/1A37 bearing door no.31-16/A, Makka Nagar, Nandigama, Krishna District, standing in the name of late Yalagala Rama Krishna including machinery equipment inside property like sound proof fiber tech sheets, wall cloth pasting, floor mats, wood works, chairs, digital equipments, air conditions and other equipments and bounded by: North: Property of T.Narasimha Rao, East : Panchayat Road, South: Property of B.Veeraiah,West: Panchayat Road.
Item No.2: All that part and parcel of the property consisting of site admeasuring 26 square yards there in RCC roof ground floor and first floor commercial building door no.21-66A at R.S. No.522/3, Nandigama, Krishna District, standing in the name of Late Yalagala Rama Krishna and bounded by: North: Road, East:Property of T. Nagamma, South: Bazaar, West: Property of K.Ramulamma
Item No.3: Agricultural Dry Lands admeasuring total extent of Ac.3.32 cents situated at R.S. No.29/2 (Ac 2.16 cents) & R.S. No.29/3A (Ac.1.16 cents), Nandigama Sub Registry, Konayapalem Village, Chandarlapadu Mandal, Krishna District. bounded by: North: Pentyala Srinivasa Rao, East: Yarlagadda Hanumanta Rao, South: Kamasani Valaraju, West: Neerukonda Krishna Rao.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 29th May, 2024)

(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

AXIS BANK LTD

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి శ్రీ టవర్స్, 30-22-79, 1వ అంతస్తు, కొల్లిపర శ్రీరాములు వీధి, ఎస్‌బిఐ బ్యాంక్ పక్కన, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ-520002.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) **సెక్షన్ 13(2) కింద)**

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలందరికీ తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీపై ప్రొసీడింగ్‌లను బ్యాంకు ప్రారంభించింది మరియు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన తేదీలలో రిజిస్టర్డ్ పోస్ట్ ఎక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీకు పంపబడిన డిమాండ్ నోటీసులు మీకు చేరకుండానే బ్యాంకుకు తిరిగి వచ్చినవి. ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు దిగువ పేర్కొన్న రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరందరూ ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో వడ్డీ & ఖర్చులతో దీని బకాయిలను రాబట్టుటకు దిగువ పేర్కొన్న సెక్యూరిటీ ఎన్‌ఫోర్సింగ్ ద్వారా చట్టంలోని సెక్షన్ 13యొక్క సబ్-సెక్షన్ (4) కింద అధికారాలను వినియోగించుకోవడం ద్వారా మీ అందరిపై బ్యాంకు చర్య తీసుకుంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఖాతా నాన్ పర్ఫార్మింగ్ అసెట్‌గా వర్గీకరించబడింది, బ్యాంక్‌కు అందుబాటులో ఉన్న ఏ ఇతర నివారణకు పక్షపాతం లేకుండా నోటీసు మీ అందరికీ పంపబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు పై పేర్కొన్న రుణాన్ని తిరిగి చెల్లించడానికి హామీగా, మీరందరూ రుణ ఒప్పందాన్ని అమలు చేసారు మరియు క్రింద వివరించిన ఆస్తి యొక్క టైటిల్ డీడ్‌లను డిపాజిట్ చేయడం ద్వారా ఈక్విటబుల్ తాకట్టును కూడా సృష్టించారు: మేము సెక్యూరిటైజేషన్ చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీ దృష్టికి తీసుకురాడమేమనగా సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం లేదా బదిలీకి నిర్ణయించిన తేదీకీ ముందుగా ఏదేని సమయానికి మీరు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలను చెల్లించినట్లయితే, సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం లేదా బదిలీకి తదుపరి ఏలాంటి చర్యలు తీసుకోబడవు.

క్ర.సం.01: Ref No. AXIS/AP-13(2)/23-24/WC100; **జంగ్రాజుపల్లి శ్రీనివాసరావు (రుణగ్రహీత),** 13 7 కరణం గరిజోట, రామాపురం కాలనీఎదురుగా, పోరంకి సిటీ, పోరంకి విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137, **అలాగే శాశ్వత చిరునామా:** 7 5 పునూరు పునూరు ప్రకాశం జిల్లా, 7 5 పునూరు పునూరు ప్రకాశం జిల్లా, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523169, **అలాగే పనిచేయు చిరునామా:** 137 కరణం గరితోట, రామపురం కాలనీ ఎదురుగా, సిటీ, పోరంకి విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-521137, **భోగాడి శ్రీనివాస రావు (హామీదారు):** 136 భావ దేవర పల్లె, మగాయలంక భవదేవర పల్లె, సిటీ నాగాయలంక కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521120. **డిమాండ్ నోటీసు తేదీ: 30.10.2023, రుణ ఖాతా నెంబరు:** AUR006907782695, **ఎన్‌పిఏ తేదీ: 08-09-2023 బాకీపడిన మొత్తం: రూ.11,16,418/- (రూపాయలు పదకొండు లక్షల పదహారువేల నాలుడువందల పద్దెనిమిది మాత్రమే)** చెల్లింపుతేది వరకు ఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరి వడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:** MAHINDRA & MAHINDRA- MAHINDRA CAT C-SCORPIO, Reg No: AP39QP2004, Engine No: XMN4D16183, Chassis No: MA1TA2XM2N2D41777.

క్ర.సం.02: Ref No.AXIS/AP-13(2)/23-24/WC15; **శివనాగ ఠాగూర్ ముకాల (రుణగ్రహీత),** ఇంటి నెం.492, హైటెక్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ దగ్గర, ఎంఎస్‌డబ్ల్యు కాలేజీకి ఎదురుగా, చార్గావ్ మోర్వా, చంద్రపూర్, మహారాష్ట్ర-442406, **అలాగే శాశ్వత చిరునామా:** ఇంటి నెం.492, హైటెక్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ దగ్గర, ఎంఎస్‌డబ్ల్యు కాలేజీకి ఎదురుగా, చార్గావ్ మోర్వా, చంద్రపూర్, మహారాష్ట్ర-442406, **అలాగే పనిచేయు చిరునామా:** అడ్వాక్ట్ డోర్ నెం. 3 98 బంటుమిల్లి రోడ్ పూర్ణిమ థియేటర్ దగ్గర పెయ్యేరుసిటీ ముదినేపల్లి, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521325. **డిమాండ్ నోటీసు తేదీ: 30-10-2023, రుణ ఖాతా నెంబరు:** UCR006906980705, **ఎన్‌పిఏ తేదీ: 08-08-2023, బాకీపడిన మొత్తం: రూ.11,07,964/- (రూపాయలు పదకొండు లక్షల ఏడువేల తొమ్మిదివందల అరవైనాలుగు మాత్రమే)** చెల్లింపు తేది వరకు ఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరివడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:** MARUTI- MARUTI CAT C-VITARA BREZZA, Reg No: AP39BM0909, Engine No:D13A5816965, Chassis No: MA3NYFB1SKD533913.

క్ర.సం.04: Ref No.AXIS/AP-13(2)/23-24/WC1732; **కోయి వెంకట కిరణ్ కుమార్ (రుణగ్రహీత)** శ్రీ సాయి విహార్ డోర్ నంబర్ 1 53, జానపాడు గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522413, ఫోన్:7382876666, **అలాగే పనిచేయు చిరునామా:** కోయి వెంకట కిరణ్ కుమార్, నడికుడి గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్ 522414. **డిమాండ్ నోటీసు తేదీ: 21-11-2023, రుణ ఖాతా నెంబరు:** UCR006907043319, **ఎన్‌పిఏ తేదీ: 08-09-2023, బాకీపడిన మొత్తం: రూ.12,44,879/- (రూపాయలు పన్నెండు లక్షల నలబైనాలుగువేల ఎనిమిదివందల డెబ్బైతొమ్మిది మాత్రమే)** చెల్లింపు తేది వరకు ఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరివడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:** TATA, TATA CAT C-NEXON, Reg No:AP39AA8989, Engine No: 15CRAILO1BPYWO5513, Chassis No: MAT627162KLB07396.

క్ర.సం.05: Ref No. AXIS/AP-13(2)/23-24/WC1774; **ఆకుల మహేశ్వరి (రుణగ్రహీత)** కెరాఫ్ అకుల అభిషేక్, 1-3-28/ఏ, ఫ్లాట్ నెం.102 మౌర్య సిటీ హోమ్స్, పలకలూరు మెయిన్ రోడ్ , ప్రస్తుత కరెంట్ ఆఫీసు ఎదురుగా, గుజ్జనగుండ్ల, గుంటూర, ఆంధ్ర ప్రదేశ్-522006, ఫోన్: 9848302221. **సహ-రుణగ్రహీత: అకుల అభిషేక్** కెరాఫ్ అకులా పురుషోత్తం, 1-3-28/ఏ, ఫ్లాట్ నెం.102 మౌర్య సిటీ హోమ్స్, పలకలూరు మెయిన్ రోడ్ , ప్రస్తుత కరెంట్ ఆఫీసు ఎదురుగా, గుజ్జనగుండ్ల, గుంటూర, ఆంధ్ర ప్రదేశ్-522006, ఫోన్: 8465910023. **డిమాండ్ నోటీసు తేదీ: 21-11-2023, రుణ ఖాతా నెంబరు:** UCR006908144921, **ఎన్‌పిఏ తేదీ:29-09-2023, బాకీపడిన మొత్తం: రూ.17,68,348/- (రూపాయలు పదిహేడు లక్షల అరవైఎనిమిదివేల మూడువందల ఎనబైఎనిమిది మాత్రమే)** చెల్లింపు తేది వరకు ఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరివడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:**THYUNDAI, HYUNDAI CAT C-CRETA, Reg No: AP39GA4554, Engine No: G4FLLV056367, Chassis No: MALPC812LLM065813.

క్ర.సం.09: Ref No. AXIS/AP-13(2)/23-24/CG19988; **లంకే అన్వేష్ వర్మ (రుణగ్రహీత)**, ఎఫ్ఎఫ్ 8 సాయిరాం ప్రియా ఎన్‌క్లేవ్., ఉండవల్లి సెంటర్, అయ్యప్పస్వామి టెంపుల్ ఎదురుగా, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522501, ఫోన్: 9154460777. **పనిచేయు చిరునామా:** లంకే అన్వేష్ వర్మ కల్లిడుస్‌క్లౌడ్ ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ నెం.12బి మెయిన్ స్పేస్‌మెండ్ స్పేస్‌రోడ్ విఠల్‌రావ నగర్, హైదరాబాద్, తెలంగాణ-500081, ఫోన్: 9154460787. **డిమాండ్ నోటీసు తేదీ:20-02-2024, రుణ ఖాతా నెంబరు:**AUR006908330192, **ఎన్‌పిఏ తేదీ: 03-01-2024, బాకీపడిన మొత్తం: రూ.14,63,749/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవైఏడువేల ఏడువందల నలబైతొమ్మిది మాత్రమే)** చెల్లింపు తేది వరకుఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరివడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:** MAHINDRA & MAHINDRA - MAHINDRA CAT C - THAR LX MT HT D, Reg No: AP39RU0002, Engine No: YKN4K58001, Chassis No: MAIUJ4YK2N2K14948.

క్ర.సం.12: Ref No. AXIS/AP-13(2)/23-24/WC22159; **వెన్నా దుర్గారావు (రుణగ్రహీత)** బ్లాక్ 8, ఫ్లాట్ నెం.22 వెల్లంపల్లి శ్రీనివాస్ నగర్, హెచ్‌బీ కాలనీ భవానీపురం, విజయవాడ,ఆంధ్ర ప్రదేశ్-520012, ఫోన్: 9494417773, **పనిచేయు చిరునామా:** వెన్నా దుర్గారావు, శ్రీసాయి బాలాజీ ప్లాస్టిక్స్, జి ఫ్లోర్, డి.నెం.25-49-3, కబేల రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520012, **సహ-రుణగ్రహీత: వెన్నా మారుతీ రామ,** బ్లాక్ 8, ఫ్లాట్ నెం.22 వెల్లంపల్లి శ్రీనివాస్ నగర్, హెచ్‌బీ కాలనీ భవానీపురం, విజయవాడ,ఆంధ్ర ప్రదేశ్-520012, ఫోన్: 7794808512. **డిమాండ్ నోటీసు తేదీ:30-03-2024, రుణ ఖాతా నెంబరు:** UCR006908045317, **ఎన్‌పిఏ తేదీ: 29-02-2024, బాకీపడిన మొత్తం: రూ.16,51,982/- (రూపాయలు పద్నాలుగు లక్షల అరవైఏడువేల ఏడువందల నలబైతొమ్మిది మాత్రమే)** చెల్లింపు తేది వరకుఒప్పంద వడ్డీ రేటుతో పాటు దానిపై తదుపరివడ్డీతోసహా. **అసెట్ వివరాలు: వాహనం:** HYUNDAICAT C-HYUNDAI CRETA, Reg No: AP39FD8888, Engine No: D4FALM020728, Chassis No: MALPC813LLM027339.

తేదీ: 30.05.2024
స్థలం: విజయవాడ

సం/- అధీకృత అధికారి
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సిఐఎన్:యు65923కె2010పిఐసి039179

రిజిస్టర్డు ఆఫీసు: 4/470ఎ (పాత)డబ్ల్యు/638ఎ(కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567.
కార్పొరేట్ ఆఫీసు: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ-వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నం.**022-66211000, **వెబ్‌సైట్: www.manappuramhomefin.com**

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ దీని రిజిస్టర్డు ఆఫీసు: 4/470ఎ (పాత)డబ్ల్యు/638ఎ(కొత్త) మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567 వద్ద మరియు ఇండియాలోని వివిధ ప్రాంతాలలో దీని బ్రాంచీలు (ఎంఎహెచ్‌ఓఎఫ్‌ఐఎన్"గా పేర్కొనబడును) కలిగియుండి కంపెనీల చట్టం, 1956 క్రింద రిజిస్టరైన కంపెనీ మరియు ఒక ఆర్థిక సంస్థ యొక్క అధీకృత అధికారిగా, భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ వారిచే జారీచేయబడిన తేదీ: 18 డిసెంబర్, 2015 నాటి నోటిఫికేషన్ నం. ఎస్.ఓ. 3466(ఇ)తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి చట్టంగా పేర్కొనబడుతుంది) యొక్క సెక్షన్ 2 యొక్క సబ్-సెక్షన్ (1) యొక్క క్లాజ్ (ఎం) యొక్క సబ్-క్లాజ్(4) భావంతో ఒక ఆర్థిక సంస్థ, నిర్మాణం మరియు/లేదా డ్వెల్లింగ్ యూనిట్స్ కొనుగోలు కొరకు అడ్వాన్సింగ్ రుణాల వ్యాపారంచేపట్టుట మరియు ఏదైతే రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు కాలం నం.2లో పేర్కొనబడినట్లు దిగువ పేర్కొన్న చార్జ్‌ను ఎంఎహెచ్‌ఓ ఫైనాన్స్ నుండి రుణం పొందియున్నారు మరియు ఏదైతే ఎంఎహెచ్‌ఓ ఫైనాన్స్ అనునది సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, సార్ఫసీ యాక్ట్ క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 2తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ పేర్కొన్నట్లు రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను ఆహ్వానిస్తూ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా దానిపై వడ్డీతోసహా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. కాని నోటీసులు వివిధ కారణాలతో వారిలో కొందరికి చేరలేదు. దీనికి అదనంగా దిగువ రుణభారాలతో సదరు రుణగ్రహీతల సమాచారం నిమిత్తం సదరు రుణగ్రహీతలుకు ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నంబరు/బ్రాంచి	ఏదైతే క్రెడిట్‌చేయాల్సినదాని కొరకు సెక్యూర్డ్ అసెట్ వివరణ	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ& బకాయి మొత్తాలు
1	తెలగమల్లి మేరి తెలగమల్లి విజయ్ కుమార్ తెలగమల్లి రవితేజ /యంఎల్‌ఎపి0031002435/ విజయవాడ	ఆర్.ఎస్. నం. 43/14, వార్డు నెం. 3-113, డోర్ నం. 2/130/ఎ, కిలేశ్వరపురం, జూపూడి గ్రామ పంచాయతీ, ఇబ్రహీంపట్నం మండలం, సిఎస్‌ఐ చర్చి దగ్గర, ఇబ్రహీంపట్నం, పి.ఓ. ఇబ్రహీంపట్నం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521456	16-05-2024	20-05-2024 & Rs. 4,67,221/-
2	సోమ సత్యవతి సోమ ధనమూర్తి /యంఎల్‌ఎపి0031001921/ విజయవాడ	ఆర్.ఎస్. నెం. 342, ఇంటి నెం. 8-151, అసిస్ట్ నెం. 1551, జుజ్జూరు గ్రామం, జుజ్జూరు గ్రామ పంచాయతీ, వీర్లపాడు మండలం, చర్చి దగ్గర, వీరుళ్లపాడు, కంచికచెర్ల సబ్ రిజిస్ట్రీ, పి.ఓ. జుజ్జూరు, జిల్లా-కృష్ణా, ఆంధ్రప్రదేశ్, పిన్: 521181	16-05-2024	20-05-2024 & Rs. 4,30,186/-

ఇందు పై పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ప్రకటన ఇస్తూ, ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజుల్లోగా సదరు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పై ఇందు పై చూపినట్లుగా పూర్తి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా వారికి తెలియజేయబడుచున్నది. ఏదైతే సదరు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత ద్వారా తదుపరి వడ్డీతో పాటు పూర్తి బకాయి మొత్తాలను చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, ఎంఎహెచ్‌ఓ ఫైనాన్స్ పై వివరించినట్లు ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ కొరకు సెక్షన్ 13(4) క్రింద తగిన చర్యలు తీసుకొంటాయి, చట్టం మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ క్రింద సిఫారసుచేసినట్లుగా ఇతర విధానాల ద్వారా కూడా నోటీసు వారికి అందే విధంగా చర్యలు తీసుకోబడుతుంది. మీ దృష్టికి తేవడమేమనగా, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(8)లో వివరించినట్లుగా అమ్మకం రూపేనా ట్రాన్స్‌ఫర్ కొరకు బహిరంగ వేలం లేదా ప్రైవేట్ ట్రీటీ కొరకు నోటీసు ప్రచురణ తేదీకి ముందే ఏ సమయమునైనా, ఎంఎహెచ్‌ఓ ఫైనాన్స్ ద్వారా వెచ్చించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోపాటు పూర్తి బకాయి మొత్తాలను చెల్లించి సదరు తాకట్టు ఆస్తులను విడిపించుకోగలరని గమనించ వలసిందిగా మీ దృష్టికి తేవడమైనది.

అమ్మకం, లీజు లేదా ఏదేని ఇతర విధానాల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు జరుపుట లేదా బదిలీచేయుట నుండి మీరు సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్-13(13) యొక్క నియమాల ద్వారా నిషేదింపబడినారని దయచేసి గమనించగలరు.

తేదీ: 31 మే, 2024
ప్రదేశం: ఆం.ప్ర.

సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఏదైతే,

క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినకారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకులోబడి ఉంటుందని తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ భౌతికంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేదీ/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కూసంపూడి రఘు వర్మ/ కూసంపూడి సత్యనారాయణ రాజు/ LBVJW00006338091/ LBVJW00006497081	కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, మద్దూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ లోని సర్వే నెం. 106/2లోని గ్రామ డోర్ నెం.2-52లోని 1694 చ.గ.లకుగాను 56చ.గ.లు లేదా 47.21 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతో 1250చ.అ.ల (ఉమ్మడి ఏరియా మరియు పార్కింగ్‌తోకలిపి)ప్లింత్ ఏరియాతో "శ్రీ షీర్డి సాయి హైట్" యొక్క 4వ అంతస్తులోని ఫ్లాట్ నెం.504 మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా (1250 చ.అ.ల విస్తీర్ణపు ఏరియా: సరిహద్దులు: ఉత్తరం: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై మరియు లిఫ్ట్, తూర్పు: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్ / భౌతిక స్వాధీనతా తేది: 28-05-2024	16/09/2023 Rs. 31,55,206/-	విజయవాడ

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)ను బాకీ మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: మే 31, 2024
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

VISTAAR FINANCE

విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నం.59&60-23, 22వ క్రాస్, 29వ మెయిన్, బిటిఎం లేఔట్ స్టేజి2, బెంగలూరు-560076.
బ్రాంచి ఆఫీసు: డోర్ నం.23బి-5-3, ఎదరవారి వీధి, రామచంద్ర రావు పేట, ఏలూరు-534002,
జిల్లా: పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8&9తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/తాకట్టుదారులకు/హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, ఏదైతే SARFAESI యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింది నోటీసు అనుసరించి ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8&9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని మరియు SARFAESI యాక్ట్ 2002 క్రింద **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే **స్వాధీనం చేసుకోబడినవి.** సెక్యూర్డ్ అసెట్స్ **"ఎక్కడ ఏది ఎలాఉన్నది & అక్కడ అది అలాగే ప్రాతిపదికన" 20-06-2024న** ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది. ఇందుమూలంగా సర్వజనులకు తెలియజేయ బడుచున్నది ఏమనగా, వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net వద్ద ఇవ్వబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా బహిరంగంగా నిర్వహించబడుతుంది.

1. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, తాకట్టుదారు పేరు, 2. ఖాతా నెంబరు	ఆస్తి/ ఆస్తుల వివరణ	ఎ) డిమాండ్ నోటీసు తేది బి) స్వాధీనతా తేది సి) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు	1) రిజర్వు ధర, 2) ధరావత్తు (ఇఎండి) 3) బిడ్ పెంపుదల మొత్తాలు	ఎ) ఇ-వేలం తేది& సమయం బి) ధరావత్తు దాఖలు చేయుటకు చివరితేది సి) ఆస్తిని పరిశీలించు తేది& సమయం
1) శ్రీ శ్రీనివాసరావు దొంతు 2) శ్రీమతి లిస్సీ దోంతు ఖాతా నెంబరు 0187SBML00578	కృష్ణా రిజిస్ట్రేషన్ జిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ముసునూరు తాలూకా, గుల్లపూడి గ్రామం, ఆర్ఎస్ నెం.377/ 8లోని 242.0.0 చదరపు గజాల విస్తీర్ణంలో ఆస్బెస్టాస్ పైకప్పు ఇంటికి సంబంధించిన స్థిరాస్తి మొత్తం భాగం మరియు ఉత్తరాన కొలుసు నాగేశ్వరరావు సరిహద్దులు: ఉత్తరం: కొలుసు నాగేశ్వర రావు, దక్షిణం: ఆర్& బి రోడ్, తూర్పు: సూరపనేని ప్రభాకర్ రావు సైట్, పడమర: పల్లి రామయ్య సైట్.	ఎ) డిమాండ్ నోటీసు తేది.14-02-2023 బి) లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 11-05-2023 సి) డిమాండు నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు: **రూ.20,82,452/-** డి) స్వాధీనతా:భౌతికంగా	ఎ) రిజర్వు ధర: రూ.75,00,000/- బి) ధరావత్తు (ఇఎండి): రూ.75,000/- సి) బిడ్డు పెంపుదల మొత్తాలు: రూ.5,000/-	ఇ-వేలం తేది& సమయం: 20.06.2024న ఉ.11.30 గం.ల నుండి మ.12.30. గం.ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో) కెవైసితో ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది 19-06-2024 సా.5:00గం.ల వరకు. పరిశీలించు తేది మరియు సమయం: 08-05-2024 & 12-06-2024 ఉ.11:00గం.ల నుండి సా.4:00 గం.ల మధ్య

1) పాల్గొనుటలో ఆసక్తిగల బిడ్డరుదారులందరూ వెబ్‌సైట్: https://sarfaesi.auctiontiger.net & www.vistaarfinance.com ను దర్శించవలసిందిగా కోరబడుచున్నది. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ శిక్షణ కొరకు సంప్రదించండి: **మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్; సంప్రదించండి: శ్రీ రామ్ శర్మ, సంప్రదించాల్సిన నెంబరు: 8000023297/ 079-618136803. ఇ-మెయిల్ ఐడి:** ramprasad@auctiontiger.net, support@auctiontiger.net
2) ఇ-వేలంలో పాల్గొనుటలోని నియమాలు& నిబంధనల పై తదుపరివివరాల కొరకు దయచేసి దర్శించండి: https://sarfaesi.auctiontiger.net & www.vistaa rfinance.com
3) రుణ భారాలు: అధీకృత అధికారికి తెలిసినంత వరకు రుణభారాలు లేవు. బిడ్డరుదారులు వారి స్వంత ఏర్పాట్లను చేసుకోవలసిందిగా కోరబడుచున్నది.
4) ధరావత్తును **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఖాతా నెం.915030002126946, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: యుటిఐబి0005141** యొక్క క్రెడిట్‌కు దాఖలు చేయవలెను.
5) సందేహాలు, ఆస్తి పరిశీలన మరియు తదుపరి వివరాల కొరకు, దయచేసి **విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క సంబంధిత అధికారి- **శ్రీ రమేష్ కుందకర్ల (మొబైల్ నెం.957338575)** వారిని సంప్రదించవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్-2002 యొక్క రూల్ 8(6) & 9(1) క్రింద ఈ నోటీసు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తాకట్టుదారులు/ హామీదారులకు 15 రోజుల నోటీసుగా కూడా భావించవచ్చును.

తేది: 31.05.2024, ప్రదేశం: ఏలూరు
సం/- అధీకృత అధికారి, విస్తార్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిసుల బిజినెస్ పార్క్, గణపత్రావ్ కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచి ఆఫీసు: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.: 54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & రూల్ 9(1)తో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/లేదా సహ-రుణగ్రహీత, లేదా ప్రత్యేచించి వారి చట్టబద్ధ/ప్రతినిధులు (రుణగ్రహీతలు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడినవి. వాటిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచేత స్వాధీనంచేసుకోబడినవి. దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బకాయి మొత్తాలను రికవరీచేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" మరియు "రీకోర్స్ లేకుండా"** ప్రాతిపదికన **19.06.2024న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకం యొక్క ఏదేని వాయిదా/ అమ్మకం కొనసాగింపలేకపోవుట యొక్క గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి **సదరు 19.06.2024న మ॥ 2.00గం.లకు ఇ-వేలం** ద్వారా విక్రయించబడుతుంది. **ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు యొక్క డిమాండ్ డ్రాఫ్టు కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 18.06.2024న లేదా ముందుగా సా॥ 5.00గం.లలోగా బ్రాంచి చిరునామా: 'టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నం.54-15-4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లేరియా, శ్రీనివాస బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలుచేయవలెను.** సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి యొక్క అమ్మకం అనునది ఇందు క్రింద వివరించిన సంక్షిప్త వివరాల ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే షరతు"పై విక్రయించబడుతుంది.

క్ర. సం	రుణ ఖాతా నం. మరియు బ్రాంచి	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తాలు	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా విధానం
8.	9733449	శ్రీ చిరంజీవి ఆత్మం, శ్రీమతి ఆత్యం మాధవి	రూ.40,65,711/- (రూపాయలు నలభై లక్షల అరవై ఐదు వేల ఏడు వందల పదకొండు మాత్రమే) & 13.07.2021.	రూ.62,20,000/- (రూపాయలు అరవై రెండు లక్షల ఇరువై వేలు మాత్రమే)	రూ.6,22,000/- (రూపాయలు ఆరు లక్షల ఇరువై రెండు వేలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ నందిగామ, నందిగామ మండలం, నందిగామ గ్రామం, రెవెన్యూ వార్డు నం.14, డోర్ నం.14-12, అసెస్మెంట్ నం.1145007598 గల ఆర్.ఎస్.నం.522/3 లోగల గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు కలిగియున్న ఆర్‌సిసి భవనముతోపాటు 97.50చ.గ.లు లేదా 81.522చ.మీ.లు మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** షేక్ ఖాదర్ మస్తాన్ ఆస్తి (ఆంధ్రా జెవలరీ), **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కె. కోటేశ్వర రావు ఆస్తి, **దక్షిణం:** షేక్ ఖాదర్ మస్తాన్ ఆస్తి (ఆంధ్రా జెవలరీ).						
9.	10382816	శ్రీమతి భూలక్ష్మి సంద్రు, శ్రీ రామాంజనేయ	రూ.16,48,637/- (రూపాయలు పదహారు లక్షల నలభై ఎనిమిది వేల ఆరు వందల ముప్పై ఏడు)& 27.10.2023	రూ.25,00,000/- (రూపాయలు ఇరువై ఐదు లక్షలు మాత్రమే).	రూ.2,50,000/- (రూపాయలు రెండు లక్షల యాభై వేలు మాత్రమే)	భౌతికం
స్థిరాస్తి వివరణ: రిజిస్టర్డు సేల్ డీడ్ నం.15596/2018 ఆధారంగా శ్రీమతి సంద్రు భూలక్ష్మి పేరున ఉన్న గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి-522503, మంగళగిరి మండలం, నావులూరు గ్రామం& గ్రామపంచాయతి వద్ద సర్వే నం.777/4, డోర్ నం.4-486లో 332.5చ.గ.ల సైటునకుగాను 166చ.గ.లు లేదా 138.7చ.మీ.ల విస్తీర్ణంతో ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** బి. కృష్ణా రెడ్డి 67అ.లు, **పడమర:** సరకు మదన్‌కుమార్ ల్యాండ్ 66అ.లు, **ఉత్తరం:** లేఔట్ రోడ్, 22.5అ.లు, **దక్షిణం:** డొంక రోడ్, 22.5అ.లు.						

వేలం వద్ద వ్యక్తిగతంగా వారి బిడ్స్‌ను దాఖలుచేయవలసిందిగా సర్వజనులను ఆహ్వానింపబడుచున్నది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోగా తదుపరి వడ్డీతో బకాయి మొత్తాలను చెల్లించుటకు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలుకు ఇది చివరి అవకాశం ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడుతుంది. పై చెప్పినట్లు బకాయి మొత్తాలును వడ్డీ, ఖర్చులు (అమ్మకపు ధరతో కలిపి) అధీకృత అధికారికి చెల్లించిన లేదా వేలం తేదీకి ముందు రుజువుతో అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలుతో సంతృప్తిచెందిన టెండరు నిలిపివేయబడుతుంది.

ఈ అమ్మకంతో సంబంధించి ప్రదర్శించుటకు ఎవరినీ డ్యూటీలో పెట్టబడదు మరియు ఏదేని ఆఫర్‌ను స్వీకరించబడదు, విక్రయించబడు స్థిరాస్తి అమ్మకంలో ఆసక్తి కనబరచరు.

అమ్మకం అనునది, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో ప్రచురించిన షరతులు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన ఉంటుంది.

గమనిక: ఆస్తుల ఇ-వేలం పోర్టల్ http://bankauctions.in/ ద్వారా 19.06.2024న మ॥ 2.00గం.ల నుండి మ॥ 3.00గం.ల మధ్య ప్రతిసారి 10నిమిషాల అపరిమిత పొడిగింపుతో చేపట్టబడుతుంది.

నియమాలు& షరతులు: 1. ఇందు దిగువ షెడ్యూలులో చూపిన వివరాలు క్రింది సంతకందారుకు తెలిసినంత వరకు చూపబడినవి, కాని ఈ ప్రకటనలో ఏవేని తప్పులు, లోపాలకు క్రింది సంతకందారు జవాబు దారు కారు. బిడ్ మొత్తం లేదా బిడ్డరుగా, ఏవేని వివేదాలు ఉత్పన్నమైనచో, అధీకృత అధికారి నిర్ణయం మేరకు స్థిరాస్తిని తిరిగి వేలం వేయబడుతుంది. **2. స్థిరాస్తిని రిజర్వు ధర కంటే తక్కువ ధరకు విక్రయించబడదు. 3.** బిడ్ పెంపుదల మొత్తాలు రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే). **4.** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నింటితోపాటు **బ్రాంచి చిరునామా వద్ద చెల్లుబాటగునట్లు "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్టు** రూపేనా పై పేర్కొన్న ధరావత్తును కలిగియుండవలెను. గెలుపొందని బిడ్డరుదారులకు వేలం ముగిసిన తరువాత డిమాండ్ డ్రాఫ్టు తిరిగి ఇచ్చివేయబడుతుంది. ధరావత్తు చెల్లింపులను ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా చెల్లించుట కొరకు, దయచేసి అధీకృత అధికారిని సంప్రదించగలరు. **5.** గరిష్ట బిడ్డరుదారున్ని గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడుతుంది, ఎప్పటికీ వారు చట్టబద్ధంగా బిడ్ వేయుటకు అర్హత కలిగియుండవలెను మరియు బిడ్ వేసిన విలువ రిజర్వు ధర కంటే అధికంగా ఉండవలెను. గరిష్ట ధర పలికిన ఆఫర్‌ను ఆమోదించుట అనునది అధీకృత అధికారి అభిప్రాయం మేరకు ఉంటుంది. **6.** రికార్డు అయిన కారణాల కొరకు, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపివేయు/కొనసాగింపులేకపోవుట జరుగుతుంది. **7. స్థిరాస్తిని ముందస్తు అనుమతితో 11.06.2024న ఉ॥ 11గం.ల నుండి సా॥ 5.00గం.ల మధ్య చేపట్టవచ్చును. 8.** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వెంటనే, 24గం.ల్లోగా గెలుపొందిన బిడ్డరుదారు కొనుగోలుచేసిన మొత్తాలలో ధరావత్తు కలిపి, ఇరువై-ఐదు శాతంను అధీకృత అధికారికి డిపాజిట్‌చేయవలెను, మరియు డిఫాల్టి విషయంలో ఆస్తి అమ్మకం రద్దుచేసి, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా విక్రయించబడుతుంది. **9.** పై విధంగా మొదటి చెల్లింపులు చేసి, తరువాత, కొనుగోలుచేసిన మొత్తాలలో మిగతా బ్యాలెన్స్ మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించిన తేది నుండి 15 రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి చెల్లించవలసి ఉంటుంది. అట్టి 15వ రోజున ప్రత్యేకంగా ఆదివారం లేదా ఇతర సెలవుదినమేర్పడినచో, 15వ రోజుకు మరుసటి పనిదినమున పరిగణించవలెను. **10.** పై పేర్కొన్న కాలవ్యవధి లోగా చెల్లింపులుచేయుటలో విఫలం చెందినచో, ఆస్తిని తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం జరుపబడుతుంది. ధరావత్తుతో కలిపి డిపాజిట్‌చేసిన మొత్తాలు **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**చేత జప్తుచేయబడుతుంది మరియు డిఫాల్టిచెందిన కొనుగోలుదారు ఆస్తిపై అన్ని క్లెయింలను వదులుకుంటారు. **11.** ఏవేని రుణభారాల వివరాలు, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు తెలిసినంత వరకు తెలియజేయబడినవి: పై పట్టిక ప్రకారం క్లెయింలు, తెలిసినవి పేర్కొనుట జరిగింది, ఆసక్తిగల బిడ్డరుదారు ఆస్తి పన్ను, విద్యుత్తు చార్జీలు మొ॥వాటితో చట్టబద్ధంగా చెల్లించాల్సిన ఏరియర్స్‌తోసహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి వారు స్వతంత్ర విచారణను జరుపుకోవలెను. **12.** ఏదేని ఇతర వివరాలు లేదా ఇ-వేలం ద్వారా ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు సర్వీస్ ప్రొవైడర్, **మెసర్స్ 4క్లోజర్, బ్లాక్ నం.605-ఎ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038 వారిని దీని కొ-ఆర్డినేటర్స్ శ్రీ అర్జిత్ కుమార్ దాస్, 8142000725, 8142000066, 8142000062, ఇ-మెయిల్: arijit@bankauctions.in మరియు ఇ-మెయిల్: info@bankauctions.in లేదా మనీష్ బన్సల్, ఇ-మెయిల్ ఐడి: Manish.Bansal@tatacapital.com అధీకృత అధికారి, మొబైల్ నం.8588983696 పై సంప్రదించవచ్చును. మీ సందేహాలను వాట్సఆప్ నంబరు-9999078669 పై దయచేసి పంపగలరు. 13.** 1% టిడిఎస్ వర్తించబడుతుంది మరియు గరిష్టంగా ప్రకటించిన బిడ్ మొత్తం పై గరిష్ట బిడ్డరుదారుచే చెల్లించవలెను. యజమాని/రుణగ్రహీతల పాన్‌లో గరిష్ట బిడ్డరుదారుచే డిపాజిట్‌చేయవలసి ఉంటుంది మరియు చాలాను యొక్క కాపిని మా కంపెనీకి దాఖలుచేయవలెను. **14.** పై వివరాల కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క వెబ్‌సైట్ **http://surl.li/twrxd** లో ఇవ్వబడిన దిగువ లింకును దయచేసి పరిశీలించండి. **15.** దయచేసి లింకు: **https://www.tatacapital.com/property-disposal.html** ను కూడా దర్శించండి.

దయచేసి గమనించండి- ఈ ఆస్తి యొక్క అమ్మకం/వేలం కొరకు పేర్కొన్న వ్యవహరిస్తున్న పార్టనర్ నుండి ఏదేని బ్రోకర్/ఏజెంట్ భాగంను నియోగించరు. అన్ని సందుహాలు మరియు విచారణల కొరకు అధీకృత అధికారి లేదా క్రింది సంతకందారును మాత్రమే సంప్రదించగలరు.

ప్రదేశం: ఆం.ప్ర. & తెలంగాణ.
తేది: 31.05.2024

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.

రాయి దాడి కేసు నిందితుడి బెయిల్ రద్దుకు నో

ప్రజాశక్తి-అమరావతి

ఎన్నికల ప్రచారం సందర్భంగా సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాయితో దాడి చేసిన కేసు నిందితుడు వేముల సతీష్ కుమార్ అలియాస్ సత్తికి కింది కోర్టు ఇచ్చిన బెయిల్ రద్దుకు హైకోర్టు నిరాకరించింది. బెయిల్ మంజూరు చేస్తూ విజయవాడ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని పోలీసులు దాఖలు చేసిన అత్యవసర పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప గురువారం విచారణ జరిపారు. నిందితుడు సతీష్‌కు నోటీసులు జారీ చేయకుండా, అతని వాదనలు వినకుండా ఈ దశలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయడం సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాతే తగిన ఉత్తర్వులు జారీ చేస్తామంది. నిందితునికి నోటీసులు జారీ చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను ఆదేశించింది.

ఆ పోలీసు అధికారులను మాచర్ల నుంచి తప్పించండి

మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గంలో విధులకు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠీ, ఎస్‌పి మల్లికా గార్గ్, కారెంపూడి ఇన్స్‌పెక్టర్ నారాయణ స్వామిని దూరంగా ఉంచాలంటూ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హైకోర్టులో అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిన్నెల్లి వినతిపత్రంపై శుక్రవారంలోగా తమ నిర్ణయాన్ని వెల్లడించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, డిజిపిలను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గురువారం జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాపతో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. పోలీసు అధికారులపై పిటిషనర్ తీవ్ర ఆరోపణలు చేసిన కారణంగా ఆయన వినతిపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలని బెంచ్ ఆదేశించింది. తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

పోస్టల్ బ్యాలెట్ నిబంధనల సవరణల్లో మార్పులు

- హైకోర్టులో వైసిపి న్యాయపోరాటం
- నిబంధనలను సవరించిన ఇసి
- వైసిపి కేసులో టిడిపి ఇంప్లీడ్ పిటిషన్



ప్రజాశక్తి, అమరావతి


పోస్టల్ బ్యాలెట్ నిబంధనల సవరణ చేస్తూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఓ) జారీ చేసిన ఉత్తర్వుల వివాదం హైకోర్టుకు చేరింది. సిఇఓ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వైసిపి న్యాయ పోరాటం చేపట్టింది. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా సిఇఓ ఈ నెల 25, 27వ తేదీల్లో జారీ చేసిన మెమోలను రద్దు చేయాలన్న అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్‌ను గురువారం జస్టిస్ సత్తిరెడ్డి సుబ్బారెడ్డి, జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప డివిజన్ బెంచ్ విచారించింది. టిడిపికి అనుకూలంగా మార్గదర్శకాలను సిఇఓ సవరించారని పిటిషనర్ తరఫు సీనియర్ అడ్వొకేట్ పి. వీరారెడ్డి, న్యాయవాది వివేక్ చంద్రశేఖర్ వాదించారు. 2023 జూలై జారీ చేసిన మార్గదర్శకాలను యథాతథంగా అమలు చేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫాంపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటేచాలని, ఆ అధికారి హోదా గురించి పేర్కొనకపోయినా, చేతిరాతతో రాసినా అనుమతించాలని సిఇఓ జారీ చేసిన మెమోలను రద్దు చేయాలని కోరారు. సంతకం ఉండి, పేరు, హోదా, సీలు లేకపోయినా పోస్టల్ బ్యాలెట్లు ఆమోదించడం ఈసీ నిబంధనలకు విరుద్ధమన్నారు.


ఇసి తరఫు సీనియర్ అడ్వొకేట్ అవినాష్ దేశాయ్ ప్రతివాదన చేస్తూ, ఈ నెల 25న జారీ చేసిన మెమోలోని రెండో పేరాను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఆ పేరాకు అనుగుణంగా ఈ నెల 27న జారీ చేసిన మెమోను పూర్తిగా ఉపసంహరించుకున్నట్లు కూడా చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ డిక్లరేషన్ ఫాంపై అటెస్టింగ్ అధికారి సంతకం ఉండి, పేరు, హోదా, సీలు లేకపోయినా కూడా ఆ పోస్టల్ బ్యాలెట్లను ఆమోదించాలని జారీ చేసిన మెమోపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇది దేశ వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. కొద్దిసేపటికే వైసిపి సీనియర్ లాయర్ వీరారెడ్డి తిరిగి కోర్టులోకి వచ్చి ఇసి తాజాగా ఈ నెల 30న జారీ చేసిన ఉత్తర్వులను కూడా సవాల్ చేస్తూ సవరణ పిటిషన్ దాఖలు చేసినట్లు చెప్పారు. దీనిపై గురువారం రాత్రి 9 గంటలు దాటిన తర్వాత డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. సవరణ పిటిషన్‌ను ఆమోదించేందుకు ఏమైనా అభ్యంతరం ఉందా అని ఇసి ప్రశ్నించింది. అభ్యంతరం లేదని ఇసి సీనియర్ లాయర్ అవినాష్ దేశాయ్ చెప్పడంతో ఆమేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఇదే సమయంలో వైసిపి ప్రధాన పిటిషన్‌లో టిడిపి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను అనుమతించే విషయంపై బెంచ్ చర్చించింది. వైసిపి సవరణ పిటిషన్‌కు అనుగుణంగా ఇంప్లీడ్ పిటిషన్‌లో కూడా సవరణలు చేయాలని టీడీపీని ఆదేశించింది. అన్ని వ్యాజ్యాలపై శుక్రవారం విచారణ చేసేందుకు నిరాకరించింది. ఈ విషయాన్ని సీజే నిర్ణయించాలని చెప్పింది. అవసరమైతే హౌస్‌మోషన్ విచారణ కోరవచ్చునని సూచన చేసింది.


ధనిక అభ్యర్థులు తెలుగువారే

- మొదటి స్థానంలో టిడిపి
- మూడు,నాలుగు స్థానాల్లో జనసేన, బిఆర్ఎస్
- చివరిస్థానంలో సిపిఎం
- అగ్రస్థానంలో ఎపి... ఆఖరున కేరళ

న్యూఢిల్లీ : అత్యధిక సంఖ్యలో శత కోటీశ్వరులను లోక్‌సభ ఎన్నికల బరిలోకి దింపిన ఘనత తెలుగు రాష్ట్రాలకు దక్కింది. వివిధ రాష్ట్రాల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలను పరిశీలించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ (ఎడిఆర్) సంస్థ ఈ మేరకు ఒక నివేదికను ప్రకటించింది. వ్యక్తిగతంగా అభ్యర్థుల సగటు ఆస్తులు, పార్టీల వారీగా అభ్యర్థుల సగటు ఆస్తులు రాష్ట్రాల వారీగా అభ్యర్థుల సగటు ఆస్తులు ఇలా మూడు విభాగాల్లోనూ తెలుగు రాష్ట్రాలకు చెందిన పార్టీలే అగ్రస్థానంలో నిలిచాయి. ఆస్తుల లెక్కలకు సంబంధించి రూపొందిచిన ఈ నివేదికలో వైఎస్ఆర్‌సిపి ఎనిమిదవ స్థానంలో ఉండగా, సిపిఎం చివరి స్థానంలో ఉంది. అత్యధికంగా ధనిక అభ్యర్థులను నిలిపిన పార్టీల్లో తెలుగుదేశం పార్టీ మొదటి స్థానంలో నిలిచింది. ఆ పార్టీ అభ్యర్థుల సగటు ఆస్తులు 416 కోట్ల రూపాయలుగా ఎడిఆర్ తేల్చింది. 82 కోట్ల రూపాయల సగటుతో జనసేన మూడవ స్థానంలోనూ, 54 కోట్ల రూపాయల సగటుతో బిఆర్ఎస్ నాల్గవ స్థానంలో నిలిచింది. రెండవ స్థానంలో 94 కోట్ల రూపాయలతో జనతాదళ్ (ఎస్) ఉంది. గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలోకి దిగిన పెమ్మసాని చంద్రశేఖర్ 5,706 కోట్ల రూపాయలతో దేశంలోనే అత్యంత ధనిక అభ్యర్థిగా రికార్డుల కెక్కారు. తెలంగాణలోని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం నుండి బిజెపి తరపున ఎన్నికల బరిలోకి దిగిన కొండా విశ్వేశ్వరరెడ్డి దేశంలోనే రెండవ ధనిక అభ్యర్థి! ఈ నియోజకవర్గం నుండే కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న గడ్డం రంజిత్ రెడ్డి 436 కోట్ల రూపాయల ఆస్తులతో ధనిక అభ్యర్థుల జాబితాకెక్కారు. ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో అభ్యర్థికి 21 కోట్ల రూపాయల ఆస్తులు, తెలంగాణలో సగటున 14 కోట్ల రూపాయల ఆస్తులున్నట్లు ఎడిఆర్ పేర్కొంది. అదే, కేరళలో అభ్యర్థుల సగటు ఆస్తుల విలువ 2.3 కోట్ల రూపాయలుగా ఉంది.







దక్షిణాఫ్రికా ఎన్నికలు ఆధిక్యంలో ఎఎన్‌సి

జొహానెస్‌బర్గ్: దక్షిణాఫ్రికా ప్రొవిన్షియల్, సార్వత్రిక ఎన్నికల్లో అధికార ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ఎఎన్‌సి) ఆధిక్యంలో ఉంది. బుధవారం పోలింగ్ ముగిసిన వెంటనే అంటే అర్థ రాత్రి నుంచి కౌంటింగ్ మొదలైంది. 5.5 శాతం పోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఎఎన్‌సి 43.2 శాతం ఓట్లతో అధిక్యంలో ఉన్నట్లు జాతీయ ఎన్నికల సంఘం (ఐఇసి) తెలిపింది. తుది ఫలితాలు వెల్లడి కావడానికి మరో రెండు మూడు రోజులు పట్టవచ్చు. ప్రధాన ప్రతిపక్షమైన డెమొక్రటిక్ అలయెన్స్ రెండో స్థానంలోను, ఎకనమిక్ ఫ్రీడమ్ ఫైటర్స్ (ఇఎఫ్ఎఫ్) మూడవ స్థానంలోను, మాజీ అధ్యక్షుడు జాకోబ్ జుమా ఎఎన్‌సి నుంచి బయటకొచ్చి సొంతంగా ఏర్పాటు చేసిన ఎంకె పార్టీ నాల్గవ స్థానంలోను నిలిచాయి. 2019 ఎన్నికల్లో కన్నా అధికంగా ఈ సారి ఓట్లు పోలయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. గతసారి 66 శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 2.7 కోట్ల మంది ఓటర్లు నమోదు కాగా, వీరిలో 66 శాతానికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పెద్దయెత్తున బారులు తీరడం, ఓటింగ్ యంత్రాల మొరాయింపు వల్ల కొన్ని చోట్ల రాత్రి బాగా పొద్దుపోయేవరకు పోలింగ్ కొనసాగింది.ప్రాథమిక ఫలితాలు ఎంకె పార్టీని తీవ్ర నిరాశకు గురిచేశాయి.

ప్రచారానికి తెర!

(మొదటి పేజీ తరువాయి)

అర్ధ సత్యాలతో చౌకబారు విమర్శలకు దిగారు. చివరికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రకటనను సైతం మోడీ వక్రీకరిస్తూ, చొరబాటుదారులకు, అధిక సంతానం కలిగినవారికి దేశ వనరులను దోచిపెడతారని, తాళిబొట్లను కూడా లాగేసుకుంటారని నీచమైన ప్రచారానికి ఒడిగట్టారు.. మొదటి రెండు విడతల పోలింగ్ మందకొడిగా సాగడంతో ఓటమి తథ్యమని గ్రహించిన బిజెపి అండ్‌కో మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు మరింతగా బరితెలిగించింది. ఇటువంటి ప్రచారం ద్వారా మోడీ ఎన్నికల కోడ్‌ను బాహాటంగా ఉల్లంఘిస్తున్నారని సిపిఎంతో సహా ప్రతిపక్షాలు పదే పదే ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్య తీసుకోలేదు. మోడీకి కాకుండా బిజెపి అధ్యక్షుడికి నోటీసులు జారీ చేసి చేతులు దులిపేసుకుంది. దీంతో ఎన్నికల సంఘం బిజెపికి విశ్వసనీయ సేవకునిగా మారిందంటూ అన్ని వైపుల నుంచి విమర్శలు ఎదుర్కోంది.

బిజెపి సారథ్య బాధ్యతలను మోసిన మోడీ 206 ర్యాలీలు, ఎన్నికల సభలు, రోడ్‌షోల్లో పాల్గొన్నారు. మందిర్-మసీదు అంశాన్ని, విచ్ఛిన్నకర అంశాలను మోడీ 421సార్లు లేవనెత్తారని గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. గత 15రోజుల్లో ఒక్కసారైన నిరుద్యోగం, ద్రవ్యోల్బణం సమస్యలను మోడీ తన ప్రచారంలో ప్రస్తావించలేదన్నారు. మోడీ ప్రచారమంతా కూడా వివాదాస్పద ప్రసంగాలు, వ్యాఖ్యలతోనే సాగింది. అత్యంత విషపూరితమైన విద్వేష ప్రసంగాలు చేసి ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాని కార్యాలయ ప్రతిష్టను దిగజార్చారని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన బహిరంగంగా ఒక లేఖ కూడా రాశారు. ఈసారి మోడీ ఎన్నికైతే మన రాజ్యాంగం స్వరూపమే మారిపోతుందని ఇండియా బ్లాక్ నేతలు తమ ప్రసంగాల్లో హెచ్చరిస్తూ వచ్చారు. ప్రజా స్వామ్యాన్ని, మన రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ఇదే చివరి అవకాశమని, ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి ఓటు వేయాలని కోరారు.

ఇక బెంగాల్‌లో మమతా బెనర్జీ తన సంక్షేమ పథకాలపైనే దృష్టి పెట్టారు. మరో కీలక రాష్ట్రమైన బీహార్‌లో ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ 251 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. అందరి దృష్టిని ఆకర్షించిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ ఎట్టకేలకు బెయిల్ పొంది బయటకు వచ్చి పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. ప్రధాని గురువారంతో ప్రచారం ముగించుకుని కన్యాకుమారి వెళ్ళి అక్కడ ధ్యానంలో వుండనున్నారు.

కార్మిక వర్గ ఐక్యతకు సిఐటియు కృషి

ఢిల్లీలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కార్మిక వర్గ ఐక్యత కోసం సిఐటియు అవిశ్రాంతంగా శ్రమించిందని సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత అన్నారు. గురువారం నాడిక్కడ సిఐటియు 54వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సంఘం కేంద్ర కార్యాలయం (బిటిఆర్ భవన్)లో ఘనంగా వార్షికోత్సవాలు జరిగాయి. సిఐటియు జాతీయ అధ్యక్షులు కె హేమలత జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా తమ హక్కుల కోసం, ప్రభుత్వ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సిఐటియు లక్ష్యాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న వేలాది మంది సిఐటియు సభ్యులు, లక్షలాది మంది సాధారణ సభ్యులకు అభినందనలు తెలిపారు. దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాదం విధానాలను వేగంగా అమలు చేస్తున్న తరుణంలో సిఐటియు ఐక్య పోరాటాలను నిర్మించిందన్నారు. గత 54 ఏళ్లలో సిఐటియు ఐక్యత, పోరాటాల దిశగా ముందుకు వెళ్తుందన్నారు. కార్మిక వర్గ ఐక్యతను ముందుకు తీసుకెళ్లడం కోసం, ఈ సమాజంలో పెట్టుబడిదారీ దోపిడీని అంతం చేయడం కోసం శాశ్వత లక్ష్యం వైపు సిఐటియు పయనిస్తుందన్నారు. ఈ క్రమంలో అనేక ఆటంకాలు, అవరోధాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో వేలాది మంది కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లోనూ దేశంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలను ముందుకు తీసుకెళ్లడం కోసం సిఐటియు తన స్వతంత్ర కార్యాచరణను, మొత్తం కార్మిక వర్గాన్ని ఐక్యం చేసే క్రమంలో ఐక్య పోరాటాలను కూడా ముందుకు తీసుకెళ్లడం కోసం సిఐటియు తన కృషిని కొనసాగిస్తుందన్నారు. దేశంలో కులం, మతం, ప్రాంతం, జాతి పేరుతో ప్రజల మధ్య తీసుకొస్తున్న విభజన రాజకీయాలకు పాల్పడుతున్న మతోన్మాదుల పట్ల కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని, అలాగే కార్మిక వర్గాన్ని చైతన్యం చేసేందుకు సిఐటియు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు ఉపాధ్యక్షులు ఎం సాయిబాబా అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు దేవరాయ్, జెఎస్ మజుందార్, ఎఆర్ సింధూ, ఆర్ కరుమలైయన్, ఎంఎల్ మల్కోటియ, హర్‌పాల్ సింగ్ రాజ్‌పుత్ తదితరులు పాల్గొన్నారు.



సిఐటియు పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కె హేమలత

గాజాకు మరింత మానవతా సాయం

- త్వరలో అంతర్జాతీయ శాంతి సదస్సు
- అరబ్ దేశాల సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

బీజింగ్/గాజా : స్వతంత్ర పాలస్తీనా ఏర్పాటుకు అందరూ మద్దతు ఇవ్వాలని చైనా అధ్యక్షుడు సీ జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. గాజా ప్రజలకు మరింత మానవతా సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గురువారం బీజింగ్‌లో అరబ్ దేశాల నేతలతో జరిగిన సదస్సును ఆయన ప్రారంభించారు. గత అక్టోబరు నుండి ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణపూరిత దాడులను మరింత ఉధృతం చేసిందని, ప్రజలు అంతులేని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిన్‌పింగ్ పేర్కొన్నారు. చైనా-అరబ్ దేశాల సహకార వేదిక సమావేశాలను ఆయన ప్రారంభిస్తూ, "యుద్ధం నిరంతరంగా కొనసాగరాదు" అని వ్యాఖ్యానించారు. ఈ యుద్ధం సమస్యను పరిష్కరించేందుకు అంతర్జాతీయ శాంతి సదస్సు నిర్వహించాలని ఆయన కోరారు. గాజాకు 6.9కోట్ల డాలర్ల మానవతా సాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ యుద్ధ బాధితులకు సాయం అందిస్తున్న ఐక్యరాజ్య సమితి సంస్థకు 30లక్షల డాలర్లను విరాళంగా ఇస్తామన్నారు. పాలస్తీనాకు చైనా, అరబ్ దేశాలు మద్దతునిస్తున్నాయి. ఆక్రమిత భూభాగాల్లో ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్లను ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికి ఏడు మాసాలకు పైగా సాగుతున్న ఈ యుద్ధంలో 36వేల మందికి పైగా మరణించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫత్తా అల్ సిసి మాట్లాడుతూ, గాజాలో కాల్పుల విరమణకు మద్దతిస్తూ, స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడాలని కోరుతున్న చైనాను ప్రశంసించారు. అత్యంత దారుణంగా సాగుతున్న ఈ యుద్ధాన్ని ఆపేందుకు అంతర్జాతీయ సమాజం నైతిక, చట్టపరమైన బాధ్యతలు తీసుకోవాలని కోరారు. ఇజ్రాయిల్ దిగ్బంధనాన్ని విచ్ఛిన్నం చేసి, పాలస్తీనియన్లను వారి భూభాగాల నుండి బలవంతంగా తరిమేస్తున్న ఇజ్రాయిల్ దాష్టీకాలను ఆపాలని, ఇందుకోసం తక్షణమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని కోరారు.



చైనా-అరబ్ దేశాల సహకార వేదిక సమావేశాల్లో జిన్‌పింగ్, ఇతర నాయకులు

ఇప్పటివరకు 145 దేశాలు గుర్తించాయి

జెరూసలెం రాధానిగా స్వతంత్ర పాలస్తీనాను గుర్తిస్తూ నార్వే, స్పెయిన్, ఐర్లాండ్ తాజాగా ప్రకటించడంతో ఇప్పటివరకు దీనికి మద్దతు ఇచ్చిన దేశాల సంఖ్య 145కి పెరిగింది. ఐక్యరాజ్య సమితిలోని మొత్తం 193 సభ్య దేశాల్లో 145 దేశాలు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాయి. వీటిలో నఅనేక మధ్య ప్రాచ్య, ఆఫ్రికన్, ఆసియా దేశాలు ఉన్నాయి. అమెరికా, కెనడా, పశ్చిమ యూరప్‌లోని కొన్ని దేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, దక్షిణ కొరియా దీనికి వ్యతిరేకంగా ఉన్నాయి. ఏప్రిల్‌లో ఐరాసలో పూర్తి సభ్య దేశంగా పాలస్తీనాను గుర్తించే తీర్మానాన్ని అమెరికా వీటో చేసింది. 1988 నవంబరు 15న మొదటి ఇంతిఫాదా లేదా తిరుగుబాటు సమయంలో పాలస్తీనా ఉద్యమ నాయకుడు యాసర్ అరాఫత్ జెరూసలెం రాజధానిగా స్వతంత్ర పాలస్తీనా దేశంగా ప్రకటించారు. ఆ వెంటనే తాము స్వతంత్ర పాలస్తీనాను గుర్తిస్తున్నట్లు అల్జీరియా ప్రకటించింది. కొన్ని వారాల వ్యవధిలోనే అరబ్ ప్రపంచం, భారత్, టర్కీ, ఆఫ్రికన్ దేశాలు ఇదే బాటను అనుసరించాయి. అర్జెంటీనా, బల్గేరియా, పోలండ్, రుమేనియా, హంగేరి, ఐరోపాలోని డజన్ల కొద్దీ దేశాలు పాలస్తీనాను గుర్తిస్తున్నట్లు ప్రకటించాయి. 2011-12లో యునెస్కో కూడా పాలస్తీనాను పూర్తి సభ్య దేశంగా గుర్తింపు ఇచ్చింది. అందుకు గాను ఆ సంస్థపై అమెరికా కక్ష గట్టి నిధులను నిలిపేసింది. 2018లో ట్రంప్ యునెస్కోనుంచి అమెరికా వైదొలగుతున్నట్లు ప్రకటించారు.

అరబ్ దేశాలతో కలిసి పనిచేస్తాం

భవిష్యత్ ప్రయోజనాల కోసం చైనా-అరబ్ కమ్యూనిటీని నిర్మించడానికి అవసరమైన ఐదు సహకార యంత్రాంగాలను ఏర్పాటు చేయడానికి అరబ్ దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా వున్నామని జిన్‌పింగ్ చెప్పారు. వాణిజ్యం, పరిశుద్ధ ఇంధనం, రోదసీ అన్వేషణ, ఆరోగ్య సంరక్షణ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని జిన్‌పింగ్ అరబ్ దేశాలను కోరారు. ఈ సదస్సుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బహ్రెయిన్, ట్యునీషియా తదితర దేశాల అధినేతలు హాజరయ్యారు.

ఇజ్రాయిల్ దాడుల్లో మరో 53మంది మృతి

గత 24గంటల్లో గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో మరో 53మంది పాలస్తీనియన్లు మరణించారు. 357మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. బుధవారం ఉదయం సెంట్రల్ రఫాలోకి యుద్ధట్యాంకులు చొచ్చుకుపోయిన తర్వాత బాంబు దాడులు, వీధి పోరాటాలు తీవ్రతరమయ్యాయి. దాదాపు 20రోజులుగా జాబాలియా శరణార్థ శిబిరంపై దాడులు సాగించిన ఇజ్రాయిల్ ఆ ప్రాంతాన్ని మరు భూమిగా మార్చింది. రఫా నుండి నిర్వాసితులు వెల్లువెత్తుతుండడంతో డేర్ ఎల్ బలాహ్‌లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించే పాఠశాలలో 16వేల మంది తలదాచుకున్నారు. పారిశుధ్య లేమి, దుర్భరమైన పరిస్థితుల మధ్య అక్కడ వారు బతుకీడ్చుతున్నారు.

బాపూను అవమానించడమే !

- మోడీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం
- మోడీ పుట్టకముందే నోబెల్‌కు గాంధీ పేరు పరిశీలన : ఏచూరి



న్యూఢిల్లీ : 'గాంధీ' చిత్రం తీసేవరకు ప్రపంచానికి మహాత్మా గాంధీ ఎవరో తెలియదంటూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు పెద్ద వివాదాన్ని రగిలించాయి. కాంగ్రెస్ పార్టీ దీనిపై తీవ్రంగా స్పందించింది. ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు మోడీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాథూరాం గాడ్సే హింసాత్మక పంథాను అనుసరించే వారికి మహాత్మా గాంధీ గురించి తెలియదని రాహుల్ గాంధీ విమర్శించారు. "గాంధీజీ యావత్ ప్రపంచడానికి ఒక స్ఫూర్తి. మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్, నెల్సన్ మండేలా, అల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేథావులందరూ గాంధీతోనే స్ఫూర్తి పొందారు. భారతదేశంలో కోట్లాదిమంది ప్రజలు గాంధీ అనుసరించిన సత్యం, అహింస పంథాలో పయనిస్తున్నారు. సత్యం - అసత్యం, హింస - అహింసల మధ్య పోరాటమే ఇది." అని రాహుల్ గాంధీ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. 'హింసాత్మకంగా వ్యవహరించేవారు, సత్యమే మాట్లాడని వారు ఎన్నడూ సత్యం, అహింసలను అర్థం చేసుకోలేరు.' అని వ్యాఖ్యానించారు. 'పొలిటికల్ సైన్స్' విద్యార్థి మాత్రమే మహాత్మా గాంధీ గురించి తెలుసుకోవడానికి సినిమా చూడాల్సిన అవసరం ఉండవచ్చని మోడీపై రాహుల్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, 'ఒక ఇంగ్లీషు వ్యక్తి గాంధీపై చిత్రం తీసేవరకు మహాత్మా గాంధీ గురించి ఎవరికీ తెలియదని ప్రధాని మోడీ అన్నారు. కానీ యావత్ ప్రపంచానికి ఆయన తెలియడం కాదు, అనేక దేశాల స్వాతంత్ర్య ఉద్యమాలు ఆయన నుండి స్ఫూర్తి పొందాయి. ఈ దేశం చరిత్ర, పోరాట యోధులు గురించి ప్రధానికే తెలియకపోవడం ఆశ్చర్యంగా వుంది. బహుశా వారికి, గాంధీజీ కూడా కేవలం పిఆర్ స్టంట్ కావచ్చు' అని ప్రియాంక ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

జైరాం రమేష్ మాట్లాడుతూ, 'అసలు ప్రధాని మోడీ ఏ ప్రపంచంలో జీవిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు, 1982కి ముందు వరకు మహాత్మా గాంధీని యావత్ ప్రపంచం గుర్తించలేదని అంటున్నారు. మహాత్ముని వారసత్వాన్ని నాశనం చేసిన వారెవరైనా వున్నారంటే అది మోడీనే' అని ఘాటుగా విమర్శించారు. వారణాసి, ఢిల్లీ, అహ్మదాబాద్‌ల్లో గాంధీ సంస్థలను నాశనం చేసింది ఆయన ప్రభుత్వమేనని అన్నారు. మహాత్ముని జాతీయవాదం గురించి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు తెలియదన్నారు.

మోడీ వ్యాఖ్యలు బాపుని అవమానించడమేనని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్, మాజీ మంత్రి పి.చిదంబరం పేర్కొన్నారు. భారతదేశం గురించి నిరంతరం ఆలోచించిన మహాత్ముని తెలుసుకోవడానికి ఒక చిత్రం అవసరమైందా అని ప్రశ్నించారు. మహాత్ముని గురించి ఐన్‌స్టీన్ ఏమన్నారో మోడీకి తెలుసా అని చిదంబరం ప్రశ్నించారు. 1955లో చనిపోయిన ఐన్‌స్టీన్ 1982లో తీసిన గాంధీ చిత్రం ద్వారా ఆయన గురించి తెలుసుకున్నారా అని వ్యంగ్యంగా ప్రశ్నించారు.

ఒక టివి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతూ, 'ప్రపంచవ్యాప్తంగా మహాత్మా గాంధీ గొప్ప వ్యక్తి. కానీ ఆయన గురించి యావత్ ప్రపంచం తెలుసుకునేలా చేయడం ఈ 75ఏళ్లలో మన బాధ్యత కాదా? ఆయనపై చిత్రం వచ్చేవరకు ఆయన గురించి ఎవరికీ తెలియదని చెప్పడానికి బాధపడుతున్నాను. ఆ చిత్రం వచ్చిన తర్వాత ఎవరా ఈ వ్యక్తి అని అందరికీ ఆసక్తి కలిగింది' అని వ్యాఖ్యానించారు.

మోడీ పుట్టకముందే నోబెల్‌కు గాంధీ పేరు పరిశీలన : ఏచూరి

మహాత్మాగాంధీ తరతరాలుగా శాంతి, అహింసకు రాయబారిగా ప్రపంచవ్యాప్తంగా కీర్తించబడ్డారని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. మోడీ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సోషల్‌మీడియా పోస్టు పెట్టారు. '1982లో విడుదలైన గాంధీ సినిమా తర్వాతనే ప్రపంచానికి మహాత్మా గాంధీ గురించి తెలిసిందని మోడీ అనడం చాలా ఆశ్చర్యంగా ఉంది. నరేంద్ర మోడీ పుట్టక ముందే మహాత్మా గాంధీ పేరు ఐదు నోబెల్ శాంతి బహుమతుల కోసం పరిశీలించబడింది. కానీ ఆ సమయంలో భారతదేశం బ్రిటీష్ వలస దేశంగా ఉన్నందున ఆయనకు ఎప్పుడూ అవార్డు ఇవ్వలేదు. జాతిపిత, మహాత్మా గాంధీ తనను తాను ప్రపంచానికి పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఆయన తరతరాలుగా శాంతి, అహింసకు రాయబారిగా ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడ్డాడు' అని ఏచూరి పేర్కొన్నారు.

విద్వేష ప్రసంగాలతో ప్రధాని హోదాను దిగజార్చారు

- ప్రధాని మోడీ ప్రచారం తీరుపై మన్మోహన్‌సింగ్



న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరించిన తీరును మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ తీవ్రంగా విమర్శించారు. విద్వేష ప్రసంగాలు, అనుచితమైన వ్యాఖ్యలతో ప్రధానమంత్రి తన హోదాను దిగజార్చారని పేర్కొన్నారు. తనపైనా తప్పుడు ఆరోపణలు చేశారన్నారు. తాను ప్రధానిగా వున్న సమయంలో ఏనాడూ ఏ ఒక్క కమ్యూనిటీని వేరుగా చూడలేదని స్పష్టం చేశారు. లోక్‌సభ తుది దశ పోలింగ్ సందర్భంగా పంజాబ్ ఓటర్లను ఉద్దేశించి ఆయన ఒక లేఖ రాశారు. ప్రస్తుతం భారతదేశం కీలకమైన దశలో వుందన్నారు. భారతదేశంలో నియంతృత్వ పాలనను ప్రారంభించడానికి నిరంకుశ ప్రభుత్వం పదేపదే చేస్తున్న దాడుల నుండి ప్రజాస్వామ్యాన్ని, మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ఇదే చివరి అవకాశమని అన్నారు. గత పదేళ్లుగా, పంజాబ్‌ను, పంజాబీలను, పంజాబ్‌తత్వాన్ని దూషించడంలో బిజెపి ప్రభుత్వం ఒక్క అవకాశాన్ని కూడా వదులుకోలేదన్నారు. ముస్లింలకే మొదటి హక్కు వుంటుందని తాను వ్యాఖ్యలు చేసినట్టు తన ప్రసంగానికి తప్పుగా భాష్యం చెప్పారంటూ మోడీని విమర్శించారు.

ఈ ఎన్నికల సందర్భంగా సాగిన రాజకీయా ప్రచారాన్ని నిశితంగా పరిశీలించానని, ప్రధాని మోడీ తన హోదాకు తగిన రీతిలో కాకుండా అత్యంత విషపూరితమైన విద్వేష ప్రసంగాలకు పాల్పడారు. ఆయన ప్రసంగాలన్నీ విభజనరీతిలోనే సాగాయి. ఈ పదవి స్థాయిని తగ్గించిన తొలి ప్రధాని ఆయనేనని అన్నారు. ప్రతిపక్షాలను ఉద్దేశించో లేదా సమాజంలోని ఏదొక వర్గాన్ని లక్ష్యంగా చేసుకునో మోడీ తన ప్రచారాన్ని సాగించారని మన్మోహన్ విమర్శించారు. తనపైన కూడా కొన్ని అబద్ధపు ప్రకటనలు చేశారన్నారు. దేశ ప్రజలు ఇవన్నీ చూస్తునే వున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరించిన వ్యవసాయ, ఆర్థిక విధానాలను తీవ్రంగా విమర్శించారు. 750మందికి పైగా రైతులు ముఖ్యంగా పంజాబ్‌కి చెందినవారు నెలల తరబడి ఢిల్లీ సరిహద్దుల్లో వేచిచూసి అమరులయ్యారని గుర్తు చేశారు. లాఠీలు, రబ్బర్ బుల్లెట్లు చాలవన్నట్లు స్వయాన ప్రధానే మన రైతులను 'ఆందోళనజీవులు' పరాన్నజీవులు అంటూ పార్లమెంట్ వేదికగా వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. తమను సంప్రదించకుండా తమపై రుద్దిన మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించాలన్నదే వారి ఏకైక డిమాండ్ అని అన్నారు. గత పదేళ్ళగా ఆయన అనుసరించిన విధానాలు రైతుల ఆదాయాలను తుడిచిపెట్టేశాయన్నారు. రైతుల జాతీయ సగటు నెలవారీ ఆదాయం కేవలం రోజుకు రూ.27 అని అన్నారు. కానీ వారి సగటు రుణ భారం రూ.27వేలు వుందన్నారు.

దేశభక్తి, ధైర్యసాహసాలు, సేవలు విలువ కేవలం నాలుగేళ్లకే పరిమితం చేయాలని బిజెపి భావించిందని, అందుకే అగ్నివీర్ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. బూటకపు జాతీయవాదాన్ని ఇది ప్రదర్శిస్తోందన్నారు. పదేళ్ల బిజెపి ఆర్థిక విధానాలను మన్మోహన్ ఘాటుగా విమర్శించారు. పెను విపత్తుగా మారిన పెద్ద నోట్ల రద్దు, లోపభూయిష్టమైన జిఎస్‌టి, కోవిడ్ సమయంలో నిర్వహణాలోపాలు, జిడిపి వృద్ధిరేటు క్షీణత ఇవన్నీ కూడా దేశ ఆర్థిక వ్యవస్థను ఊహించలేని సంక్షోభంలోకి నెట్టివేశాయన్నారు. దేశంలో ప్రేమ, శాంతి, సోదర భావం, సామరస్యత విల్లివిరియడానికి గల చివరి అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

ఐఎఎస్‌ల ఇంటర్వ్యూల ఎంపిక వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాన్ కేడర్ ఐఎఎస్‌ల ఎంపిక ప్రక్రియను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్‌సి) వాయిదా వేసింది. జూన్ 6న జరగాల్సిన ఇంటర్వ్యూలను జూన్ 25 వరకు వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. ఐఎఎస్‌ల ఎంపిక ఇంటర్వ్యూలను జూన్ 6న నిర్వహించాలని కొంతమంది అధికారుల పేర్లతో కూడిన లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి యుపిఎస్‌సికి రాశారు. అయితే ఈ అంశం రాజకీయంగా వివాదం రేపింది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు ఇంటర్వ్యూలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని యుపిఎస్‌సి ఛైర్మన్‌కు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఇటీవల లేఖ రాసిన విషయం తెలిసిందే.



ఐకమత్యమే బలం

కులం వద్దు మతం వద్దు
ప్రాంతీయ బేధాలు అసలే వద్దు
అందరం భారతీయులం
మనమంతా ఒక్కటే..
ఎవ్వరూ ఎక్కువ కాదు..
ఎవ్వరూ తక్కువ కాదు
ఆకలికి కులం...
రక్తానికి మతం లేదు
జంతువులకు ఇలాంటి పట్టింపులేమీ లేనే లేవు
మనకెందుకు మిత్రమా
కులంపేరుతో కుంపట్లు
మతంపేరుతో మారణ హోమాలు
మనమంతా దేశప్రజలం
మనమంతా భారతీయులం
వెల్లివిరియాలి..స్నేహహస్తం
విరబూయాలి స్నేహపరిమళం
ఇంటింటా వెల్లివిరియాలి మానవత్వపు మధురిమలు!



- కంచనపల్లి వేంకట కృష్ణారావు
9348611445




ఎం.పవన్‌కుమార్,
7వ తరగతి
రామకృష్ణ మిషన్ స్కూల్,
ఉండవల్లి, గుంటూరు జిల్లా





ఎం.లోహిత, 9వ తరగతి
రామకృష్ణ మిషన్ స్కూలు,
ఉండవల్లి,
గుంటూరు జిల్లా





స్నేహబంధం

పూర్వం వెంకటాపురం అనే గ్రామంలో రాముడు, భీముడు అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. చిన్నప్పటి నుంచి వారు ఎంతో ఒకరి పట్ల ఒకరు ఆప్యాయంగా మసలేవారు. పక్క ఊరిలో ఉన్న బడికి ఇద్దరూ కొన్ని రోజులు నడిచి, ఆ తర్వాత సైకిళ్లపై వెళ్లి వచ్చేవారు. వారిళ్లలో ఏ శుభ, అశుభ కార్యాలు జరిగినా కుటుంబ సభ్యుల్లా వాటికి హాజరవుతూ కష్టసుఖాల్లో భాగస్వాములవుతున్నారు. చదువులో ఇద్దరూ క్లాసులో అందరికంటే ముందుండేవారు. అనుకోని పరిస్థితుల్లో రాముడు తండ్రి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. వాళ్ల అమ్మ కాయకష్టం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో రాముడి చదువుకు ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయి. సెలవు రోజుల్లో తాను కూడా పనులకు వెళ్తూ రాముడు తన చదువు కొనసాగించాడు. భీముడు తనవంతుగా స్నేహితుడికి సహకారం అందించేవాడు. అయినా, బాధ్యతల రీత్యా రాముడు ఉన్నత విద్యకు వెళ్లలేకపోయాడు.



భీముడు ఇంజనీరింగ్ పూర్తిచేసి, ఓ ఫ్యాక్టరీలో ఉద్యోగానికి చేరాడు. రాముడు కాయకష్టంతో సంపాదించి, చెల్లి పెళ్లి చేశాడు. తరువాత దూరవిద్య ద్వారా ఉన్నత విద్య పూర్తిచేశాడు. భీముడు సహకరించాడు. ఆ తర్వాత తన కంపెనీలోనే ప్రతినిధులతో మాట్లాడి రాముడికిఉద్యోగం వచ్చేలా కృషి చేశాడు. ఆ తర్వాత కూడా ఇద్దరూ స్నేహితులు తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. భీముడు ఇంట్లో జరిగిన అన్ని కార్యక్రమాల్లోనూ రాముడు హాజరవుతున్నారు. ఇలా ఇరు కుటుంబాలు ఎంతో అన్యోన్యంగా ఉంటున్నాయి.



-జుజ్జవరపు ఆనంద్
5వ తరగతి, ఎంపిపిఎస్, వానపాముల
(హెచ్‌డబ్ల్యు, పెద పారుపూడి మండలం, కృష్ణా జిల్లా.





ఎస్ జస్మిత
4వ తరగతి, కే బర్నేపల్లి
కలికిరి. అన్నమయ్య జిల్లా

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా ప్రతిరోజూ 'వేసవి విడిది' ముస్తాబై వస్తోంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా
వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
– ఎడిటర్



JEEVANA
జీవన the family

విద్యార్థులతో మమేకం.. బోధనలో వైవిధ్యం

విద్యార్థుల్లో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికి తీయటం ద్వారా వారిని పరిపూర్ణంగా దిద్దడం ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తుంది. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా అనేక కార్యకలాపాల ద్వారా విద్యార్థుల్లో పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు పశ్చిమ గోదావరి జిల్లా పెద అమిరం ప్రత్యేక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుదే సుబ్బారావు. విద్యార్థుల్లో ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం ఆయన సాగిస్తున్న బోధనా శైలి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయంగా నిలుస్తోంది.


పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ళ మండలం పెద అమిరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుదే సుబ్బారావు బోధనా పద్ధతి వైవిధ్యంగా ఉంటుంది. తాడేపల్లిగూడెం మండలం వీరంపాలెంలో నిరుపేద కుటుంబంలో ఆయన జన్మించారు. ఉన్నత విద్యను అభ్యసించిన తర్వాత ఆయన 2002లో ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించారు. 1 నుంచి ఐదో తరగతి వరకు ఉన్న పెద అమిరం స్పెషల్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుబ్బారావు మాస్టార్ సులభ పద్ధతిలో బోధిస్తున్నారు. లెక్కలు నుంచి సైన్స్ వరకు బోధనా సామగ్రిని సొంతంగా తయారు చేసి వాటి ద్వారా విద్యార్థులకు అర్థమయ్యేలా చక్కగా వివరిస్తున్నారు.

సామగ్రి సేకరణలో దిట్ట

పాఠశాల పాఠ్య పుస్తకాల ఆధారంగా చెప్పే చదువు సంపూర్ణమైనది కాదనేది సుబ్బారావు అభిప్రాయం. అందుకనే కొత్త ఆలోచనలు రేకెత్తించేలా వివిధ రకాల బోధనాభ్యసన సామగ్రి ఉపయోగిస్తుంటారు. నిరంతరం ప్రాజెక్టు వర్కులు, క్షేత్రస్థాయి పర్యటనలను ప్రోత్సహిస్తూ ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంపొందిస్తారు. తెలుగు పద వినోదం, మెదడు మేత, నవ్వుల జల్లు, దారేది, తేడాలు కనుక్కోండి వంటి సృజనాత్మక అంశాలను అప్పగించి జవాబులు చెప్పేలా ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి పుస్తకాలను సేకరించి విద్యార్థులతో చదివిస్తున్నారు. వాటిపై అభ్యాసం చేయిస్తుంటారు. వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ బాలల విజ్ఞాన త్రైమాసిక పత్రికను వెలువరిస్తున్నారు. విద్యార్థుల వ్యక్తిగత వివరాలు చార్ట్ రూపొందించి, దాము చదివిన పాఠ్యాంశాలను విద్యార్థులు నమోదు చేస్తుంటారు. చిట్టి కథలు రాద్దాం, పొడుపు కథలు విప్పుదాం, నాకు నచ్చిన ప్రదేశం, ఆటపాట వగైరా కవితలు, జోక్స్ రాద్దాం, బొమ్మలు గీద్దాం, ఉత్తరాలు రాద్దాం వగైరా పది అంశాలపై పుస్తకాలు తయారు చేశారు. గణితం, తెలుగు అంశాల్లో పలు సేకరణలు చేశారు. తెలుగు, గణితం, ఆంగ్ల భాషలో పరమపద సోపానం రూపొందించారు.

ప్రాజెక్టులతో సృజనాత్మకతకు పదును

విద్యా బోధనలో భాగంగా ఆయన పలు అంశాల్లో ప్రాజెక్టు రూపొందించి విద్యార్థులచే సర్వే చేయించారు. ప్రాజెక్టు ఆధారిత పుస్తకం, పరిసరాల విజ్ఞానం, కృత్యాల వర్క్ షీట్, ప్రయోగాల నిర్వహణకు చిట్టి ప్రయోగ దర్శిని, సైన్స్, సోషల్ ఆల్బమ్, పాఠశాల మ్యాగజైన్, సైన్స్ గేయాల పుస్తకం, కొబ్బరి ఈనెలతో ఈఫిల్ టవర్, హైటెక్ సిటీ, నాగార్జునసాగర్ మోడళ్లు తయారుచేయించారు. విద్యార్థుల అభ్యాసనలో పాలపై సర్వే చేసి ప్రాజెక్ట్ నివేదిక దూబచర్ల డైట్ సంస్థకు సమర్పించారు. మోదుగగుంటలో పారిశుద్ధ్య పరిస్థితులపై విద్యార్థులతో కలిసి సర్వే చేశారు. మాధవరంలో ఘన వ్యర్థ పదార్థాలపై సర్వే చేసి వ్యర్థాల సద్వినియోగం కోసం కరపత్రాలు ముద్రించారు.



కృత్యాధార బోధన

తెలుగు, లెక్కలు, ఇవిఎస్, సోషల్ స్టడీస్, ఇంగ్లీషు తదితర సబ్జెక్టులు అవలీలగా అర్థమయ్యేలా బోధించటానికి ఇక్కడి ఉపాధ్యాయబృందంతో కలిసి ఆయన విశేషంగా కృషి చేస్తున్నారు. కృత్యాధార బోధనకు ప్రాధాన్యం తరగతి గదిలో ఉపాధ్యాయుడు కేంద్రంగా విద్యాబోధన జరుగుతుంది. విద్యార్థులు ఇతర వ్యాపకాల్లో ఉంటానికి వీల్లేకుండా 'యు' ఆకారంలో విద్యార్థులను కూర్చోబెడతారు. తను కూడా వారిలో ఒకరిగా మారి పాఠ్యాంశాలు బోధించటం ఆయనలో ప్రత్యేక శైలి. గణితంలో కూడికలు, తీసివేతలు, హెచ్చవేతలు, భాగహారాలు ... ఇలా ప్రతి అంశానికి సంబంధించి విద్యార్థులు ఆ అంశాల్లో లీనమవ్వటం ద్వారా సమగ్రంగా అర్థమయ్యేలా కృషిచేస్తున్నారు. లెక్కలకు సంబంధించిన విషయాలను తెలుసుకోవటానికి సమీపంలో ఉన్న దుకాణాల వద్దకు పంపించి అక్కడ ఉన్న సరుకుల వివరాలు, వాటి రేట్లు, ఇతర గణాంకాలు సేకరించటం ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. కొలతలకు సంబంధించిన రాళ్ల ప్రత్యక్షంగా తెచ్చి చూపించటం ద్వారా, కొలమానాలు గురించిన అంశాలు ఫ్లోచార్టులు, ఇతరత్రా వాస్తవ కృత్యాలతో వివరించటం ద్వారా ఆయన విద్యార్థుల మనస్సు మరలకుండా బోధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇవిఎస్‌కు సంబంధించిన అంశాలకు సంబంధించి ఇల్లు, పర్యావరణం, పరిసరాలు, ఆరోగ్యం, ఆహారం, కుటుంబ వ్యవస్థ, అనుబంధాలు, సంబంధాలు, జీవన శైలి, పరిశుభ్రత, పారిశుధ్యం లోపిస్తే తలెత్తే సమస్యలు, వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇలా ఇలా సైన్స్‌కు సంబంధించిన అంశాల గురించి వివరిస్తున్నారు.

అవార్డులు... సన్మానాలు

2019లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించారు. ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చి యూనివర్సిటీ హోసూరు (కర్ణాటక)నుంచి సామాజిక సేవలకుగాను 2022లో డాక్టరేట్‌ను అందుకున్నారు.

- గొట్టేటి శ్రీనివాసులు,
93971 39966 ప్రజాశక్తి విలేకరి,
కాళ్ళ మండలం, పశ్చిమ గోదావరి జిల్లా

సులభంగా అర్థమయ్యేలా బోధన ....

విద్యార్థి స్థాయికి ఉపాధ్యాయుడు వెళ్లాలి. వారి స్థాయిలను గుర్తించి విద్యాబోధన చేస్తే ఖచ్చితంగా రాణిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలు, ప్రాజెక్టు అంశాలు, చార్టుల ద్వారా బోధానాంశాలను చూపిస్తూ బోధిస్తే విద్యార్థుల మెదడులో నిలిచిపోతుంది. ఒత్తిడిలేని బోధనను విద్యార్థులు ఇష్టపడతారు. సజనాత్మకత జోడిస్తే వారు కూడా ఆనందంతో నేర్చుకోవటానికి ప్రాధాన్యత ఇస్తారు. ఆటలు, పాటలు లాంటి వినోద కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రతిభను వెలికితీయొచ్చు. మేము ఆదిశగా కృషిచేస్తున్నాం. ఏటేటా మంచి ఫలితాలను సాధిస్తున్నాం.

-గుదే సుబ్బారావు,
పెదఅమిరం స్పెషల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు

ప్రజ్వల్ రేవణ్ణను అరెస్టు చేయాలి



హసన్‌లో భారీ ర్యాలీ, ఇన్‌సెట్‌లో ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతున్న సుభాషిణీ అలీ

- హసన్‌లో భారీ ర్యాలీ

హసన్ : లైంగిక వేధింపులు, అత్యాచారం కేసులో జెడి(ఎస్) ఎంపి ప్రజ్వల్ రేవణ్ణను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ హసన్ వీధుల్లో వేలాదిమంది భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రజ్వల్ రేవణ్ణను అరెస్టు చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 'అవర్ మార్చ్ టువర్డ్స్ హస్సన్' పేరుతో నిర్వహించిన ఈ నిరసన ర్యాలీకి ముఖ్య అతిథిగా ఐద్వా ఉపాధ్యక్షులు సుభాషిణీ అలీ హాజరయ్యారు. ఫెడరేషన్ ఆఫ్ కర్ణాటక స్టేట్ పీపుల్స్ మూవెమెంట్స్ నిర్వహించిన ఈ ర్యాలీకి రాష్ట్రవ్యాప్తంగా 120 సంస్థల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. జర్మనీ పారిపోయిన హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణ శుక్రవారం ఉదయానికి బెంగళూరు విమానాశ్రయం చేరుకోనున్నారు. విమానాశ్రయంలోనే అతన్ని అరెస్టు చేస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

758 సార్లు తన పేరు చెప్పుకున్న మోడీ...
నిరుద్యోగం గురించి మాట్లాడరేం?

- మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన పేరును 758 సార్లు చెప్పుకున్నారని, కానీ నిరుద్యోగం గురించి ఒక్కమాట కూడా మాట్లాడలేదని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తుది దశకు గురువారం ప్రచారానికి చివరిరోజు సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడారు. 'గత 15 రోజుల్లో మోడీ తన ప్రసంగాల్లో కాంగ్రెస్ పేరును 232 సార్లు, తన పేరును 758 సార్లు ప్రస్తావించారు. కానీ నిరుద్యోగం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదు' అని ఖర్గే అన్నారు. జూన్ 4 తరువాత ఇండియా వేదిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 'జూన్ 4న ఈ దేశ ప్రజలు నూతన ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇస్తారని మాకు నమ్మకం ఉంది. ఇండియా వేదిక పూర్తి మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మనమందరం కలిసి ఈ దేశానికి ఇండియా వేదిక ప్రభుత్వాన్ని అందిస్తాం. అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం' అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు దేశంలోని ప్రతి పౌరుడు ఏకతాటిపైకి వచ్చినందుకు ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుంటాయని అన్నారు. 'మతం, విభజనతో ప్రజల్ని తప్పుదోవపట్టించేందుకు ప్రధాని, బిజెపి నాయకులు లెక్కలేనన్ని ప్రయత్నాలు చేశారు. అయినా ప్రజలు సమస్యలపై దృష్టి పెట్టారు. మేం కూడా సమస్యలపై ఓట్లు అడిగాం. ఈ మోడీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇస్తే ప్రజాస్వామ్యానికి ముగింపే అనే మా అభిప్రాయాన్ని ప్రజలు ఆమోదించారు' అని ఖర్గే తెలిపారు. కులం, మతం ఆధారంగా ఓట్ల కోసం ప్రచారం చేయవద్దని ఎన్నికల సంఘం ఆదేశించినప్పటికీ ప్రచారంలో మోడీ 421 సార్లు 'మందిర్ – మసీద్' వంటి అంశాలను ప్రస్తావించారని విమర్శించారు.

ఛోటా రాజన్‌కు జీవిత ఖైదు

ముంబయి : హోటల్ వ్యాపారి జయశెట్టి హత్య కేసులో గ్యాంగ్‌స్టర్ ఛోటా రాజన్‌కు ముంబయిలోని ప్రత్యేక కోర్టు గురువారం జీవిత ఖైదు విధించింది. ఐపిసి సెక్షన్లతో పాటు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ (ఎంసిఒసిఎ) కింద ప్రత్యేక కోర్టు జడ్జి ఎఎం పాటిల్ ఈ తీర్పు చెప్పారు. జయశెట్టికి సెంట్రల్ ముంబయిలోని గోమాదేవి వద్ద గోల్డెన్ క్రౌన్ హోటల్ ఉంది. 2001 మే 4న హోటల్ మొదటి ఫ్లోర్‌లో రాజన్ గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు కాల్చి చంపారు.

పాండియన్ నా వారసుడు కాదు

- నవీన్ పట్నాయక్

భువనేశ్వర్ : మాజీ ఐఎఎస్ అధికారి, బిజెడి నాయకుడు వికె పాండియన్ తన వారసుడు కాదని ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ స్పష్టం చేశారు. 'ఈ ఎన్నికల ప్రచారంలో బిజెపి అతిగా అబద్ధాలను ప్రచారం చేస్తోంది. పాండియన్ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదనే విషయాన్ని మీరు గుర్తించే ఉంటారు. పాండియన్ నా వారసుడు కాదు' అని పట్నాయక్ గురువారం ప్రకటించారు. తన ఆరోగ్యం క్షీణించిందని, పాండియన్ తనకు గేట్ కీపర్‌గా వ్యవహరిస్తున్నారని, తన తరపున అన్ని నిర్ణయాలను పాండియన్ తీసుకుంటున్నారని ప్రధాని మోడీ సహా బిజెపి నాయకులు చేస్తున్న ప్రచారాన్ని పట్నాయక్ ఖండించారు. ఇవి చాలా హాస్యాస్పదమైన వార్తలని కొట్టిపారేశారు. తన వారసుడ్ని రాష్ట్ర ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. 'వారికి (బిజెపి నాయకులకు) దేశవ్యాప్తంగా ప్రజాదరణ క్షీణిస్తున్నందున వారు మరింత నిరాశకు గురవుతున్నారు' అని పట్నాయక్ విమర్శించారు.

పోస్టింగు ఇవ్వండి

- హైకోర్టు ఉత్తర్వులను సిఎస్‌కు అందించిన ఎబి వెంకటేశ్వరరావు
- నేడు ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

క్యాట్ ఆర్డర్, హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా తనకు వెంటనే పోస్టింగు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డిని సీనియర్ ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు కలిశారు. ప్రస్తుతం ఆయన డిజిపి క్యాడర్లో ఉన్నారు. క్యాట్ ఉత్తర్వుల ప్రకారం పోస్టింగు ఇచ్చి జీతభత్యాలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. వెంకటేశ్వరరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎబి వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. రెండేళ్ల తరువాత మరలా పోస్టింగు ఇచ్చింది. అనంతరం వారం రోజుల్లోనే మరలా సస్పెండ్ చేసింది. అంతర్గత వ్యవహారాలకు సంబంధించిన అంశాలను ఆయన మీడియాతో మాట్లాడారని కారణంతో ఈ సస్పెన్షన్ విధించింది. దీనిపై ఎబి వెంకటేశ్వరరావు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. విచారించిన క్యాట్ ఇటీవల అతని సస్పెన్షన్ ఎత్తేస్తూ పోస్టింగు ఇవ్వాలని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం మరలా హైకోర్టును ఆశ్రయించింది. విచారించిన అనంతరం క్యాట్ ఆదేశాలపై ఎటువంటి ఉత్తర్వులూ ఇవ్వలేమని పేర్కొంటూ ప్రభుత్వ అప్పీలును కొట్టేసింది. వెంటనే అతనికి పోస్టింగు ఇచ్చి నిబంధనల ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని ఆదేశించింది. దీంతో తీర్పు కాపీలను తీసుకుని ఎబివి నేరుగా సిఎస్ జవహర్‌రెడ్డిని కలిసి పోస్టింగు ఇవ్వాలని కోరారు. దీనిపై పరిశీలిస్తానని ఎబివికి సిఎస్ సూచించారు. ఎబివికి పోస్టింగు ఇవ్వాలని కోరుతూ ఇటీవల ఆన్‌లైన్లోనూ పెద్దయెత్తున ప్రచారం జరిగింది.

బ్యాటర్లు, బౌలర్లు రాణిస్తేనే..

రేపు బంగ్లాదేశ్‌తో ఏకైక వార్మప్ మ్యాచ్



న్యూయార్క్: అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరిగే టి20 ప్రపంచకప్ గ్రూప్–ఎ నుంచి టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ గ్రూప్‌లో ఉన్న బలమైన మరో జట్టు ఏదైనా ఉందంటే అది పాకిస్తాన్ ఒక్కటి మాత్రమే. గ్రూప్–ఎలో భారత్, పాకిస్తాన్‌తోపాటు కెనడా, ఐర్లాండ్, ఆతిథ్య అమెరికా జట్లు ఉన్నాయి. దీంతో ఈ గ్రూప్ నుంచి భారత్ సూపర్–8కు చేరడం ఖాయం. ఈసారి టి20 ప్రపంచకప్ టైటిల్‌కోసం మొత్తం 20 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఒక్కో గ్రూప్‌లో ఐదేసి జట్లు చొప్పున మొత్తం 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. లీగ్ దశ ముగిసిన తర్వాత ప్రతి గ్రూప్‌లో టాప్–2లో నిలిచిన రెండు జట్లు అంటే.. మొత్తం ఎనిమిది జట్లు సూపర్–8కు చేరనున్నాయి. సూపర్–8కు చేరిన ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఆ గ్రూప్‌లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో మూడు మ్యాచ్‌లు ఆడనుంది. మూడు మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండు గ్రూపుల్లో టాప్–2లో నిలిచి రెండు జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. జూన్–2న అమెరికా, కెనడా జట్ల మధ్య డెల్లాస్ స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌తో ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ ఉదయం 6.00గం॥లకు జరగనుంది. ఇక భారత్ జూన్ 5న ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీకి ముందు టీమిండియా బంగ్లాదేశ్‌తో ఏకైక వార్మప్ మ్యాచ్‌ను ఆడనుంది. ఐపిఎల్ ముగియడంతో టీమిండియా ఆటగాళ్లంతా ఇప్పటికే న్యూయార్క్ చేరుకున్నారు.

టాపర్‌గా టీమిండియా టి20 ప్రపంచకప్‌కు...

ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా టాప్ ర్యాంక్‌ను నిలబెట్టుకుంది. ఐసిసి గురువారం విడుదల చేసిన తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా 264 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. దీంతో రోహిత్ సేన నెంబర్ వన్ హోదాతో వరల్డ్‌కప్ బరిలోకి దిగనుంది. ఆస్ట్రేలియా(257పాయింట్లు), ఇంగ్లండ్ (254 పాయింట్లు) రెండు, మూడు ర్యాంకుల్లో ఉన్నాయి. ఈ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న వెస్టిండీస్ ఏకంగా నాలుగోస్థానానికి ఎగబాకింది. దక్షిణాఫ్రికాపై 3–0తో సిరీస్ నెగ్గడంతో విండీస్ జట్టు (252 పాయింట్లతో) తన ర్యాంకును మెరుగుపరచుకుంది. న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా వరుసగా 5, 6, 7 స్థానాల్లో నిలిచాయి.

భారత్–పాక్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు...

న్యూయార్క్ వేదికగా భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు పొంచి ఉన్నట్లు సమాచారం. మూడువారాల క్రితమే ట్రినిడాడ్ అండ్ టొబాగో (వెస్టిండీస్‌లో ఓ దీవి) ప్రధాని సైతం ఈ విషయంలో ఆందోళన వ్యక్తం చేయగా తాజాగా భారత్–పాక్ పోరుకు ముప్పు తలపెట్టనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఓ ఉగ్రవాద ముఠా ఆన్‌లైన్ వేదికగా 'మీరు మ్యాచ్‌ల కోసం వేచి చూస్తున్నారు. మేము మీ కోసమే ఎదురుచూస్తున్నాం' అని ఓ వ్యక్తి ఆయుధాలు ధరించి ఉన్న ఫొటోను షేర్ చేసింది. అదే ఫొటోలో 'నసావు స్టేడియం.. 09/06/2024' అని కూడా ఉండటం ఆందోళనకు దారితీసింది. జూన్ 9న ఇదే స్టేడియంలో భారత్–పాకిస్థాన్ జట్ల మధ్య టి20 ప్రపంచకప్ లీగ్ మ్యాచ్ జరగనుంది.

కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు...

భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు వార్తల నేపథ్యంలో న్యూయార్క్ గవర్నర్ ఆఫీస్ స్పందించింది. ప్రజా భద్రతకు సంబంధించి ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రశాంతంగా మ్యాచ్‌లను నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. "న్యూయార్క్ స్టేట్ పోలీస్‌కు ఇప్పటికే అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చాం. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి భద్రతను కట్టుదిట్టం చేయాలని చెప్పాం. ప్రజల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం. వరల్డ్ కప్ మ్యాచ్‌లను అందరూ ఆస్వాదించేలా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నాం" అని న్యూయార్క్ గవర్నర్ కాతీ హెూచుల్ వెల్లడించారు.

గ్రూప్–ఎ : ఇండియా, పాకిస్తాన్, కెనడా, ఐర్లాండ్, అమెరికా
గ్రూప్–బి : ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, నమీబియా, స్కాట్లాండ్, ఒమన్
గ్రూప్–సి : న్యూజిలాండ్, వెస్టిండీస్, ఆఫ్ఘనిస్తాన్, పప్పువన్యుగేనియా, ఉగాండా
గ్రూప్–డి : దక్షిణాఫ్రికా, నెదర్లాండ్స్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్.

మూడోరౌండ్‌కు సిన్నర్, మెద్వదేవ్

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ మూడోరౌండ్‌లోకి 2వ సీడ్ సిన్నర్(ఇటలీ), 5వ సీడ్ మెద్వదెవ్(రష్యా) ప్రవేశించారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీల్లో సిన్నర్ 6–4, 6–2, 6–4తో వరుససెట్లలో గాస్కెట్(ఫ్రాన్స్)ను ఓడించగా.. మెద్వదెవ్ 6–1, 5–0పాయింట్ల ఆధిక్యతలో ఉండగా.. ప్రత్యర్థి కెచ్మనోవిక్(క్రొయేషియా) గాయం కారణంగా టోర్నమెంట్‌నుంచి నిష్క్రమించాడు. మరో పోటీలో డిమిత్రోవ్(బల్గేరియా) 6–0,6–3, 6–4తో ఫరాంజసన్(హంగేరీ)పై సునాయాసంగా విజయం సాధించాడు. మహిళల సింగిల్స్‌ల్స్ మూడోరౌండ్‌లోకి రైబకినా(కజకిస్తాన్), సబలెంకా(రష్యా) ప్రవేశించారు. గురువారం జరిగిన 2వ రౌండ్ పోటీలో 4వ సీడ్ రైబకినా 6–3, 6–4తో రాస్(ఫ్రాన్స్)ను, సబలెంకా 6–2, 6–2తో ఉజ్జిమా(జపాన్)ను ఓడించారు. మరో పోటీల9 30వ సీడ్ ఎస్టిమెస్కా(ఉక్రెయిన్) 6–2, 6–0తో వాంగ్(చైనా)ను చిత్తుచేయగా.. బడోసా(స్పెయిన్) 4–6, 6–1, 7–5తో పుటిన్సెవా(కజకిస్తాన్)ను ఓడించి మూడోరౌండ్‌కు చేరారు.

క్వార్టర్స్‌కు త్రీసా, గాయత్రి

ప్రి క్వార్టర్స్‌లో ఓడిన సింధు, ప్రణయ్

సింగపూర్: సింగపూర్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్ విభాగంలో భారత్ పోరాటం ముగిసింది. ప్రి క్వార్టర్స్‌కు చేరిన పివి సింధు, హెచ్‌ఎస్ ప్రణయ్ గురువారం జరిగిన గేమ్‌లలో పరాజయాన్ని చవిచూశారు. ఇక మహిళల డబుల్స్‌లో త్రీసా జోలీ, గాయత్రి గోపీచంద్ జంట క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. ఈ టోర్నమెంట్‌లో మిగిలిన ఏకైక షట్లర్ల జంట వీరు మాత్రమే. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రి క్వార్టర్స్‌లో సింధు 21–13, 11–21, 20–22తో కరోలినా మారిన్(స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది. మూడుసెట్ల హోరాహోరీ పోరులో భాగంగా ముఖ్యంగా మూడోగేమ్‌లో ఇరువురు ఒక్కో పాయింట్‌కు చెమటోడ్చారు. ఓ దశలో 20–20 పాయింట్లతో సమంగా నిలువగా.. మారిన్ వరుసగా రెండు పాయింట్లు సాధించి మ్యాచ్‌ను ముగించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ప్రణయ్ మూడుసెట్ల హోరాహోరీ పోరులో నిషిమోటోకు తల వంచాడు. ఉత్కంఠ పోరులో ప్రణయ్ 13–21, 21–14, 15–21తో నిషిమోటో(జపాన్) చేతిలో ఓడాడు. ఇక మహిళల డబుల్స్ గాయత్రి–త్రీసా జంట 21–9, 14–21, 21–15తో కొరియా జంటను ఓడించి క్వార్టర్స్‌కు చేరారు. క్వార్టర్‌ఫైనల్లో భారత జంట కొరియాకే చెందిన కిమ్–కాంగ్‌లతో తలపడనున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68